సప్తగిరి రియల్ ఎస్టేట్స్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 172 | వెల : 4 | శనివారం 07 జూన్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# బిఆర్ఎస్ కాదు..
# అది డీఆర్ఎస్



- అదో దెయ్యాల రాజ్యసమితి
- కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- ఫామ్ హౌజ్‌లో నిద్రపోతున్న దెయ్యాల నేత
- మూసీ ప్రక్షాళన చేస్తామంటే ఎందుకు అడ్డుకుంటారు
- తిరుమలలాగా యాదగిరి గుట్ట అభివృద్ధి
- యాదగిరి గుట్టలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం
- యాదగిరిగుట్ట పర్యటనలో సిఎం రేవంత్ విమర్శలు



**భువనగిరి,జూన్6:** పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయిన ఘనత బిఆర్ఎస్‌దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట వద్ద అపచారానికి మూల్యం చెల్లించుకున్నారు. పాపాలు చేసినందునే మీ పరిస్థితి ఆ విధంగా మారింది. తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే చెప్పారు. జవాబివ్వలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్.. దెయ్యాల రాజ్యసమితి. కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటా. అందుకు కార్యకర్తల సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు దోచుకున్న వాళ్లా నన్ను ప్రశ్నించేది.

మిగతావి 2లో

## కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా
# బయట పెట్టాలి

- తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదు
- కంఠంపై తుపాకి పెట్టినా నిజాలే చెబుతా
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పుకోలే
- కేబినేట్ ఆమోదం తరవాత త్రీమెన్ కమిటీ వేశారు
- కాళేశ్వరం నిర్ణయం మొత్తం కెసిఆర్‌దే
- జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణలో ఈటెల వెల్లడి



**హైదరాబాద్,జూన్ 6:** కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలని.. రిపోర్ట్ విషయంలో తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కాళేశ్వ రం విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కంఠంపై తుపాకీ పెట్టినా ఈటెల నిజమే మాట్లాడుతారని స్పష్టం చేశారు. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు డిజైన్లు, నిర్మాణంతో సంబంధం ఉందా అని కమిషన్ అడిగిందని.. తనకేం సంబంధం లేదని చెప్పానన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్‌పై అధికారం ఉండేదా అని అడగ్గా.. తనకు ఎలాంటి అధికారం లేదని చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం క్వాలిటీ– గురించి ఇంజనీర్లు చూసుకోవాలని.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ నాయకత్వంలో కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మంత్రివర్గ ఉపసంఘం, సీడబ్ల్యూసీ రిపోర్ట్ ఆర్థిక శాఖ ముందు

మిగతావి 2లో

## రూ.25వేల కోట్ల అవినీతి
# ఆరోపణల కేసు

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ,జూన్ 6:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ చేసిన రూ.25వేల కోట్ల అవి నీతి ఆరోపణల కేసులో సుప్రీం నోటీసులిచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీశ్ చంద్రశర్మతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందంటూ కేటీఆర్ గతంలో ఆరోపణలు చేశారు. దీంతో కేటీఆర్ చేసిన ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ.. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మిగతావి 2లో

## చినాబ్ వంతెన కశ్మీర్ పురోగతికి
# ప్రతిబింబం

- కశ్మీర్‌లో అభివృద్ధిని ఎవ్వరూ ఆపలేరు
- ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు బుద్ధి చెప్పాం
- పర్యాటకాన్ని దెబ్బతీసి..పేదల పొట్టకొట్టాలని పాక్ పన్నాగం
- రైలు వంతెన ప్రారంభించిన అనంతరం ప్రధాని మోడీ వెల్లడి
- బ్రిటిషర్లు కూడా చేయలేని పనిని మోడీ చేసి చూపారన్న ఒమర్



**/శ్రీనగర్, జూన్ 06:** చినాబ్ వంతెన ప్రారం భోత్సవం జమ్మూకశ్మీర్ పురోగతికి ప్రతిబిం బమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా.. కశ్మీర్‌లో అభివృద్ధిని ఆపలేరన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి కశ్మీర్ లోయలో పర్యటించిన ప్రధాని.. ప్రపంచంలోనే ఎత్తైన బ్రిడ్జిగా నిలిచిన చినాబ్ వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు– చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఉగ్రవాదులకు తగిన గుణ పాఠం చెప్పామని పునరుద్ఘాటించారు. మన పొరుగు దేశం పర్యాటకానికి, మానవత్వానికి వ్యతిరేకం. మన పర్యాటకాన్ని దెబ్బతీసి పేదల పొట్టగొట్టాలని చూస్తోంది. ఆదిల్ హుస్సేన్ గుర్రం మీద పర్యాటకులను తీసుకెళ్లే పోనీవాలా. తన కుటుంబాన్ని పోషించేందుకు కష్టపడే అతడు.. ఆ రోజు ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడాడు. అతడినీ ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో వెనక్కి

మిగతావి 2లో



## బనకచర్లతో తెలంగాణకు
# అన్యాయం

- ఆమోదయోగ్యం కాదంటూకేంద్రానికి లేఖలు
- తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**/హైదరాబాద్,జూన్ 6:** బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అంతర్రాష్ట్ర జలవిధా నాలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ నిబంధన లకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టు ఉందని ఆక్షేపించారు. ఈ ప్రాజెక్టను తెలంగాణ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని మరోమారు స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరం తెలుపుతూ కేంద్రమంత్రులు సీఆర్‌పాటిల్, నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాశామని చెప్పారు.ఏపీ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని.. వస్తే అన్ని నిబంధనలు పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు.

మిగతావి 2లో

## కాళేశ్వరంపై ఈటెల
# డొంకతిరుగుడు

- అవినీతి జరగలేదన్నట్లుగా వ్యాఖ్యలు
- కెసిఆర్‌తో కుమ్మక్కయినట్లు స్పష్టం
- మండిపడ్డ పిసిసి చీఫ్ హేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,జూన్ 6:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ తప్పేమీ లేదన్నట్లు గా, అంతా కేబినెట్ నిర్ణయం మేరకే జరిగిందని ఈటెల రాజేందర్ బుకాయిస్తున్నారని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మండిప డ్డారు. ఆర్థిక మంత్రిగా ఉన్న వ్యక్తి ప్రాజెక్టు నిధులతో తనకు సంబంధమే లేదని అనడం హాస్యాస్పదమని వ్యాఖ్యలు చేశారు. దేశమంతా కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని కోడై కూసిందన్నారు.కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం బీజేపీ ఎంపీ ఈటెల చేసిన వ్యాఖ్యలపై

మిగతావి 2లో

## నాలాల ఆక్రమణపై స్పెషల్ డ్రైవ్: హైడ్రా



2లో

## బనకచర్లపై బిఆర్ఎస్ తరపున
# సుప్రీంలో కేసు వేస్తాం

- అబద్దాలతో కాలం గడుపుతున్న సిఎం, మంత్రులు
- ఎపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా కళ్లు తెరవరా
- కేంద్రంతో పోరాటం చేయకుండా బిజెపి సైలెంట్ అయ్యింది
- ఉద్యోగులకు డిఎపై కేబినేట్‌లో ఇంతగా చర్చలా
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు



**/సిద్దిపేట,జూన్ 6:** అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఉత్తమ్ అబద్దాలు చూస్తే గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు అని హరీశ్ రావు అన్నారు. దుబ్బాకలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు– బీజేపీ ఎంపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావువ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై

మిగతావి 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నేత ఫిర్యాదుతో కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుగుణ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరుగగా.. పిటిషన్‌పై సమాధానం చెప్పాలంటూ కేటీఆర్‌కు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

## బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

చట్టం ప్రకారం ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏపీ ఉల్లంఘనలను పూర్తిగా లేఖల్లో వివరించాం. చట్టవిరుద్ధంగా ఏపీకి కేంద్రం సహకరిస్తుందని అనుకోవట్లేదు. తెలంగాణకు అన్యాయం జరిగితే.. ఎంత వర-కై-నా పోరాడుతాం. తెలంగాణ నీటి హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం.. వెనక్కి తగ్గేదేలే. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్రాన్ని ఒప్పించాలి. కృష్ణాలో అన్యాయం జరుగుతుంటే పదేళ్లు భారాస సహకరించింది. ఉమ్మడి ఏపీలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 724 టీ-ఎంసీలు ఏపీకి వెళితే భారాస హయాంలో 1,254 టీ-ఎంసీలు తరలించారు. కాళేశ్వరానికి వృథా ఖర్చు చేయకుంటే కృష్ణా ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యేవి. తుమ్మిడిహట్టి దగ్గర కాకుండా.. మేడిగడ్డ వద్ద కట్టడం వల్ల రూ.68వేల కోట్లు- కాళేశ్వరం ప్రాజెక్టుకు అదనపు ఖర్చు అయింది. ఏపీకి 512 టీ-ఎంసీలు, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని సంతకం చేసింది భారాస ప్రభుత్వం కాదా? కృష్ణా నీళ్లలో అప్పుడు మోసం చేసి ఇప్పుడు భారాస నేతలు నాటకాలు ఆడుతున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు.

## నాలాల ఆక్రమణపై స్పెషల్ డ్రైవ్: హైడ్రా



/హైదరాబాద్,జూన్ 6: హైదరాబాద్ నగరంలోని నాలాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఆక్రమణలను కూల్చివేత లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. నాలాలను ఆక్రమించిన వారిని వదలబోమన్నారు. వచ్చే 4 నెలల పాటు ఈ అంశంపైనే దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. వరదనీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక అధ్యయనం చేయనున్నట్లు- తెలిపారు. నాలా, నీటి వనరుల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను తొలగిస్తామని.. పేదల నిర్మాణాల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. రసూల్‌పురా నాలాపై అక్రమ నిర్మాణాలను కూల్చివేశామని రంగనాథ్ తెలిపారు.

## ఆటోను ఢీకొన్న లారీ: ఇద్దరు మృతి




సంగారెడ్డి,జూన్ 6: జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఓ లారీ అదుపుతప్పి ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం సదాశివపేటలో ఈ ప్రమాదం చోటు-చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారిని సాయికిరణ్, అభిషేక్‌గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఇథనాల్ కంపెనీ అనుమతులు బిఆర్ఎస్ పుణ్యమే: సంపత్

/హైదరాబాద్,జూన్ 6: బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు శవరాజకీయాలు చేస్తున్నారని ఎఐసిసి సంపత్ కుమార్ తెలిపారు. బిఆర్ఎస్ రాజకీయ కుట్రలో భాగంగానే ధన్వాడ ఘటన జరిగిందని, రైతులపై బిఆర్ఎస్ కార్యకర్తలు దాడులు చేశారని మండిపడ్డారు. ఇథనాల్ కంపెనీకి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుమతులు ఇచ్చాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎలాంటి అనుమతి ఇవ్వలేదని సంపత్ కుమార్ తెలియజేశారు. రైతుల భూములను ప్రభుత్వం లాక్కోలే దని స్పష్టం చేశారు. ప్రజల జీవితాలతో హరీష్‌రావు రాజకీయం చేయొద్దని సూచించారు. జోగులాం బ గద్వాల జిల్లా అలంపూర్

## బిఆర్ఎస్ కాదు.. అది డిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని పట్టించుకోలేదు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మార్చారు. రూ.8లక్షల కోట్లు- అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీశారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు. పేదలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రూ.20లక్షల కోట్లు ఉంటే రూ.2వేల కోట్లతో ఎస్-ఎల్‌బీసీ పూర్తి చేయలేదు అంటూ నిప్పులు చెరిగారు. యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు నిద్రించేలా.. ఆటోలు నడిచేలా చేస్తాం. 60 కిలోల బంగారంతో ఆలయ గోపురం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. టీటీడీ బోర్డు మాదిరిగా తెలంగాణలోనూ వైటీడీ ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తాం. ఎవరు అడ్డంపడినా సరే.. మూసీ ప్రక్షాళన చేసి నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. సబర్మతి, గంగా నదులు ప్రక్షాళన చేసుకోవచ్చు.. మూసీ నదిని మాత్రం ప్రక్షాళన చేయకూడదా అని ప్రశ్నించారు. సభలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

పెట్టారని తెలిపారు. నిజాయితీగా ఉండాలని కోరే పార్టీ బీజేపీ అని ఎంపీ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు సృష్టికర్త కేసీఆర్ అని ఆయనే చెప్పుకున్నారని.. ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ఆనాటి ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై నిర్ణయం తీసుకుంది కేసీఆర్ అని.. అప్పుడు ఆయనే బాస్ అన్నారు. 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ పార్టీలో ఉన్నా విలువలతో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానన్నారు. తెలంగాణ సాధించుకుంది నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసమని చెప్పారు. 2006లో తుమ్మిడిహట్టి రూ.16 వేలు ఉంటే 2015లో రూ.38 వేల కోట్లకు పెరిగిందన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర కట్టాలని అనుకున్నా మహారాష్ట్ర ఒప్పుకోలేదన్నారు. మూడు బ్యారేజీలు సీడబ్ల్యూసీ రిపోర్ట్, టెక్నికల్ కమిటీ- ఆధ్వర్యంలో కట్టారన్నారు. మూడు బ్యారేజీలు సబ్ కమిటీ, టె-క్నికల్ కమిటీ రిపోర్టు ఆధారంగా కట్టారని వెల్లడించారు. మొదట రూ.63వేల కోట్ల అంచనాతో ప్రారంభం అయితే.. రైతుల డిమాండ్ మేరకు రూ.82 వేల కోట్లకు పోయిందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏ పర్పస్ కోసం పెట్టారని కమిషన్ ప్రశ్నిస్తే.. కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఫైనాన్స్ శాఖకు సంబంధం లేదని చెప్పినట్లు తెలిపారు. 'మా బతుకులో నిబద్ధతతో ఉంది... నా గొంతుపై తుపాకీ పెట్టినా నిజాలే మాట్లాడతా. ఎవరు పిలిచినా ఎక్కడైనా నిజాలే చెప్తా. కొందరు బట్టకాల్చి మీదేస్తే నాకేమీ కాదు' అని అన్నారు. మూడు బ్యారేజీలు రూ.10వేల కోట్ల లోపే అని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను త్వరగా బయటపెట్టాలని.. నిజమైన దోషులు ఎవరో ప్రభుత్వం తేల్చాలని రాజేందర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. శుక్రవారం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓపెన్ కోర్టులో ఈటెలతో అంతా నిజమే చెప్తానని కమిషన్ ప్రమాణం చేయించింది. అనంతరం కమిషన్ ప్రశ్నలు సంధించింది. కమిషన్ ముందు 113వ సాక్షిగా మాజీ మంత్రి హాజరయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు-విచారణ సాగింది. బ్యారేజీల నిర్మాణం, కాళేశ్వరం కార్పొరేషన్, డీపీఆర్‌పై మొత్తం 19 ప్రశ్నలను కమిషన్ సంధించింది. కేబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాతే మూడు బ్యారేజీల నిర్మాణం మొదలుపెట్టామని చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకోలేదని తెలియజేశారు. మహారాష్ట్ర ఒప్పుకోకపోవడంతో 150 నుంచి 148 కుదించామన్నారు.

## చినాబ్ వంతెన కశ్మీర్ పురోగతికి ప్రతిబింబం

(మొదటి పేజీ తరువాయి)

తగ్గేది లేదు. పాక్ కుయుక్తులను భారత్ ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంటుంద న్నారు.. ఉగ్ర కుట్రలకు దీటుగా బదులిస్తున్నాం. కశ్మీర్‌లో పర్యాటకాన్ని ధ్వంసం చేయా లని, దేశంలో అల్లర్లు సృష్టించాలనిపహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయక ప్రజల ప్రాణాలు పొట్టనబెట్టుకున్నారు. దానికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో మన శక్తి ఏంటో చూపించాం. సరిగ్గా నెల రోజుల క్రితం పొరుగు దేశంలోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశాం. పాక్ నాయకత్వానికి నిద్ర లేకుండా చేశాం. ఎన్ని కుట్రలు పన్నినా కశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేరని మోదీ పునరుద్ఘాటించారు. ఈఫిల్ టవర్ కన్నా ఎత్తైన వంతెనను నిర్మించుకున్నాం. భారత ఇంజినీరింగ్ నైపుణ్యానికి చినాబ్ బ్రిడ్జ్ ఓ ప్రతీక. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతం పర్యాటక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ బ్రిడ్జ్ నిర్మాణంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా.. మాతా వైష్ణోదేవి ఆశీర్వాదంతో ఇది సాధ్యమైంది. ఈ రోజుతో భారత రైల్వే నెట్‌వర్క్‌తో కశ్మీర్ కూడా అనుసంధానమైంది. ఇక కశ్మీర్ నుంచి కన్యాకుమారి అనేది వాస్తవ రూపంలోకి వచ్చినట్లయ్యింది. ఈ రోజు కోసం అనేక తరాలు ఎదురుచూశాయి. సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా 8వ తరగతి నుంచే ఈ ప్రాజెక్ట్ కోసం కలలు కన్నారు. ఇప్పుడు భాజపా ప్రభుత్వం దాన్ని నెరవేర్చిందని ప్రధాని మోదీ తెలిపారు.శతాబ్దాల కలను నెరవేరుస్తూ ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి చీనాబ్ రైల్ బ్రిడ్జిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు ప్రారంభించారు. కట్‌డా నుంచి కాశ్మీర్‌కు వెళ్లే వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా వంతెన అందుబాటులోకి వచ్చింది. బ్రిటిషర్ల కాలం నాటి ప్రణాళిక ఇన్నేళ్లకు కార్యరూపం దాల్చిందంటూ ప్రధాని మోదీపై కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రశంసలు కురిపించారు. బ్రిటిషర్లు చేయలేని పని మోదీ చేశారని ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో ఒమర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ -ట్రైన్ సర్వీస్ కోసం ఎందరో కలలు కన్నారని, బ్రిటిషర్లు ఆ పని చేయలేకపోయినప్పటికీ ప్రధాని దానిని పూర్తి చేశారన్నారు. ఇప్పుడు కాశ్మీర్ లోయకు యావద్దేశంతో అనుసంధానం జరిగిందని అన్నారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింగ్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన చినాబ్ వంతెన మోడ్రన్ ఇంజనీరింగ్ అద్భుతంగా నిలిచింది. 1,315 మీటర్ల పొడవు, 359 మీటర్ల ఎత్తుతో నిర్మించిన ఈ వంతెన ప్రపంచంలో ఎత్తైన ఐఫిల్ టవర్ టవర్ కంటే 30 మీటర్లు ఎక్కువ కావడం విశేషం. 2002లో అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. 23 ఏళ్ల తర్వాత ప్రధానమంత్రి మోదీ దీనిని సాకారం చేశారు. చీనాబ్ బ్రిడ్జి వంతెన ప్రారంభోత్సవానికి రాజకీయ ప్రాధాన్యత ఉందని ఒమర్ అబ్దుల్లా పేర్కొంటూ, ఇందుకు గత నాయకులు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. త్వరలోనే జమ్మూకాశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా లభిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి పేరును ఈ సందర్భంగా గుర్తుచేసుకోకుంటే తాను తప్పుచేసిన వాడినవుతానని సీఎం అన్నారు. తాను 8వ తరగతిలో ఉన్నప్పుడు ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందని ఒమర్ గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు తన వయస్సు 55 ఏళ్లని, ఇప్పటికి ప్రాజెక్టు పూర్తయిందని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టులు జాతీయ ప్రాధాన్యత కలిగినవిగా వాజ్‌పేయి హోదా ఇవ్వడం, అలాగే బడ్జెట్‌ను పెంచడం వల్లే నేడు ఇది సాకారమైందని అన్నారు.జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ స్టేషన్ నుంచి బనిహాల్ టన్నెల్, కాత్రా స్టేషన్, ఇప్పుడు చీనాబ్ బ్రిడ్జ్.. ఇలా ప్రతి కీలక ప్రాజెక్టులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాలుపంచుకునే అవకాశం కలగడం తన అదృష్టమని ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఈ వంతెన లాగానే పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు శరవేగంగా నిర్మాణమవు తున్నాయని చెప్పారు. చీనాబ్ రైల్వే బ్రిడ్జి అంటే కేవలం స్టీలు, కాంక్రీట్‌తో నిర్మితమైనదే కాదని, తరతరాల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమని తెలిపారు. జమ్మూకశ్మీర్ ప్రజలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటు-ందని చెప్పారు. వికసిత్ జమ్మూకాశ్మీర్ లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో పనిచేస్తామని, జమ్మూకాశ్మీర్ ప్రజల తరఫున ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.

## కాళేశ్వరంపై ఈటెల డొంకతిరుగుడు

(మొదటి పేజీ తరువాయి)

మహేష్ గౌడ్ స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి సంబంధించి విచారణ అనంతరం ఈటెల వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగించా యన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబా నికి ఏటీఎంలా మారిందని... వేల కోట్ల అవినీతి జరిగిందంటూ గతంలో అనేక సార్లు ప్రధాని సహా పలువురు ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. కానీ ఈటెల అందుకు భిన్నంగా ఈరోజు కమిషన్ ఎదుట ఇచ్చిన వివరణను చూస్తే కేసీఆర్‌తో కుమ్మక్కయినట్లు- స్పష్టమైంద న్నారు. కాళేశ్వరంలో ఈటెలకు కూడా వాటాలు ముట్టినందునే కేసీఆర్‌కు అనుకూలంగా మాట్లా డారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం అవినీ తిపై పల్లెత్తు మాట కూడా విచారణ కమిషన్ ఎదుట ఎందుకు చెప్పలేదని ఈ-టె-లను ప్రశ్నించారు. ప్రజలు, రైతుల నుంచి వచ్చిన ఒత్తిళ్ల మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలను పెంచినట్లు- ఈటెల చెప్పడం చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. ఈ-టె-ల ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు-ందని అన్నారు. కేసీఆర్‌ను కాపాడేందుకు పూర్తిగా వకాల్తా పుచ్చుకుని వివరణ ఇచ్చినట్లు- ఎంపీ మాటల ద్వారా కన్పిస్తోందన్నారు. పక్కా ప్రీ ఎ÷-లాన్ ప్రకారం కేసీఆర్, హరీష్ రావు, ఈ-టె-ల కూడబలుక్కుని ఒక్కటే సమాధానాలు చెప్పాలని, అవినీతి జరగలేదని బుకాయించేందుకు సిద్ధమై వచ్చి పచ్చి అబద్దాలు వల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ-టె-ల వ్యాఖ్యలు చూస్తుంటే హరీష్ రావుతో ఆయన రహస్యంగా భేటీ- అయ్యారని తాను చెప్పిన మాటలు నిజమని తేలిందన్నారు. టెక్నికల్ కమిటీ- ఇచ్చిన నివేదిక ఆధారంగానే ప్రాజెక్టు కట్టారని చెబుతున్నారన్నారు. కాళేశ్వరంలో వేల కోట్ల అవినీతి జరిగిందని మొత్తుకున్న బీజేపీ నాయకులు ఇప్పుడ ఏ ముఖం పెట్టు-కుని మాట్లాడతారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌తో బీజేపీకి ఉన్న లోపాయికారి ఒప్పందం మేరకే కేసీఆర్‌ను కాపాడేందుకు ఈటెలతో వివరణ ఇప్పించారా అని నిలదీశారు. దీనిపై బీజేపీ నాయకత్వం సమాధానం చెప్పాలన్నారు. లేదంటే ప్రధాని సహా బీజేపీ పెద్దలకు కూడా వాటాలు ముట్టినట్లే అని.. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలంతా భావించాల్సి వస్తుందన్నారు. 'కాళేశ్వరం విషయంలో బీజేపీ తన పంథా మార్చుకుందా? ఈ-టె-ల ఇచ్చిన వివరణ ఆయన సొంతమా? లేక బీజేపీ విధానమా? కాళేశ్వరంలో అవినీతి జరిగిందని బీజేపీ చెబుతుంటే... అసలు అవినీతే జరగలేదని మాట్లాడుతున్న ఈ-టె-లపై చర్యలు తీసుకునే దమ్ముందా? కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించేందుకు సిద్ధమా?' అంటూ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

## 12న పాఠశాలల ప్రారంభం

### • ఆ లోపే పుస్తకాల పంపిణీ

/హైదరాబాద్,జూన్ 6: కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఈనెల 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ఆ లోపే అన్ని పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు 1.40 కోట్ల పుస్తకాలు అవసరం కాగా, ఇప్పటివరకు 1.34 కోట్ల పుస్తకాలు పాఠశాలలకు చేరినట్లు- అధికారులు తెలిపారు. మిగిలిన పుస్తకాలు కూడా త్వరలోనే పాఠశాలలకు చేరేలా చర్యలు తీసుకున్నట్లు- పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాల సాధ్యమైనంత వేగంగా వాటిని పాఠశాలలకు తరలించాలని కార్యాచరణ రూపొందించారు. పాఠశాల విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు కొత్త పాఠ్యపుస్తకాలను తీసుకెళ్తున్నారు. పుస్తకాలు

## బనకచర్లపై బిఆర్ఎస్ తరపున సుప్రీంలో కేసు వేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్ధమే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించిందన్నారు. 65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి ఆయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెప్పే రేవంత్ రెడ్డి గంధమళ్ళకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను స్టే తెచ్చి ఆపిందే బిఆర్ఎస్, కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయవాడకు పోయి చంద్రబాబును కలిసి బజ్జీలు తిని వచ్చిండు. అప్పటి నుంచి ఏం మాట్లాడటం లేదు. కృష్ణా నది జలాల్లో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు వాడనంత తక్కువ నీళ్లు వాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆంధ్రాకు దాసోహం చేసి, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లో పంటలను ఎండబెట్టింది కాంగ్రెస్. తాత్కాలిక కేటాయింపుల ప్రకారం, 65 టీ-ఎంసీలు తక్కువ వాడిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం. ఆరున్నర లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వకపోవడమే, పంట ఎండబెట్టడమే. దీనికి సమాధానం చెప్పు, చెంపేలేసుకొని ముక్కు భూమికి రాయి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేబినెట్‌లో బనకచర్ల గురించి మాట్లాడేందుకు సమయం లేదా? ఇంతకంటే ముఖ్యమైన అంశం ఇంకోటి ఉంటదా? ఐదు గంటలు కమిషన్లు, పర్సెంటీజీలు, హైకమాండ్‌కు పంపే మూటల గురించి మాట్లాడారా? 400 టీఎంసీల గోదావరి జలాలను అక్రమంగా ఏపీ తరలిస్తుంటే గుడ్లు అప్పగించుకొని చూస్తారా? సుప్రీం కోర్టుకు వెళ్లరా, కేంద్ర మంత్రిని కలవరా, నీతి అయోగ్‌లో సీఎం ఎందుకు మాట్లాడలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. అపెక్స్ కమిటి అనుమతి లేకుండా, అంతర్ రాష్ట్ర అనుమతి లేకుండా, గోదావరి ట్రిబ్యునల్ అనుమతి లేకుండా ప్రాజెక్టు కడుతుంటే ఎందుకు మౌనం. చంద్రబాబును ఎదురించే దమ్ము సత్తా లేదా, ఎందుకు లాగులు తడుస్తున్నాయి. ఎందుకు సుప్రీం కోర్టుకు వెళ్లరు, ఎందుకు ప్రధానిని ప్రశ్నించరు. గోదావరి బనకచర్ల మీద బిజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదు. రాష్ట్ర ప్రయోజనాలు బిజేపికి పట్టవా? బనకచర్ల ద్వారా తెలంగాణ గోదావరిలో వాటా కోల్పోయే పరిస్థితి? శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ పూర్తి అయితే రోజుకు 90వేల క్యూసెక్కుల చొప్పున తరలిస్తారు. బిజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కండ్లు తెరవండి. ఏపీ నీటి దోపిడిని అడ్డుకోవాల్సిన కేఆర్ఎంబీ చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతున్నది. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ అక్రమ పనులు ఆపడం లేదు? గోదావరి బనకచర్ల అక్రమ ప్రాజెక్టును ఆపడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టు అంటే కాళేశ్వరంలో అంతర్భాగం.కాళేశ్వరం కూలితే గంధమల్లకు

# రామగుండంలో విద్యను వ్యాపారంగా నిర్వహిస్తున్న ప్రైవేటు స్కూల్స్, కళాశాలలపై చర్యలు

**శూన్యం బూరుగు వంశీకృష్ణ పార్టీ రామగుండం నియోజకవర్గ యువజన విభాగ అధికార ప్రతినిధి)**



**6జూన్ న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** రామగుండం నియోజకవర్గం లో ఉన్నటువంటి కొన్ని ప్రైవేట్ స్కూల్స్ మరియు కళాశాలలకు సంబంధించినటువంటి సరైన ప్రభుత్వఅనుమతి పత్రాలు లేకున్నా, మరియు సేఫ్టీ రూల్స్ పాటించకుండా స్కూల్స్ కళాశాల లనూ నిర్వహిస్తూ. వారి వివిధ రకాల తల్లిదండ్రులను ఆకర్షించే పేర్లు సీబీస్ సెలబస్ టాలెంట్ స్కూల్స్, ఐఐటీ, నీట్ సంబంధిత ఫ్యాకల్టీ లేకుండా స్కూల్ల,కాలేజీ ల పేర్ల తో నిబంధనలకు విరుద్ధంగా బుక్స్, డ్రెస్సులు,షూలు అధిక ధరలకు విక్రయిస్తూ .. వ్యాపారం నిర్వహించడమే కాకుండా విద్యార్థులను మరియు తల్లిదండ్రులను అధిక ఫీజుల పేర్ల తో దోచుకుంటూ వారిని మనోవేదనకు గురి చేస్తున్న ప్రైవేటు స్కూల్స్, కాలేజీలపై మరియు గార్లు దృష్టి పెట్టాలని కోరుకుంటున్నము. అదే విధంగా స్కూల్స్ కానీ కాలేజీలు కానీ అధిక ధరలకు బుక్స్ విక్రయించిన... ఫీజులు వసూలు చేస్తున్నట్లు.. సమాచారం నా కు తెలియచేస్తే ప్రభుత్వ అధికారుల దాకా సమాచారం తీసుకువెళ్లి విద్యను వ్యాపారంగా మలిచిన స్కూల్స్ మరియు కళాశాలలపై తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని బూరుగు వంశీకృష్ణ (%దీ=ా% పార్టీ రామగుండం నియోజకవర్గ యువజన విభాగ అధికార ప్రతినిధి) తెలియజేయడం జరిగినది.

# నీర్లక్ష్యానికి పరాకాష్టగా రామగుండం కార్పొరేషన్ వాటర్ సిబ్బంది



**6బిజూన్ న్యూస్ నైన్ గోదావరిఖని న్యూస్**
రామగుండం అంటేనే అగ్నిగుండం ఇలాంటి ప్రాంతంలో నీటి కష్టాలు ఈ ప్రాంతానికి ఆనుకొని గోదావరినది ఉన్నప్పటికీ గత 20 రోజుల నుండి 26వ డివిజన్లో గల మార్కండేయ కాలనీకీ మంచినీటి సరఫరా రావడం లేదు అసలే మే నెల అధిక ఎండలతో సతమతం అవుతున్న కాలనీవాసులకు నీటి కష్టాలు తప్పడం లేదు మున్సిపల్ వాటర్ సెక్షన్స్ సంబంధించిన సిబ్బంది మరియు అధికారులకు 20 రోజుల నుంచి విన్నవించుకున్నప్పటికీ వారు పట్టించుకునే పరిస్థితిలో లేరు కావున అడిషనల్ కలెక్టర్ మా యొక్క మంచినీటి కష్టాలను త్వరగా పరిష్కరించాలని కాలనీవాసుల విజ్ఞప్తి మరియు చోద్యం చూస్తున్న మున్సిపల్ వాటర్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని స్థానిక స్వచ్ఛంద సేవకులు నాగరాజు కోరారు.

# చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సరోజ పెళ్లి రోజున పురస్కరించుకొని అమ్మ పరివర్ ఆశ్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కామ విజయ ఆధ్వర్యంలో పండ్లులు బిస్కెట్లు పౌష్టికాహారం పంపిణీ

**6జూన్ న్యూస్ నైన్ గోదావరిఖని న్యూస్**
పెళ్లిరోజు శుభ సందర్భంగా పుణ్యకార్యం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో గోదావరిఖని అమ్మ పరివార్ అనాధ ఆశ్రమంలో ఘనంగా పిల్లల మధ్య కేక్ కట్ చేసి పండ్లు బిస్కెట్స్ పౌష్టికాహారం పంచి పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి మల్లికార్జున్ పి గోవర్ధన్ తిప్పారపు మధు నరేందర్ రెడ్డి రఫిక్ మల్లేష్ ఆశ్ర



మనిర్వాహకులుపిల్లలఅధికసంఖ్యలోపాల్గొన్నాం

# ప్రత్యేక పూజలు నిర్వహించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మక్కాన్సింగ్ సేవా సమితి చైర్మన్ శ్రీమతి మనాలి ఠాగూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు



**6బిజూన్ న్యూస్ నైన్ గోదావరిఖని న్యూస్** పాలకుర్తి మండల పరిధిలోని కుక్కలగూడూరు గ్రామంలో భక్తిశ్రద్ధలతో నూతనంగా నిర్మితమైన లిశివాలయంలి మరియు లిత్రిశక్తి అమ్మవార్ల ఆలయంలి నిర్మాణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడం పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పవిత్ర సందర్భంలో లిరామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ లి మరియు ఆయన సతీమణి, లిలిమక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ శ్రీమతి మనాలి ఠాకూర్ లి ముఖ్య అతిథులుగా పాల్గొని ఆలయ దర్శనం చేసుకున్నారు.వారిద్దరూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్థులకు అభినందనలు తెలిపారు. ఈ ఆలయ నిర్మాణం ద్వారా గ్రామానికి ఒక ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పడిందని, ప్రజలు శాంతి, భద్రత, ఐక్యతతో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన గ్రామ పెద్దలు, దాతలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజనులు, మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కోసం తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో సాగింది. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మలేరియా అంతం మనతోనే

**మలేరియా నిర్మూలనకు కృషి చేయాలి:-**
**ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్**
**ఈ నెల 30వ తేదీ వరకు మలేరియా నివారణ మాసోత్సవాలు**



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** దోమ కాటు ద్వారా వ్యాపించే మలేరియా వ్యాధికి వ్యతిరేకంగా పోరాడేందుకు మలేరియాను నివారించడానికి మరియు ఈ వ్యాధి వ్యాప్తిని అరికట్టటానికి ప్రతి సంవత్సరం జూన్ 1వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు జాతీయ మలేరియా వ్యతిరేక నెలగా వైద్య ఆరోగ్యశాఖ పాటిస్తుందని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ తెలిపారు. శుక్రవారం పలనాడు జిల్లా క్రోసూరు మండలం అనంతవరంలో జాతీయ మలేరియా వ్యతిరేక ప్రదర్శన మరియు మలేరియా వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు మలేరియా వ్యాధిలో ముఖ్యంగా తీవ్రమైన జ్వరం, చలి, వణుకు, వాంతులు, తీవ్రమైన తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు ఇలాంటి లక్షణాలు కనిపించిన వెంటనే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ వైద్యశాలలో వైద్య నిపుణులు ను సంప్రదిస్తే ఉచితంగా పరీక్షలు చేసి వైద్యం అందిస్తారని శాంసన్ తెలిపారు రెండు మూడు రోజులకి మించి జ్వరంతో బాధపడుతున్న వ్యక్తులు సమీపంలోని ఆరోగ్య కార్యకర్తను గాని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ను గానీ ఆశా కార్యకర్తను గాని సంప్రదించాలన్నారు దోమల నివారణతో మలేరియా ను నివారించవచ్చు అన్నారు దోమల నివారణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి. పరిసరాలను వీలైనంతవరకు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయి కాబట్టి నీరు నిల్వ ఉండకుండా వారానికి ఒకసారి ప్రతి శుక్రవారం డ్రై డే విధిగా ప్రజలందరూ పాటించాలి దోమలు ఇంట్లోకి రాకుండా కిటికీలు, వెంటిలేటర్లకు నెట్ అమర్చుకోవాలి. దోమతెరలు ఉపయోగించాలి మొక్కల కుండీలు పూల కుండీలలో నీరు ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలి. కూలర్ల లోని నీటిని ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలి. కూలర్లలో నీళ్లు నిలవ ఉంటే ఆ నీటిలో దోమలు వృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ జర్నలిస్టు మునీర్ భయ్యా యాదిలో ప్రెస్ భవన్ లో లిసంస్మరణ సభ

**తెలంగాణ ఉద్యమ జర్నలిస్టు, సింగరేణి సకల జనుల సమ్మె కన్వీనర్ ఎండి మునీర్ మరణం కార్మిక వర్గానికి తీరని లోటు**
**తెలంగాణ ఉద్యమ జర్నలిస్టు, సకల జనుల సమ్మె సింగరేణి కన్వీనర్, సీనియర్ పాత్రికేయుడు కామ్రేడ్ ఎండి మునీర్ (60) శనివారం అర్ధరాత్రి (ఆదివారం 12. 20 నిమిషాలు) తుదిశ్వాస విడిచారు.**



**6జూన్ న్యూస్ నైన్ గోదావరిఖని న్యూస్** గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ గచ్చిబౌలిలోని ఒమేగా ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న ఆయన చివరివరకు పోరాడారు. ఆయన ప్రాణాలు కాపాడేందుకు ప్రత్యేక వైద్యుల బృందం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ తో మునీర్ కన్నుమూసినట్టు వైద్యులు ప్రకటించారు. సింగరేణిలో ఉద్యోగిగా చేరిన ఆయనను జర్నలిస్టుగా పనిచేసేందుకు అప్పటి సింగరేణి యాజమాన్యం అభ్యంతరం చెప్పడంతో వెనకాముందు ఆలోచించకుండా తన ఉద్యోగానికి రాజీనామా చేశాడు. అప్పటినుంచి చివరి వరకు పూర్తికాలం జర్నలిస్టుగా కొనసాగడానికి నిర్ణయించుకున్నారు. అనేక ఉద్యమాలకు మునీర్ వెన్నుదన్నుగా నిలిచారు. తన కలంతో అణగారిన, సింగరేణి ప్రజల సమస్య లపై ఎప్పటికప్పుడు స్పందించేవారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సందర్భంలో 70వేల మంది సింగరేణి కార్మికులు పాల్గొన్న సకల జనుల సమ్మెకు మునీర్ వారిని సమాయత్తం చేశారు. ముందుండి సమ్మెను నడిపించారు. సింగరేణి సకల జనుల సమ్మె కన్వీనర్ గా వ్యవహరించారు. అలాగే సింగరేణిలో విప్లవ సంఘాలతో కలిసి చేసిన పోరాటాలకు ప్రభుత్వాలు ఆయనపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించాయి. ఈ క్రమంలో కొంతకాలం మునీర్ జైలు జీవితం గడిపారు. ఈ నేపథ్యంలో ఆయన లేరనే వార్తతో సింగరేణి ప్రాంతం శోక సంద్రంలో మునిగిపోయింది. మునీర్ తన ఊపిరి కోల్పోయే నాలుగైదు రోజుల ముందువరకూ అనునిత్యం ప్రజా సమస్యలపై, జాతీ య అంతర్జాతీయ పరిణామాలపై, సింగరేణి కార్మికు ల ఇబ్బందులపై జనంసాక్షి కాలమిస్టుగా, ప్రత్యేక ప్రతినిధిగా పనిచేశారు. దేశంలో ఏ మారుమూలన ప్రజలకు అన్యాయాలు జరిగినా తన కలంతో ప్రభుత్వాల తీరును నిలదీశారు. సింగరేణి ప్రాంతంలో దిక్కుమొక్కు లేని జనం మునీర్ మృతితో ఓ పెద్ద దిక్కును కోల్పోయింది. అన్నారు

# పర్వతగిరిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య గారు







**వర్ధన్నపేట** ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు పట్టాలు అందజేసిన ఎంపీ డా.కడియం కావ్యఅభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంకాంగ్రెస్ అంటేనే పేదల పార్టీఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల నెరవేరుతుంది అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరుపర్వతగిరి బిడ్డగా నేను ఎప్పుడూ మీకు రుణపడి ఉంటాఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తా? ఎంపీ డా.కడియం కావ్యరాష్ట్రంలోని పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. పర్వతగిరి, గాయత్రీ గార్డెన్స్ లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, వర్ధన్నపేట శాసన సభ్యులు కె. ఆర్ నాగరాజు గారితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ నిరుపేదల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు. నిరుపేద ఆత్మగౌరవానికి ఇందిరమ్మ ఇళ్లు ప్రతీక అని ఎంపీ పేర్కొన్నారు. నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్న సోయి గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట నిరుపేదలను గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు. ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు పరుస్తున్నదన్నారు. ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, రైతు భరోసాతోపాటు సన్న బియ్యం పథకం అమలు చేస్తున్నదన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వనున్నదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏది చేసిన పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చేస్తుందన్నారు.మా కుటుంబ సభ్యులు అంతా పుట్టి పెరిగిన నేల పర్వతగిరి అని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. పర్వతగిరి బిడ్డగా తానెప్పుడూ రుణపడి ఉంటానని, ఇక్కడి ప్రజలకు ఏ సమస్య వచ్చినా అది తీర్చడానికి తానెప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలియజేసారు. ఇక్కడి ప్రజల రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిదని, ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఇళ్ల పట్టాలను పొందిన లబ్ధిదారులకు ఎంపీ డా.కడియం కావ్య శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, లబ్ధి దారులు పాల్గొన్నారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ**
**అల్లా దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి**



**హన్మకొండ** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముస్లిం సోదర, సోదరీమణులకు ఈద్ ఉల్ అధా (బక్రీద్ )పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. “దైవ ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ.. ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుంది” అని అన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. అల్లా దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు

# భద్రకాళి మాడ వీధులు, వరంగల్ బస్ స్టాండ్ పనులను పరిశీలించిన కుడా చైర్మన్, వైస్ చైర్మన్





**హన్మకొండ** ఈరోజు హనుమకొండ భద్రకాళి మాడ వీధులు మరియు వరంగల్ బస్ స్టాండ్ నిర్మాణ పనులను కుడా పివో అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు గార్లు మరియు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి గురించి సంబంధిత అధికారులు వివరించారు.భద్రకాళి మాడ వీధులు, వరంగల్ బస్ స్టాండ్ నిర్మానానికి చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు ఆదేశించారు.

# ఆర్టీసీలో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**ఖైరతాబాద్, జూన్ 6 :** ఆర్టీసీలో వివిధ కారణాలతో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని తొలగింపునకు గురైన కార్మికుడు ప్రభుత్వాన్ని కోరారు. సోమాజిగూడ ప్రెస్క్లబ్లో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో దుగ్గ రాజేందర్ మాట్లాడుతూ ఆర్టీసీలో కండక్టర్, డ్రైవర్, మెకానిక్, కానిస్టేబుల్, సూపర్వైజర్లుగా విధులు నిర్వహిస్తున్నామని, వివిధ కారణాలతో తొలగించారని, దీంతో తమ కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. గత ఏడాది ముఖ్యమంత్రి, ట్రాన్స్పోర్టు, రోడ్లు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ ఆర్టీసీ సీఎండీని ఆదేశిస్తూ జీవో జారీ చేశారన్నారు. గత నెల 28 తేదీల్లోగా తమను ఉద్యోగాల్లో తీసుకోవాలని కానీ, ఇప్పటి వరకు ఒక్కరిని కూడా తీసుకోలేదన్నారు. ఇప్పటికే 16 మంది కార్మికులు ఉద్యోగం రాదనే బాధతో చనిపోయారని, ప్రభుత్వం స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో సుంకరి భాగేశ్వర్, కుమ్మరి గంగాధర్, దుగ్గి నగేశ్, ప్రసాద్‌రావు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పాటించని అధికారులను సస్పెండ్ చేయాలి : ఎమ్మెల్యే కోవలక్ష్మి



**ఆసిఫాబాద్ టౌన్ :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో చేపడుతున్న భూమి పూజకు ప్రోటోకాల్ పాటించకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మీ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎలాంటి రాజకీయ హోదా లేని వారితో అధికారులు ఇందిరమ్మ ఇళ్ల పనుల ప్రిసైడింగ్ ఇప్పిస్తూ స్థానిక ఎమ్మెల్యేను అవమానపరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రెబ్బెన ఎంపీడీవో , తీర్యాని హౌసింగ్ ఏఈలపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీలతో కలిసి కలెక్టరేట్ వద్ద ధర్నాకు దిగుతామని హెచ్చరి ంచారు. ప్రోటోకాల్ పాటించని అధికారులను సస్పెండ్ చేసి హార్డ్ కాపీ తనకు ఇచ్చే వరకు నిరసన విరమించేది లేదని స్పష్టం చేశారు.

## గుండెపోటుతో హనుమకొండ తహసీల్దార్ మృతి



**హనుమకొండ, జూన్ 06 :** హనుమకొండ తహసీల్దార్ శ్రీపాల్ రెడ్డి శుక్రవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు. కాలికి గాయం కావడంతో కొన్నాళ్ల పాటు సెలవులో ఉన్నారు. కోలుకున్న అనంతరం ఇటీవలే మళ్లీ విధులో చేరారు. మృతి చెందిన శ్రీపాల్‌రెడ్డికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. హనుమకొండలోని కుడా కాలనీలో నివాసం ఉంటున్నారు. విధుల్లో చేరిన ఆయన గత రెండు మూడు రోజుల నుంచి అంబేద్కర్ నగర్ డబుల్ బెడ్ రూం ఇండ్ల సమస్యను పరిష్కరించే దిశలో కృషి చేస్తున్నారు. అంతలోనే గుండెపోటుతో ప్రాణాలు విడిచారు.

## గిరిజన గురుకుల కళాశాలలో ప్రవేశాలు




**కొడంగల్, జూన్ 06:** రంగారెడ్డి–హైదరాబాద్ రీజియన్ గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు అవకాశం ఉన్నట్లు ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. వికారాబాద్ జిల్లాలో 2025–26 విద్యా సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల, కొడంగల్‌లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో అడ్మిషన్స్ జరుగుతున్నాయని వెల్లడించారు. 2024–25 విద్యా సంవత్సరం పదో తరగతిలో ఉత్తీర్ణులైన గిరిజన బాలురకు ఈనెల 10న ఉదయం 11 గంటలకు పాత కొడంగల్, చెరువు కట్ట దగ్గర ఉన్న కాలేజీలో కౌన్సిలింగ్ కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు టీవీ, పదో తరగతి మార్కుల మెమో, స్టడీ, కండక్ట్ సర్టిఫికేట్, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రాలు పంట తీసుకురావాల్సి ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతానికి సంబంధించి రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతానికి చెందిన వారికి రూ.2 లక్షలకు మించరాదని సూచించారు. అదేవిధంగా ఆధార్ జిరాక్స్, స్పోర్ట్స్, ఆర్ఫన్, ధృవీకరణ పత్రాలు, కలర్ ఫోటోలు, రెండు జతల జిరాక్స్ కాపీలుతో హాజరు కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశం పొందాలనుకున్న బాలురు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గిరిజన విద్యార్థి అభ్యర్థులను మాత్రమే తీసుకొనున్నట్లు తెలిపారు. మరింత సమాచారం కోసం 8333925370 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

## గోపీనాథ్ కుటుంబానికి కేటీఆర్ ఫ్యామిలీ అండ



**హైదరాబాద్, జూన్ 6:** గుండె నొప్పితో బాధపడుతూ ఏఐజీ దవాఖానలో చేరిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుటుంబం అండగా నిలుస్తున్నది.. శుక్రవారం ఉదయం కేటీఆర్ సతీమణి శైలిమ హాస్పిటల్‌కు చేరుకొని గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. గోపినాథ్ ఆరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు అమెరికాలో ఉన్న కేటీఆర్‌కు తెలియ జేశారు.ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గురువారం సాయంత్రం 4.30 గంటల సమయంలో ఇంటిలో స్పృహ తప్పి పడిపోవడంతో కుటుంబసభ్యులు ఆయనను వెంటనే హైదరాబాద్ ఏఐజీ దవాఖానకు తరలించారు. కార్డియాక్ అరెస్ట్‌కు గురైనట్టు గుర్తించి సీపీఆర్ చేయడంతో ఆయన కొద్దిగా కోలుకున్నట్టు ఏఐజీ వైద్యులు తెలిపారు. అనంతరం గుండె నిపుణుల ప్రత్యేక పర్యవేక్షణలో వెంటిలేటర్‌పై ఆయనకు చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు .ప్రస్తుతం ఎమ్మెల్యే గోపీనాథ్ పరిస్థితి కొంత విషమంగానే ఉన్నదని, 48 గంటలు గడిచేవరకు ఏ విషయం చెప్పలేమని తెలిపారు. గత కొంతకాలంగా కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న ఎమ్మెల్యే గోపీనాథ్ ఏఐజీలోనే డయాలసిస్ చేయించుకుంటున్నట్టు వైద్యులు తెలిపారు.

## ఉద్యోగులకు కాంగ్రెస్ సర్కార్ మొండి చెయ్యి: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**హైదరాబాద్, జూన్ 6:** నాడు ఓట్ల కోసం ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ డీఏలు ఇవ్వకుండా.. పీఆర్సీ అమలు చేయకుండా మొండి చేయి చూపిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ధ్వజమెత్తారు. గురువారం నిర్వహించిన క్యాబినెట్ కేవలం రెండు డీఏలనే చెల్లించాలని నిర్ణయించడం దుర్మార్గమన్నారు.శనివారం ఆయన డాలస్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. నాడు ఓట్ల కోసం ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ డీఏలు ఇవ్వకుండా.. పీఆర్సీ అమలు చేయకుండా మొండి చేయి చూపిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ధ్వజమెత్తారు. గురువారం నిర్వహించిన క్యాబినెట్ దుర్మార్గమన్నారు.మరో రెండు నెలల్లో అదనంగా ఇంకో డీఏ ఇవ్వాల్సి ఉంటుంది అన్నారు. అంటే ప్రభుత్వం ఇస్తున్నది ఒక్కటే డీఏ అని గుర్తు చేశారు. ఇప్పటికైనా ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పేందుకు ఉద్యోగ వర్గాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు.

# ఎట్టకేలకు 100 రోజుల తర్వాత.. ఢిల్లీ సీఎంకు అధికారిక నివాసం కేటాయింపు



**ఢిల్లీ** ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు ఎట్టకేలకు అధికారిక నివాసాన్ని కేటాయించారు. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకున్న విషయం తెలిసిందే. అనంతరం ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా బాధ్యతలు చేపట్టారు. అయితే, అంతకముందు కేజ్రీవాల్ నివాసం ఉన్న సివిల్ లైన్స్‌లోని సీఎం అధికారిక నివాసం వ్యవహారం వివాదాస్పదమైంది.ఆ బంగ్లాను బీజేపీ 'శీష్ మహల్' గా అభివర్ణిస్తోంది. వివాదాస్పద శీష్ మహల్‌కు దూరంగా ఉండాలని బీజేపీ అప్పుడే నిర్ణయించింది. ఈ నేపథ్యంలో సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రేఖా గుప్తా తన కుటుంబ సభ్యులతో కలిసి షాలిమార్ బాగ్‌లో నివాసం ఉంటున్నారు. దీంతో అక్కడికి వచ్చే సందర్శకులు, వీఐపీలు, సీనియర్ అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాక సచివాలయానికి వెళ్లేందుకు రోజూ 25 కిలోమీటర్లు ఆమె ప్రయాణించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే సీఎంగా బాధ్యతలు చేపట్టిన దాదాపు 100 రోజుల తర్వాత రేఖా గుప్తాకు సివిల్ లైన్స్‌లోని రాజ్ నివాస్ మార్గంలో అధికారిక బంగ్లాను పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ కేటాయించింది. ఆమె సొంత నియోజకవర్గానికి సమీపంలోనే నూతన బంగ్లాను కేటాయించింది. సీఎంకు 1/8, 2/8 నంబర్లతో కూడిన బంగ్లాలను కేటాయించారు.ఇక 3/8 నంబర్ బంగ్లాను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి రవీంద్ర ఇంద్రరాజ్‌కు కేటాయించగా.. డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్‌కు 4/8 నంబర్ బంగ్లాను కేటాయించారు. పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సాకు మధుర రోడ్డులోని %ూది% 17 నివాసాన్ని కేటాయించారు. ఈ నివాసంలో గతంలో ఆప్ సీనియర్ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా నివసించారు. ఇక బీజేపీ ప్రభుత్వంలోని కేబినెట్ మంత్రులకు నగరంలోని అధికారిక నివాసాలను ఇప్పటికే కేటాయించిన విషయం తెలిసిందే.అదో శీష్ మహల్..కాగా, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా పని చేసిన సమయంలో సివిల్ లైన్స్‌లో ఆయన అధికారిక నివాసం ఏర్పరుచుకున్నారు. అయితే, ఆ నివాసాన్ని బీజేపీ 'శీష్ మహల్'గా అభివర్ణిస్తోంది. ఢిల్లీ సీఎం అధికార నివాసాన్ని దాదాపు రూ.80 కోట్ల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్లు ఆరోపిస్తోంది. కేజ్రీవాల్ సీఎంగా ఉన్నప్పుడు షీష్ మహల్ ఆధునీకరణంలో భాగంగా టాయిలెట్‌లో గోల్డెన్ కమోడ్, స్విమ్మింగ్ పూల్, మినీ బార్ వంటివి ఏర్పాటు చేసుకున్నారని బీజేపీ ఆరోపించింది.మ్యూజియంగా మారుస్తాం..తమ ఎన్నికల ప్రచార ంలోనూ ఇదే అంశాన్ని ఆయుధంలా వాడుకుంది. ఈ బంగ్లాను పునరుద్ధరించడంలో పెద్ద స్కామ్ జరిగిందని తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసింది. ఈ అంశం ఢిల్లీ ప్రజల్లోకి బాగా వెళ్లింది. ఆప్ ఓటమికి ఇది కూడా ఓ కారణంగా చెప్పొచ్చు. ఈ నేపథ్యంలోనే ఢిల్లీలో అధికారం చేపట్టిన బీజేపీ సర్కార్.. శీష్ మహల్‌ను మ్యూజియంగా మారుస్తామని సీఎం రేఖా గుప్తా ఇప్పటికే ప్రకటించారు. బంగ్లాలోకి త్వరలోనే రిపోర్టర్లనుతీసుకెళ్లనున్నట్లుడిప్యూటీసీఎంపర్వేశ్‌వర్మవెల్లడించారు.

# కారేపల్లి వ్యాప్తంగా సీజనల్ వ్యాధులపై అవగాహన



**కారేపల్లి, జూన్ 6 :** ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లితో పాటు అన్ని గ్రామాల్లో గల ఆరోగ్య ఉప కేంద్రాల్లో శుక్రవారం ఫ్రైడే %-% డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సిబ్బంది ప్రజలకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలన్నారు. ఇంటి పరిసరాల్లో కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డబ్బాలు, పాత కుండలు, పాత టైర్లు, నీరు నిల్వ ఉన్న తొట్లు, పనికిరాని వస్తువులను ఉంచుకోరాదన్నారు.వాటిల్లో వర్షపు నీరు పడి దోమల లార్వా వృద్ధి చెంది డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలుతాయన్నారు. దోమ పుట్టుక, దోమల వల్ల వచ్చే వ్యాధులు, దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రజలకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎంలు,

# తీలేరు పంప్ హౌస్ నుంచి కోయిల్ సాగర్‌కు నీటి విడుదల



**మరికల్ :** రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. శుక్రవారం మరికల్ మండలంలోని తీలేరు పంప్ హౌస్ నుంచి కోయిల్ సాగర్‌కునీటిని విడుదల చేశారు. కృష్ణమ్మ నీటికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజు 315 క్యూసెక్కుల నీటిని తీలేరు పంప్ హౌస్ నుంచి కోయిల్ సాగర్‌కు విడుదల చేస్తున్నట్లు వివరించారు. గొలుసుకట్టు కాలువల ద్వారా చెరువులను నింపుతామని తెలిపారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే కోయిల్ సాగర్‌కు నీరుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో విడుదల చేయడం జరిగిందని తెలిపారు. కోయిల్ సాగర్ నీటి విడుదల చేయడం పట్ల ఈ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, ధన్వాడ సింగిల్ విండో చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల అధ్యక్షుడు వీరన్న, పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, కృష్ణయ్య, హర్షవర్ధన్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, మంగలి రఘు, మల్లారెడ్డి, రామకృష్ణ, రామకృష్ణారెడ్డి, సత్యనారాయణ, జనార్దన్, రామన్‌గౌడ్,తదితరులుపాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అనుచరులకే ఇందిరమ్మ ఇండ్లు.. మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**పరకాల, జూన్ 6 :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గృహలక్ష్మి పథకంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపికైన లబ్ధిదారులను తీసేసి కాంగ్రెస్ పార్టీ అనుచరులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం ఆ పార్టీ దుశ్చర్యలకు నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాపై స్పందించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ చొరవతో నియోజకవర్గంలో గృహలక్ష్మీ పథకానికి 3000 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. వారికి అప్పటి జిల్లా కలెక్టర్లు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయగా చాలా మంది లబ్ధిదారులు గృహలక్ష్మీ ఇంటి నిర్మాణాను ప్రారంభించి సొంతింటి నిర్మాణాన్ని చేపట్టి సగం పనులు పూర్తి చేసుకున్నారని పేర్కొన్నారు. కానీ మోసపూరిత, అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గృహలక్ష్మి నిధులు ఆపేసిందని, దీంతో గృహలక్ష్మీ బిల్లులు వస్తాయని అప్పులు చేసి ఇంటి నిర్మాణలను చేపట్టిన లబ్ధిదారులు రోడ్డున పడ్డారని విమర్శించారు. తమకు న్యాయం చేయాలని ఎన్ని సార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులను పట్టించుకోకపోవడమే కాకుండా నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు.దీంతో పలువురు లబ్ధిదారులు కోర్టును ఆశ్రయించడంతో లబ్ధిదారులకు అనుకూలంగా న్యాయస్థానం స్పందించి గృహలక్ష్మి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో చేర్చి ఆర్థిక సాయం అందజేయాలని ఆదేశాలను సైతం కోర్టు జారీ చేసిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా గృహలక్ష్మీ లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కోర్టు తీర్పు తమకు వ్యతిరేకంగా రావడంతో స్థానిక ఎమ్మెల్యే అధికారంలో ఉన్నాము కదా అని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గృహలక్ష్మీ పథకానికి ఎంపికైన అసలైన లబ్ధిదారులను పక్కన పెట్టి తమ పార్టీ కార్యకర్తలకు, అనుచరులను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులగా ఎంపిక చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా గృహలక్ష్మీ లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం తమ నాయకులకు కార్యకర్తలను, అనర్హులను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులగా ఎంపిక చేశారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైన కండ్లు తెరిచి అసలైన లబ్ధిదారులకు అండగా ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో జిల్లాలోని లబ్ధిదారులందరితో కల్సి ధర్నాలు, రాస్తోరోకోలతో నిరసన తెలుపడంతోపాటువారికి న్యాయం జరిగే వరకు హెచ్చరించారు.

# ఘనంగా ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ కల్యాణం



**నల్లగొండ సిటీ, జూన్ 06 :** భక్తుల పాలిట కల్పవల్లి, కోరిన కోరికలు తీర్చే అమ్మ, కనగల్ మండలం ధర్వేశిపురంలో కొలువైన శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహర్షి 23వ వార్షిక కల్యాణ మహోత్సవం శుక్రవారం వైభవోపేతంగా జరిగింది. మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు కల్యాణ వేడుకను నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ అమ్మవారు, జమదగ్ని మహాముని ఉత్సవ విగ్రహాలను పల్లకిలో కల్యాణ మండపానికి కోలాటం బృందాలు, డప్పు చప్పుల్లతో తీసుకువచ్చారు. శ్రావణ్ కుమార్ చార్యులు, నాగోజు మల్లాచారి, సుదర్శనాచార్యులు, దామోదర్ రావు, మహేశ్ అర్చకత్వంలో కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. అంతకుముందు అమ్మవారికి ఎదుర్కోలు నిర్వహించారు.అమ్మవారికి ఆలయ చైర్మన్ వెంకట్‌రెడ్డి దంపతులు, ఆలయ ఈఓ జిల్లెపల్లి జయరామయ్యతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అమ్మవారి కల్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా జిల్లా వ్యాప్తంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ధర్వేశిపురంలో కొలువైన శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహర్షి 23వ వార్షిక కల్యాణ మహోత్సవం శుక్రవారం వైభవోపేతంగా జరిగింది. భక్తులకు అన్నదానం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తాసీల్దార్ పద్మ, నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు మోహన్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ గోపాల్ రెడ్డి, ఆలయ సీనియర్ అసిస్టెంట్ చంద్రన్న గౌడ్, నాగేశ్వరరావు, ఉపేందర్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

# గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులు

**నల్లగొండ విద్యావిభాగం (రామగిరి), జూన్ 06 :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల – చర్లపల్లి, నల్లగొండలో 2025–26 సంవత్సరానికి వివిధ కోర్సుల్లో అడ్మిషన్స్ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.పవిత్రవాణి కర్న తెలిపారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల –చర్లపల్లి, నల్లగొండలో 2025–26 సంవత్సరానికి వివిధ కోర్సుల్లో అడ్మిషన్స్ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.పవిత్రవాణి కర్న తెలిపారు.శుక్రవారం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అన్ని మౌలిక వసతులతో, అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన ఉంటుందని తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థినులు అడ్మిషన్లకు దరఖాస్తులను ఈ నెల 23వ తేదీలోగా కళాశాలలో సమర్పించాలని సూచించారు.కోర్సులు ఇవే..బీఏ (హెచ్.ఈ.పి), బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బిజినెస్ అనలిటిక్స్, బీఎస్సీలో ఎం.పి.సి, ఎం.పి.సి.ఎస్, ఎంఎస్సిఎస్, ఎం.ఎస్.డి.ఎస్, బి.జెడ్.సి, ఎం.జెడ్.సి.దరఖాస్తుకు వీటిని జత చేయండిటెన్త్, ఇంటర్ మార్క్స్ మెమోలు, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఐదు పాస్‌పోర్టు సైజ్ ఫొటోస్ దరఖాస్తుతో అందజేయాలి.సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లుఅడ్మిషన్ల ఇతర పూర్తి వివరాలకు కళాశాల పని వేళల్లో 9000229058, 8639109606 నంబర్లను సంప్రదించగలరు.

# ఉపాధిరంగంగా ఫుడ్ ప్రాసెసింగ్

- పటిష్టంగా వ్యవసాయ అనుబంధ రంగం
- ఉపాధి, ఉద్యోగాలకు ఇదే సరైన మార్గం





**న్యూఢిల్లీ,జూన్6:** వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారేలా ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అసవరం ఉందని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కూలీ కోసం పట్టణాలకు తరలి వెళుతున్న వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని సూచిస్తున్నారు. అలా చేయడంవల్ల ఆధునిక వ్యవసాయరంగం మారగలదని అన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కూడా సరైన ప్రాసెసింగ్ యూనిట్లు లేవని అంటున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అంటున్నారు. ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహించాలి. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమిా సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాలన్నారు. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చ లేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి.

# పత్తి సాగుకే రైతుల మొగ్గు

- సోయాతో నష్టాలు తప్పవన్న భయం



**ఆదిలాబాద్,జూన్6:** ఆదిలాబాద్ జిల్లాలో ఏటా పత్తి సాగుకే రైతులు మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాది పత్తి పంట సాగు వైపే రైతులు మళ్లీ పరుగులు తీస్తున్నారు. గత అనుభవంతోనే ఈసారి పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు అధికంగా ఆసక్తి చూపుతున్నారు.వర్షాధార పంటగా సాగయ్యే పత్తికి జిల్లా వాతావరణం అనుకూలంగా ఉండడంతో పాటు నల్లరేగడి భూముల్లో అధిక దిగుబ డులు రావడమే అసలు కారణమని రైతులు చెబుతున్నారు. అధికారులు మాత్రం మిశ్రమ పంటలను సాగు చేస్తేనే మంచి ఫలితా లు వస్తాయని సూచిస్తున్నారు. రైతులు స్వయంగా పత్తి పంటను సాగు చేసిన అనుభవంతోనే ముందుకు సాగుతున్నారు. తొలకరి వర్షాలకే పత్తి పంటను విత్తుతే చీడ పీడల నుంచి తట్టుకుని అధిక దిగుబడులు వస్తాయని పేర్కొంటున్నారు. వాణిజ్య పంటగా పత్తి పంటతో అప్పులు తీరే అవకాశం ఉందని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా సంప్రదాయ పంటల సాగుతో రైతులకు భారీ నష్టాలు వస్తున్నాయని భావించిన ప్రభుత్వం గత ఏడాది నుంచి పత్తి పంట సాగును ప్రోత్సహిస్తూ వస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ పంటలైన సోయా, కంది పంటల సాగు తగ్గుతూ వస్తోంది. పంట చేతికి వచ్చే సమయంలో సోయా, కంది పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతూ లబోదిబో మంటున్నారు. ఇలాంటి పరిస్థితు ల్లో ఈ ఏడాది పత్తి పంటనే సా గు చేసేందుకు జిల్లా రైతులు అ ధికంగా ఆసక్తి చూపుతున్నారు. అయితే అధికారులు భావిస్తున్నట్లుగా మిశ్రమ పంటల సాగు విస్తీర్ణం తగ్గి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం కనిపిస్తుంది.అంచనాలకు మించిన ధరలుఅంతర్జాతీయ మార్కెట్‌లో ధరల ఎచ్చుతగ్గుల కారణంగా పత్తి పంటకు ధరలు ఉండవని ప్రచారం జరిగినప్పటికీ గతేడు పత్తి పంటల ధరలు అంచనాలకు మించి ధర పలికింది. పంట చేతికి వచ్చినప్పటి నుంచి కొనుగోలు ముగిసే వరకు మద్దతు ధరను మించిన ధరలేదక్కాయి. తెల్ల బంగారం సిరులు కురిపించడంతో ఈ సారి కూడా రైతులు పత్తి పంటపై భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. దీంతో ఈ ఖరీఫ్‌లో జిల్లాలో 20వేల ఎకరాలకు పై గా పత్తి పంట సాగు విస్తీర్ణం పెరిగిందని అధికారులే చెబుతున్నారు. ఇప్పటికే రైతులు విత్తనాలను కొనుగోలు చేసి తొలకరి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఒక ఏడాది నష్టం వచ్చిన మరో ఏడాది ఆదుకోకపోతుందా అనే భావనతో పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అయితే ధరలు భాగానే ఉన్న పెట్టుబడి ఖర్చులు మరింతగా పెరిగి పోవడంతో లాభాలు అంతంత మాత్రంగానే వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. జిల్లా సాగు భూమి విస్తీర్ణం 5 లక్ష ల 71 వేల ఎకరాలు కాగా ఈ సారి 3లక్షల 95వేల 200 ఎకరాలలో పత్తిపంట సాగయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఖరీఫ్ పంటల సాగుకు వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. గతేడా కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయం గా పెరుగనుంది. మూడు నాలుగేళ్లుగా విస్తీర్ణం తగ్గినా గత ఏడాది ధరలు పుంజుకోవడంతో ఈసారి సాగుపై రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.

# సమయపాలన ముఖ్యం ! (ఆధ్యాత్మికం )



**తిరుమల,జూన్6:** భిష్యత్ కోసం చేసే ఆలోచనలు ఫలించాలంటే కార్యాచరణ కూడా ముఖ్యం. గాలిలో దీపం పెట్టి దేవుడా అంటే కుదరదు. ఒక్కోసారి ప్రణాళికులు విఫలం అవుతుంటాయి. అలాగని అధైర్య పడవద్దు. పదేపదే ప్రయత్నాలు చేయడం కూడా మానవద్దు. భవితకోసం చేసే ఆలోచనలు, కనే కలలు, అభిలాషలు, లక్ష్యాలు, కార్యాచరణ పథకాలు... వేటినైనా ఈ క్షణం నుంచే అమలు పరచాలి. జ్వరానికి ఔషధం ఈ క్షణం నుంచే తీసుకోవాలి. కూతురి పెళ్ళి చేయాలనుకొంటే ఆ శుభకార్యానికి అవసరమైన యత్నాలకు ఈ క్షణమే శుభకరం. ఈ క్షణం ఎలా ఉపయోగించుకొన్నామా అన్నదానిపైనే రాబోయే క్షణాల్లో ఫలితాలు ఉంటాయి. నిన్న అన్నది గతం. రేపు అనేది ఎవరూ ఊహించని రహస్యం. ఈ క్షణాలు ఒక బహుమానం. వాటిని ఆస్వాదించాలి. చింతించడం వల్ల నిన్నటి బాధ తీరదు. ఏమవుతుందోననే దిగులువల్ల రేపు సంభవించే సంఘటనలో మార్పు రాదు. గతానికి, భవితకు వారధి ఈ క్షణం. మన వెనక గతం ఉంది. దానినుంచి నేర్చుకోవాలి. మన ముందు భవిష్యత్తు ఉంది. దానికోసం సిద్ధం కావాలి. కానీ ఈ క్షణం మనది... దానిలో జీవించాలి. క్షణాలు గడిచే కొద్దీ గంట గడచిపోతుంది. గంటలు గడచిపోతే రోజులు గతాలవుతాయి. మనం విశ్రాంతి తీసుకోవలసింది ఎప్పుడంటే... అందుకు బొత్తిగా మనకు సమయం లేనప్పుడే! అందువల్ల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# ఖరీఫ్ ప్రణాళిక సిద్ధం

- సబ్సిడీపై విత్తనాల సరఫరా



**గుంటూరు,జూన్6:** ఈ ఏడాది ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం జరుగుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఈ మేరకు ఖరీఫ్ ప్రణాళికలను వ్యవసాయ అధికారులు సిద్ధం చేశారు. తొలకరి జల్లులు కురవగానే వరిసాగు చేసే పొలాల్లో పచ్చి రొట్టె ఎరువు సాగు చేయాలని వ్యవసాయ శాఖ రైతులకు సూచిస్తోంది. గ్రామాల్లో వ్యవసాయ సదస్సులు నిర్వహించి పంటల సాగుపై వ్యవసాయ అధికారులు సూచనలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట ఎరువు సాగుకు విత్తనాలు పంపిణీ వ్యవసాయ శాఖ చేపట్టింది. పిల్లి పెసర, జను ము, జీలుగ విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఖరీఫ్ సీజన్ పంటల సాగుకు అన్నదాతలు దుక్కులు దున్ని పొలాలను సిద్ధం చేస్తున్నారు. తొలకరి జల్లులు కురవగానే సాగు ఆరంభించేందుకు అన్నదాతలు విత్తన సేకరణలో నిమగ్నమయ్యారు. కోటి ఆశలతో రైతులు పంటల సాగుకు సమయత్తమయ్యారు.గత ఏడాది పంటల సాగు ఆశాజనకంగా ఉంది. సకాలంలో వర్షాలు కురవటం, సాగర్ జలాశయం నిండటంతో వరి, పత్తి, మిరప ప్రధాన పంటలు విస్తృతంగా సాగయ్యాయి. ఈ ఏడాది కూడా సకాలంలో వర్షాలు కురవాలని రైతులు వరుణుడిని ప్రార్థిస్తున్నారు. రుతుపవనాలు ప్రభావంతో మే నెలాఖరుకే వర్షాలు మొదలయ్యాయి. అయితే మధ్యలో మళ్లీ వారం రోజుల గ్యాప్ వచ్చింది.ఈయేడు భార వర్షపాతం నమోదు అవుతుందని వాతావరణశాఖ వెల్లడించింది. గత ఏడాది జిల్లా అంతట పంటల సాగు ఆశాజనకంగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాధారణ విస్తీర్ణంలో 90 శాతానికి పైగా ఒక్క ఖరీఫ్‌లో పంటలు సాగు అయ్యాయి. గత ఖరీఫ్‌లో వరి, మిరప సాగు గణనీయంగా పెరిగింది. రబీలో కూడా విస్తృతంగా వరి సాగు చేశారు. పత్తి, అపరాల పంటల సాగు గత ఏడాది గణనీయంగా తగ్గింది. సకాలంలో వర్షాలు కురవటంతో గత ఏడాది జూన్ నెలాఖరుకు పత్తి సాగు ప్రారంభమైంది. ఈ ఏడాది పత్తి, మిరప, వరి విత్తనాలను పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. వర్షాలు కురవగానే పత్తి సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ఈ పరిస్థితి కానరావడం లేదు. పత్తి, మిరప విత్తనాలు పంపిణీ చేయాలంటే విత్తన ఒప్పందం తప్పనిసరి. ఈ పక్రియ ఇంకా ఒక కొలిక్కిరాలేదు. దీంతో విత్తన పంపిణీ జరుగుతుందా లేదా అనే సందేహాలు నెలకొన్నాయి. వరి విత్తనాలు కూడా పంపిణీపై ఇంకా స్పష్టత రాలేదు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఏపీ సీడ్స్ వద్ద విత్తన నిల్వలు లేవు. విత్తన డిమాండ్‌పై మండలాల వారీగా వ్యవసాయ అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. విత్తన సమస్యలు రైతులను వెంటాడే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు విత్తన నిల్వలపై దృష్టి సారించాలి. అన్నదాతలు వ్యవసాయ పనులు మొదలు పెట్టారు. వీరి ఆత్రుతను విత్తనాలు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. డిమాండ్ ఉన్న ప్రత్తి విత్తనాల ప్యాకెట్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో రైతులు అదే బీటీ విత్తనం కొనుగోలుకు మక్కువ చూపుతున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బనకచర్ల ప్రాజెక్టు అనవసరం

**రైతులకు ఎలాంటి మేలు జరగదు ప్రాజెక్టు వెనుక ఎన్‌డీఏ సర్కారు కుట్రకమీషన్ల కోసమే తెరపైకి తెచ్చారు పెండింగ్ ప్రాజెక్టులను వదిలేసిబనకచర్లపైనే దృష్టి ఎందుకు?సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఏపీలో రైతుల సంక్షేమం, వ్యవసాయానికి ప్రాధాన్యమివ్వకుండా, పెండింగ్ ప్రాజెక్టులను పట్టించుకోకుండా అవసరం లేని బనకచర్ల ప్రాజెక్టును చంద్రబాబు ముందుకు తెస్తున్నరు.-సీపీఐ నారాయణ**



**హైదరాబాద్,** ఆంధ్రప్రదేశ్‌లో రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యమివ్వకుండా, పెండింగ్‌లో ఉన్న అనేక కీలక ప్రాజెక్టులను పట్టించుకోకుండా అవసరం లేని బనకచర్ల ప్రాజెక్టును ముందుకు తెచ్చేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ మండిపడ్డారు. బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదన వెనుక ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం కుట్రలు దాగి ఉన్నాయని ఆయన తీవ్ర ఆరోపణ చేశారు. గురువారం ఆయన తిరుపతి బైరాగిపట్టెడలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బనకచర్ల ప్రాజెక్టుకు గురించి ఎన్‌డీఏ కూటమి తన ఎన్నికల హామీల్లో గానీ, మ్యానిఫెస్టోలో గానీ ఎక్కడా ప్రస్తావించలేదని గుర్తుచేశారు.ఏపీలో పెండింగ్‌లో ఉన్న రాయలసీమ ఎత్తిపోతల పథకం, గాలేరు-నగరి, హంద్రీ-నీవాకు అనుసంధాన కాలువ, పోతిరెడ్డిపాడు లాంటి కీలక ప్రాజెక్టులను విస్మరించి బనకచర్ల ప్రాజెక్టుపై దృష్టి సారించడం వెనుక ఉన్న మర్మం ఏమిటని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టుతో రైతులకు ఎలాంటి మేలు జరగదని ఆయన పేర్కొంటూ.. కేవలం కాంట్రాక్టర్లు, కార్పొరేట్ సంస్థల కమీషన్ల కోసమే ప్రాజెక్టును ముందుకు తెస్తున్నారని ఆరోపించారు.ప్రజా వ్యతిరేకత తథ్యం బనకచర్ల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను కావేరీ బేసిన్‌కు తరలించేందుకు ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వం తెలంగాణతోపాటు ఏపీలోని కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదని నారాయణ హెచ్చరించారు. ఇప్పటికైనా బనకచర్ల ప్రాజెక్టుపై పునరాలోచన చేయాలని, ఏపీలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు

## భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూభారతి చట్టం.. మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూభారతి చట్టం.. మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**రాయికల్, జూన్ 06 :** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టం రూపొందించిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడారు. ప్రజల నుంచి అభిప్రాయా లను క్రోడీకరించి భూసమస్యల శాశ్వత పరిష్కరానికే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని అన్నారు. గత ప్రభుత్వం 2017 డిసెంబరులో రెవెన్యూ అధికారుల ఇష్టానుసారంగా ధరణి పేరుతో భూ రికార్డుల ప్రక్షాళన చేసి రైతులకు శాపంగా మారి రెవెన్యూ వ్యవస్థ ఛిన్నాభిన్నం అయ్యిందని ఆరోపించారు.నూతన భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి సమస్యలను ఫిర్యాదు రూపంలో తీసుకొని పరిష్కర మార్గం చూపుతున్నట్లు తెలిపారు. ఇరు వర్గాల మధ్య వివాదాలకు తోడు, ఒకే సర్వేనెంబర్ ఉండి పట్టా, ప్రభుత్వ భూమిగా మారితే, సాగు భూములు రైతులకు పట్టా కాకపోవడం వంటి రైతుల భూ సమస్యల ఫిర్యాదును తహసీల్దార్, ఆర్డీవో, సబ్ కలెక్టర్, కలెక్టర్, రెవెన్యూ ట్రిబ్యునల్ ఇలా దశలవారీగా సమస్యలకు నూతన భూభారతి చట్టం పరిష్కార మార్గం చూపుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రెవెన్యూ సమస్యలపై ప్రజలకు అండగా ఉండి న్యాయవాదిగా తాను న్యాయ సలహాలు అందిస్తానని హామీ ఇచ్చారు. 12 సంవత్సరాల పైబడి నిరంతరం సాగులో ఉన్న రైతులకు పట్టా చేసుకునే అవకాశం గత ధరణిలో లేని నూతన చట్టం (సీపీసీ) కల్పించిందని అన్నారు.గతంలో రేషన్ కార్డు కలగా మిగిలిందిగతంలో రేషన్ కార్డులు ఇవ్వక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ కార్డు కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ రేషన్ కార్డు వెంట సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిరుపేదలకు 600 స్క్వేర్ ఫీట్స్ లోపు ఇల్లు కట్టుకునేందుకు రూ.ఐదు లక్షలు అందిస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగ కల్పనతో పాటు యువత ఆర్థికంగా ఎదిగేందుకు రాజీవ్ యువ వికాస్ పథకంలో మొదట విడతగా రూ.50 వేలు, లక్ష రూపాయల లోన్ల లబ్ధిదారులకు ఎంపిక చేసి పథకం అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి, బాపురపు నర్సయ్య, ఎద్దండి దివాకర్, షాకీర్, పొన్నం శ్రీకాంత్, తలారి రాజేష్, కడకుంట్ల నరేష్, కొత్త పెల్లి గోపాల్, రవీందర్, జగదీష్, బాపురపు రాజీవ్, అశోక్, రాజేష్, సంతోష్, నరసింహారెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడం.. తేల్చిచెప్పిన సిరికొండ ప్రశాంత్




**కాజీపేట, జూన్ 6 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీఆర్ఎస్ పార్టీని అణచివేయాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలపై పెడుతున్న అక్రమ కేసులకు భయపడమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిరికొండ ప్రశాంత్ తేల్చిచెప్పారు. భూపాలపల్లి నియోజక వర్గానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిరికొండ ప్రశాంత్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను శుక్రవారం కాజీపేట ఆర్పిఎఫ్ పోలీసులు అరెస్టు చేసి, వ్యక్తిగత పూచీ కత్తుపై విడుదల చేశారు.ఈ సందర్భంగా సిరికొండ ప్రశాంత్ మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఏప్రిల్ 27న నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వాహనాలతో వెళుతున్న క్రమంలో ఉప్పల్ రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే గేటు మూసి ఉండడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైలు పట్టాల వద్దకు రాగానే ఆ గేటు మీదుగా రాకపోకలు సాగించే రైళ్లకు అంతరాయం కలిగిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం రైల్వే ఆర్పిఎఫ్ పోలీసులు అక్రమ కేసులు బనాయించారన్నారు. ఆ రోజున ఎల్కతుర్తిలో జరుగుతున్న రజతోత్సవ సభను ఫెయిల్ చేయాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైల్వే అధికారుల మీద ఒత్తిడి పెంచి ఉప్పల్ రైల్వే గేటును దాదాపు గంటన్నర వరకు మూసి వేసారన్నారు. దీంతో వివిధ ప్రాంతాల నుండి రైల్వే గేట్ మీదుగా సభకు వెళ్ళు వాహనాలు దాదాపు పది కిలోమీటర్ల మేర నిలిచి పోయాయన్నారు.పార్టీ నాయకులు కార్యకర్తలు వాహనాలు దిగి రైల్వే ట్రాక్ దగ్గరకు వచ్చారన్నారు. దీంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగిందని ప్రభుత్వాల సూచనలతో రైల్వే ఉన్నత అధికారుల ఆదేశాలతో రైల్వే ఆర్పిఎఫ్ సిబ్బంది పలువురు నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించా రని పేర్కొన్నారు. కాజీపేట ఆర్పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఛటర్జీ ఆదేశానుసారం భూపాలపల్లి నియోజక వర్గానికి చెందిన ఏడుగురు నాయకులు, కార్యకర్తలు కాజీపేట ఆర్పిఎఫ్ స్టేషన్‌కు వచ్చామన్నారు. మాపై రైల్వే ఆర్పిఎఫ్ యాక్ట్ ప్రకారం పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారని తెలిపారు.

## ఉత్తమ్ అబద్ధాలు చూస్తే.. గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు : హరీశ్‌రావు



**సిద్దిపేట :** సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు బీజేపీ ఎంపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని విమర్శించారు. ఉత్తమ్ అబద్దాలు చూస్తే గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు అని హరీశ్‌రావు అన్నారు. దుబ్బాకలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను స్టే తెచ్చి ఆపిందే బిఆర్ఎస్, కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయవాడకు పోయి చంద్రబాబును కలిసి బజ్జీలు తిని వచ్చిండు. అప్పటి నుంచి ఏం మాట్లాడటం లేదు. కృష్ణా నది జలాల్లో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు వాడనంత తక్కువ నీళ్లు వాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆంధ్రాకు దాసోహం చేసి, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లో పంటలను ఎండబెట్టింది కాంగ్రెస్. తాత్కాలిక కేటాయింపుల ప్రకారం, 65 టీఎంసీలు తక్కువ వాడిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం. ఆరున్నర లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వకపోవడమే, పంట ఎండబెట్టడమే. దీనికి సమాధానం చెప్పు, చెంపేలేసుకొని ముక్కు భూమికి రాయి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.గోదావరి బనకచర్ల మీద ప్రిపేర్ కాలేదు అంటున్నడు ఉత్తమ్. నీటి పారుదల శాఖ మంత్రిగా నువ్వు ఎంతో బాధ్యత రాహిత్యంగా ఉన్నావు. స్టడీ చేయలేదని మాట్లాడటం నిర్లక్ష్యం. కేబినెట్‌లో బనకచర్ల గురించి మాట్లాడేందుకు సమయం లేదా? ఇంతకంటే ముఖ్యమైన అంశం ఇంకోటి ఉంటదా? ఐదు గంటలు కమిషన్లు, పర్సెంటీజీలు, హైకమాండ్‌కు పంపే మూటల గురించి మాట్లాడారా? 400 టీఎంసీల గోదావరి జలాలను అక్రమంగా ఏపీ తరలిస్తుంటే గుడ్లు అప్పగించుకొని చూస్తారా? సుప్రీం కోర్టుకు వెళ్లరా, కేంద్ర మంత్రిని కలవరా, నీతి అయోగ్‌లో సీఎం ఎందుకు మాట్లాడలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.అపెక్స్ కమిటి అనుమతి లేకుండా, అంతర్ రాష్ట్ర అనుమతి లేకుండా, గోదావరి ట్రిబ్యునల్ అనుమతి లేకుండా ప్రాజెక్టు కడుతుంటే ఎందుకు మౌనం. చంద్రబాబును ఎదురించే దమ్ము సత్తా లేదా, ఎందుకు లాగులు తడుస్తున్నాయి. ఎందుకు సుప్రీం కోర్టుకు వెళ్లరు, ఎందుకు ప్రధానిని ప్రశ్నించరు. బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. పూర్తిగా ఏపీకి దాసోహం అయిపోయారు.తాత్కాలిక కేటాయింపుల ప్రకారం, 65 టీఎంసీలు తక్కువ వాడిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం. ఆరున్నర లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వకపోవడమే, పంట ఎండబెట్టడమే. రాష్ట్రం స్పందించకుంటే సుప్రీం కోర్టుకు బిఆర్ఎస్ వెళ్తుందని చెప్పినం. ఇప్పటికీ ఆ మాటకు కట్టుబడి ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు.లేఖలు రాసి చేతులు దులుపుకుంటన్నారు. అఖిల పక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకువెళ్లాలి, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేద్దాం పదండి. కృష్ణా నదిలో న్యాయమైన వాటా కిందకి వదిలింది మీరు, గోదావరి బనకచర్ల కడుతుంటే చేతులు కట్టుకొని చూస్తున్నది మీరు, శ్రీశైలం రైట్ కెనాల్ లైనింగ్ జరుగుతుంటే ఆపకుండా చూస్తున్నది మీరు, బిఆర్ఎస్ లైనింగ్ పనులు ఆపిస్తే ఇప్పుడు మీరు వచ్చాక మొదలు పెట్టారు. తక్షణం ఆ పనులను నిలిపి వేయించాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే బిజేపీ పెదవి విప్పడం లేదు. గోదావరి బనకచర్ల మీద బిజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదు. రాష్ట్ర ప్రయోజనాలు బిజేపికి పట్టవా? బనకచర్ల ద్వారా తెలంగాణ గోదావరిలో వాటా కోల్పోయే పరిస్థితి? శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ పూర్తి అయితే రోజుకు 90వేల క్యూసెక్కుల చొప్పున తరలిస్తారు. బిజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కండ్లు తెరవండి. ఏపీ నీటి దోపిడిని అడ్డుకోవాల్సిన కేఆర్ఎంబీ చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతున్నది.సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు బీజేపీ ఎంపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని విమర్శించారు. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ అక్రమ పనులు ఆపడం లేదు? గోదావరి బనకచర్ల అక్రమ ప్రాజెక్టును ఆపడం లేదు? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.గంధమల్ల ప్రాజెక్టు అంటే కాళేశ్వరంలో అంతర్భాగం. కాళేశ్వరం కూలితే గంధమల్లకు నీళ్లు ఎలా వస్తాయి రేవంత్ రెడ్డి. గంధమల్లకు ఎట్ల కొబ్బరి కాయ కొడుతున్నవు. గంధమల్ల, మల్లన్నసాగర్, రంగనాయర్ సాగర్, మిడ్ మానేర్, ఎల్లంపల్లి.. ఇదంతా కాళేశ్వరం కాదా రేవంత్ రెడ్డి. కుప్పకూలింది అని ప్రచారం చేసావు. కాళేశ్వరం కూలితే గంధమల్లకు గోదావరి జిలాలు ఎట్ల వస్తాయి. నువ్వు ఇన్ని రోజులు చేసిన ప్రచారం శుద్ధ తప్పు అని తేటతెల్లమైంది. నువ్వు చేసింది అదంతా గోబెల్స్ ప్రచారం మూసీలో గోదావరి నీళ్లు పోస్తా అంటవు, ఎట్ల సాధ్యమైతది రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## శ్రీనగర్ టు కాట్రా.. వందేభారత్ టికెట్ ధర రూ.660



**కాట్రా:** చీనాబ్ నదిపై నిర్మించిన బ్రిడ్జ్‌ను ఇవాళ ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో కాట్రా నుంచి శ్రీనగర్ ప్రయాణించే వందేభారత్ రైలును కూడా ఆయన పచ్చజెండా ఊపి స్టార్ట్ చేశారు. అయితే జూన్ ఏడో తేదీ నుంచి ఆ రైలు నడవనున్నది. శ్రీనగర్ నుంచి కాట్రా, కాట్రా నుంచి శ్రీనగర్‌కు రెండు వందేభారత్ రైళ్లు నడవనున్నాయి. వారానికి ఆరు రోజులు ఆ రైళ్లు ఉంటాయి. ఐఆర్సీటీసీలో ఆ రైళ్లకు చెందిన టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. ఐఆర్సీటీసీ ప్రకారం ఏసీ చైర్‌కార్ టికెట్ ధర 660గా ఉన్నది. ఉదంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింకు రూట్లో చీనాబ్ బ్రిడ్జ్ కీలకంగా నిలవనున్నది. 272 కిలోమీటర్ల రూట్లో చీనాబ్ బ్రిడ్జ్ కీలకంగా వ్యవహరించనున్నది. సుమారు 43,780 కోట్ల ఖర్చుతో యూఎస్బీఆర్ఎల్ రైల్వే లింకును నిర్మించారు. 36 టన్నెళ్లు, 943 బ్రిడ్జ్‌లు కూడా ఉన్నాయి.కశ్మీర్ వ్యాలీలో ఇప్పుడు రైళ్ల కూత మోగనున్నది. కాట్రాలోని వైష్ణోదేవి పుణ్య క్షేత్రం మార్గంలో వందేభారత్ రైలు ప్రయాణించనున్నది. రెండు జతల వందేభారత్ రైళు ఆ రూట్‌లో తిరగనున్నాయి. ట్రెయిన్ నెంబర్ 26404/26403, మరియు 26401/26402 .. శ్రీనగర్-కాట్రా-శ్రీనగర్ రూట్లో ప్రయాణిస్తాయి. ఒకే ఒక్క స్టాప్ ఇచ్చారు. బనిహాల్‌లో ఆ రైలు ఆగుతుంది. టూరిస్టులు, స్థానికుల కోసం ఈ రైలు సేవలు అందించనున్నట్లు చెబుతున్నారు.వందేభారత్ రైలును సెప్టెంబర్ నుంచి జమ్మూకు పొడిగించనున్నట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. జమ్మూ రైల్వే స్టేషన్‌లో ప్రస్తుతం 5, 6 నెంబర్ల ప్లాట్‌ఫాం నిర్మాణం జరుగుతున్నదని, అవి పూర్తి కాగానే వందేభారత్‌ను పొడిగిస్తామన్నారు. భవిష్యత్తులో ఢిల్లీ, శ్రీనగర్ మధ్య వందేభారత్ స్లీపర్ రైలును నడిపే యోచనలో ఉన్నట్లు రైల్వే అధికారులు చెప్పారు. రైలు నిర్మాణం పూర్తి అయిన తర్వాత .. దాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాజధాని, శతాబ్ధి రైళ్ల కన్నా ఇది వేగంగా ప్రయాణిస్తుంది.

## బేగంపేటలో నాలాపై ఆక్రమణలు.. హైడ్రా కూల్చివేతలు



**బేగంపేట:** సికింద్రాబాద్ బేగంపేట- ప్యాట్నీ పరిధి ఆక్రమణలపై హైడ్రా అధికారులు కొరఢా ఝులిపిస్తున్నారు. పాట్నీ నాలా పరివాహక ప్రాంతంలో ఆక్రమణలను అధికారులు తొలగిస్తున్నారు. కంటోన్మెంట్ యంత్రాంగంతో కలిసి నాలాపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగిస్తున్నారు. నాలాను ఆనుకొని ఉన్న రెండు భవనాలను కూల్చివేస్తున్నారు. గురువారం కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్‌తో కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్యాట్నీ నాలాను పరిశీలించారు. ఈ సందర్భంగా నాలాను ఆక్రమించినవారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు.దీంతో శుక్రవారం ఉదయాన్నే బుల్డోజర్లతో అక్కడి చేరుకున్న హైడ్రా సిబ్బంది ఆక్రమణలను కూల్చివేశారు. అక్రమ నిర్మాణాలతో ప్యాట్నీ నాలా కుచించుకుపోవడంతో వరదలు వచ్చినప్పుడు కాలనీలు, ఇండ్లలోకి నీరు ప్రవేశిస్తున్నదని స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కూల్చివేతలు చేపడ్డారు.

## రేషన్ షాపు తనిఖీ చేసిన కలెక్టర్ క్రాంతి



**సంగారెడ్డి, జూన్ 6 :** సంగారెడ్డి పట్టణంలోని శాంతి నగర్‌లో 41 నంబర్ రేషన్ షాపును కలెక్టర్ వల్లూరి క్రాంతి శుక్రవారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు. వినియోగదారులకు మూడు నెలల సరుకులు ఒకేసారి ఇవ్వడంతో జనాలు పెద్ద సంఖ్యలో జనాలు పెద్ద సంఖ్యలో రేషన్ దుకాణం ముందు బారులుతీరారు. కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం చేయాలని, నెట్‌వర్క్‌లో జాప్యం జరిగితే ఆలస్యమైనా అందజేయాలని సూచించారు.ఇబ్బందులు రాకుండా ప్రతి ఒక్కరికీ రేషన్ సరుకులు పంపిణీ చేసి దుకాణదారులు ఆదర్శంగా నిలవాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ట్రిబుల్ ఐటీల్లో తొలి ప్రాదాన్యం : ఎంఈఓ గోపాల్‌రెడ్డి



**మోత్కూరు, జూన్ 06 :** ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మోత్కూరు మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ బడుల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, నైతిక విలువలతో కూడిన విద్యాబోధన జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో 70 శాతం ప్రభుత్వ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ కళాశాలల్లో మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అరవిందరాయుడు, అంజయ్య, రాంప్రసాద్, వెంకటయ్య, శ్రీనివాస్, లలితకుమారి, రవీందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, వెంకటాచారి, శ్రీనివాస్, రవికుమార్, లింగయ్య, జయశ్రీ, స్వప్న, వెంకటేశ్వర్లు, విమలమ్మ, అశోక్, పిడి వెంకటరమణ పాల్గొన్నారు.

## నీట్ పీజీ పరీక్ష వాయిదాకు సుప్రీంకోర్టు ఓకే

**ఢిల్లీ** నీట్ పీజీ పరీక్షను రెండు షిఫ్టుల్లో జరపడానికి పర్మీషన్ కోరుతూ ఎన్‌బీఈ ఇటీవలే సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఎన్‌బీఈఎంఎస్ అభ్యర్థనను తిరస్కరించింది. పరీక్షను రెండు షిఫ్టుల్లో నిర్వహించడానికి నిరాకరించింది. దానివల్ల కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొంది. అందుకే ఒకే షిఫ్ట్‌లో పరీక్షను ముగించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే పరీక్ష ఒకే షిఫ్టులో జరపడానికి మరింత సమయం కావాలని బోర్డు కోరింది. ఈ క్రమంలో ఈ నెల 15న జరగవలసిన నీట్-పీజీ, అనువైన తేదీగా ఆగస్టు 3ని నిర్ణయించిందని, ఈ తేదీన పరీక్షను నిర్వహించడానికి అనుమతి ఇవ్వాలని ఎన్‌బీఈ సుప్రీంకోర్టును కోరింది. రెండు షిఫ్టుల్లో కాకుండా సుప్రీంకోర్టు జారీచేసిన ఆదేశాలకు అనుగుణంగా జూన్ 15న నిర్వహించాల్సిన నీట్-పీజీ పరీక్షను వాయిదా వేసినట్లు ఎన్‌బీఈ తెలిపింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన కోర్టు ఆగస్టు 3వ తేదీన పరీక్ష జరపడానికి అవకాశం కల్పించింది. నీట్ పీజీ-2025 పరీక్ష ద్వారా ఎంఎస్ కోర్సులో 12,690, ఎండీ కోర్సులోని 24,360, పీజీ డిప్లొమా కోర్సులోని 922 సీట్లను భర్తీ చేయనున్నారు.

# ఖాళీ స్థలమా.. పన్ను కట్టాల్సిందే!

**వీఎల్‌టీ ట్యాక్స్‌పై జీహెచ్‌ఎంసీ స్పెషల్ డ్రైవ్**
**32వేల ప్లాట్ల నుంచి రూ. 110 కోట్ల రాబడికి ప్లాన్**
**ఖజానా నింపుకొనేందుకు మార్గాల అన్వేషణ**




**సిటీబ్యూరో, :** జీహెచ్‌ఎంసీ ఖజానా నింపుకొనేందుకు అష్టకష్టాలు పడుతోంది. ఇప్పటికే ఆస్తిపన్ను వసూళ్లలో బడాబాబులు, ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థల బకాయిలను పట్టించుకోని బల్దియా అధికారులు.. సామాన్య, మధ్య తరగతి ప్రజల నుంచి స్పెషల్ డ్రైవ్ చేపట్టి మరీ వసూళ్లను రాబట్టుకున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో భాగంగా ఇప్పటి వరకు దాదాపు రూ.960 కోట్ల మేర పైగా ఆదాయాన్ని సమకూర్చుకున్న అధికారులు.. ఈ ఏడాది చివరి నాటికల్లా రూ.3వేల కోట్ల వసూళ్ల రూపంలో రాబట్టుకోవాలని నిర్ణయించారు.ఇందులో భాగంగానే తాజాగా భవనం కట్టకుండా ఖాళీ ప్లాట్లపై వీఎల్‌టీ (వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్) వసూలు చేయాలని డిప్యూటీ కమిషనర్లకు కమిషనర్ టార్గెట్ విధించారు. సాధారణంగా భవనాలు నిర్మించుకున్నాక ఆస్తిపన్ను చెల్లించడం ప్రజలకు అలవాటు. భవనం కట్టకుండా ఖాళీ ప్లాట్‌గా ఎంతకాలం ఉన్నా దానికి పన్ను చెల్లించేందుకు చాలా మంది సముఖంగా ఉండరు.ఎలాంటి నిర్మాణం జరగకుండా ఖాళీ ప్లాట్ ఉన్నప్పటికీ జీహెచ్‌ఎంసీ చట్టంలోని సెక్షన్ 212(2) మేరకు వేకెంట్ ల్యాండ్ టాక్స్ (వీఎల్‌టీ) చెల్లించాలి. భూమి ధర మార్కెట్ రేట్‌లో 0.05 శాతం వీఎల్‌టీగా చెల్లించాలి. దాదాపు రెండేండ్ల కిందట రిజిస్ట్రేషన్ల మేరకు వీఎల్‌టీ చెల్లించాల్సిన ప్లాట్లు 32వేల వరకు ఉన్నట్లు అధికారుల అంచనా. వీటి నుంచి దాదాపు రూ. 110 కోట్ల ఆదాయం సమకూరుతుందని నిర్ణయించి డ్రైవ్ చేపడుతున్నారు.పన్ను చెల్లిస్తే పీటీఐఎన్ జనరేట్..సాధారణంగా ఇండ్లు, అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లకు పీటీఐఎన్ పొందాలంటే నిర్మాణం పూర్తయ్యాక జీహెచ్‌ఎంసీకి దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ దరఖాస్తుదారు ఇంటిని సందర్శించి ప్రాంతం, నిర్మాణం ఆధారంగా ఆస్తిపన్ను మదింపు చేస్తారు. దీంతో పీటీఐఎన్ జనరేట్ అవుతుంది. అనంతరం పన్ను చెల్లించి రసీదు పొందవచ్చు. పీటీఐఎన్ నంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేస్తారు. అలాగే, ఖాళీ ప్లాట్లకు వీఎల్‌టీ చెల్లించాల్సి ఉంటుంది. దీనికోసం కూడా స్థానిక జిహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి.అనంతరం ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ ప్లాటును తనిఖీచేసి అక్కడి మార్కెట్ ధర ఆధారంగా 0.5శాతం పన్ను విధిస్తారు. పన్ను చెల్లిస్తే పీటీఐఎన్ జనరేట్ చేసి వీఎల్‌టీ రసీదు జారీ చేస్తారు. కాగా, ఇంటి అనుమతులకు వెళ్లే సందర్భంలో మాత్రమే వీఎల్‌టీ చెల్లిస్తున్నారు. మొత్తంగా అసెస్ కానీ ఖాళీ ప్లాట్లను కూడా క్షేత్రస్థాయిలో గుర్తించి వాటిని ట్యాక్స్ జాబితాలోకి తీసుకువచ్చేందుకు సిద్ధమయ్యారు.

# కాల్చి రమ్మంటే.. అమ్ముకుంటున్నారు

**ఆబ్కారీశాఖలో రాజ్యమేలుతున్న మత్తు మాఫియా**
**ఆయా కేసుల్లో పట్టుబడిన డ్రగ్స్, గంజాయి పక్కదారి**
**షాద్‌నగర్ ఘటనతో బట్టబయలు**



**షాద్‌నగర్ :** ఆబ్కారీ శాఖలో మత్తు మాఫియా రాజ్యమేలుతోంది. ఆయా కేసుల్లో పట్టుబడిన డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాలు దహన వాటికల నుంచి పక్కదారి పడుతున్నాయి. డ్రగ్స్, గంజాయి తదితర మాదక ద్రవ్యాల విక్రయాలు, వినియోగాన్ని అరికట్టాల్సిన ఆబ్కారీ శాఖలోని కొందరు సిబ్బందే, కంచె చేనును మేసిన చందంగా ధ్వంసం చేయాల్సిన మత్తు పదార్థాలను మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఇప్పటికే కొందరు అధికారులు, సిబ్బంది మత్తు మాఫియాలతో అంటకాగుతున్నారంటూ వస్తున్న ఆరోపణలకు, తాజాగా గంజాయి విక్రయం కేసులో తాండూరు ఎక్సైజ్ కానిస్టేబుల్ పట్టుపడడం మరింత ఆజ్యం పోస్తోంది.పర్యవేక్షణ లోపమా.. వ్యాపారమా..తాండూరు ఎక్సైజ్ కానిస్టేబుల్ గులాం సుల్తాన్ అహ్మద్ ఆబ్కారీ శాఖలోని కొందరు అధికారులకు నమ్మిన బంటు. డ్రగ్స్, గంజాయి కేసులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాడనే ప్రచారం ఉంది. అయితే అధికారుల నమ్మకాన్ని, నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకున్న సుల్తాన్ అహ్మద్ గత కొంత కాలంగా పట్టుబడిన గంజాయిని తిరిగి విక్రయించడం మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఈనెల 4న షాద్‌నగర్ పోలీసుల తనిఖీల్లో సుల్తాన్ అహ్మద్ బంధువు అంజద్ పట్టుబడటంతో ఈ ఘటన బట్టబయలైంది. అయితే నిందితుడు గంజాయి మాత్రమే విక్రయిస్తున్నాడా లేక కొకైన్ వంటి ఖరీదైన డ్రగ్స్ కూడా విక్రయిస్తున్నాడా అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. దీనిపై ఎక్సైజ్ అధికారులు పెదవి విప్పకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది.మార్కెట్లోకి ఎంత.. దహనవాటికల్లోకి ఎంత?డ్రగ్స్ నిర్మూలన కోసం ఆబ్కారీ శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్‌టీఎఫ్, డీటీఎఫ్ వంటి పలు రకాల ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. ప్రతి రోజు సంబంధిత అధికారులు ఏదో ఒక చోట డ్రగ్స్ లేదా గంజాయి కేసులు పట్టుకోవడం, నిందితులను అరెస్టు చేసి, మత్తు పదార్థాలను సీజ్ చేయడం చూస్తున్నాం. కానీ అదే సమయంలో పట్టుబడిన మత్తు పదార్థాలు కేసు దర్యాప్తు తరువాత దహన వాటికలకు వెళ్తున్నాయా లేక తిరిగి మార్కెట్లోకి వేళ్తున్నాయా అనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. నిబంధనల ప్రకారం పట్టుబడిన గంజాయి, డ్రగ్స్‌ను కేసుల దర్యాప్తు ముగిసిన తరువాత ప్రభుత్వ గుర్తింపు పొందిన రసాయన దహన వాటికల్లో ఉన్నతాధికారుల అనుమతి, ఆదేశాల మేరకు దహనం చేస్తారు.ఈ ప్రక్రియ మొత్తం సీనియర్ అధికారుల పర్యవేక్షణలో జరగాలి. మత్తు పదార్థాలను దహన వాటికలకు తరలించే ముందు, తరలించిన తరువాత తూకం సరిగ్గా ఉందా లేదా పరిశీలిస్తారు. కానీ తాజా ఘటనలో పట్టుబడిన గంజాయి, గడిచిన మార్చి నెలలోనే దహనం చేసినట్లు రికార్డులో నమోదై ఉంది. అంటే దహనం చేయాల్సిన గంజాయి దహన వాటిక వరకు చేరుకున్న తరువాత అక్కడి నుంచి తప్పించారా లేక మార్గ మధ్యలోనే కొంత గంజాయిని దొంగిలించారా అనేది ప్రశ్నార్థకం. ఆరోపణలు ఉన్న అధికారులను అందలం ఎక్కించడంతోనే మత్తు మాఫియాలతో సంబంధాలున్నట్లు గతంలోనూ కొందరు అధికారులపై ఆరోపణలు వచ్చినా వారినే అందలం ఎక్కిస్తుండడంతోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నట్లు సొంత శాఖలోనే వినిపిస్తున్నాయి. గతంలో ధూల్‌పేట కేంద్రంగా పనిచేసిన ఒక అధికారి నలుగురు కానిస్టేబుళ్లతో కలిసి గుడంబా, మత్తు మాఫియాలతో అంటకాగినట్లు అప్పట్లో ఆరోపణలు గుప్పుమన్న విషయం తెలిసిందే.సదరు అధికారి ఆ కానిస్టేబుళ్ల సహకారంతో పెద్ద ఎత్తున కేసులు పట్టుకుంటూ నిందితుల పట్ల సింహంలా అధికారుల మన్ననలు పొందుతూనే మరోపక్క కనిపించని సింహంలా గుట్టుచప్పుడు కాకుండా మత్తు మాఫియా నుంచి అందినంత దండుకుంటూ పరోక్షంగా గుడంబా, మత్తు వ్యాపారాలకు సహకరించినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో కొంత కాలం సదరు అధికారిని పక్కన పెట్టినా, మళ్లీ తన పలుకుబడితో సదరు అధికారి కీలక బాధ్యతలు పోషిస్తున్నట్లు సొంత శాఖలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

# సికింద్రాబాద్ పాస్‌పోర్ట్ కార్యాలయం చుట్టూ అక్రమ పార్కింగ్



**బేగంపేట్, :** సికింద్రాబాద్ పాస్‌పోర్ట్ కార్యాలయం చుట్టూ అక్రమ పార్కింగ్‌కు అడ్డాగా మారింది. రోజు వందలాది వాహనాలు పాస్‌పోర్ట్ కార్యాలయం చుట్టు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతంలో స్థానికులు రాకపోకలు సాగించలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు మహంకాళి ట్రాఫిక్ పోలీసులు పాస్‌పోర్ట్ కార్యాలయం చుట్టు వాహనాలు పార్కింగ్ చేయకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. నో పార్కింగ్ బోర్డు ఏర్పాటు చేశారుప్రస్తుతం పరిస్థితి ఇలా ఉంది..పాస్‌పోర్ట్ కార్యాలయం కుడి వైపు బస్తీ ఉంది. ఈ బస్తీ వాసులంతా కుడి వైపు ఉన్న రోడ్డు గుండానే ఇండ్లకు వెళ్లాలి బయటకు రావాల్సి ఉంటుంది. పాస్‌పోర్టు కార్యాలయం వెనక భాగంలో ఉన్న రోడ్డు గుండా మోండా మార్కెట్, ఇటు క్లాక్ టవర్ వైపు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రెండు రోడ్లకు వెళ్లాలంటే పాస్‌పోర్ట్ కుడి వైపు ఉన్న రోడ్డును ఇక్కడి స్థానికులు, వాహనదారులు ఆశ్రయించాల్సి ఉంటుంది. పాస్‌పోర్ట్ కార్యాలయానికి వచ్చిన వారంతా ఈ రోడ్డుకు ఇరువైపుల వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. దీంతో అక్కడ ట్రాఫిక్ జామ్‌లతో పాటు వాహనాలు బయటకు రాలేని పరిస్థితి నెలకొంటుంది. దీంతో పాటు అక్కడ రోడ్లపై ఆవులు తిష్ట వేస్తుంటాయి. మరి ఇదంతా ట్రాఫిక్ పోలీసులకు తెలియదా అంటే వారు అక్కడే ఉంటారు. కానీ ఏమీ పట్టించుకోరని బస్తీ వాసులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సార్ మా బస్తీ వాసులు ఎలా బయటకు రావాలి అంటే వారిదగ్గర సమాధానం ఉండదు. ఇదే రోడ్డులో స్థానికుల ఇంటి ముందు వారి వాహనాలను పార్కింగ్ చేస్తే వారికి రోజు వచ్చి చలానాలు వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరి రోడ్డుకు ఇరువైపుల వాహనాలను పార్కింగ్ ఎలా చేస్తున్నారు సార్ అంటే అవన్ని మమ్మల్ని మీరు అడగవద్దు అంటూ దబాయిస్తున్నారని అక్కడి స్థానికులు వాపోతున్నారు. సంబధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి ఇక్కడ పాస్‌పోర్ట్ కార్యాలయం కుడి బాగంలో ఉన్న రోడ్డులో వాహనాల పార్కింగ్ను నిరోధించాలని బస్తీ వాసులు కోరుతున్నారు.

# పెద్దమ్మ ఆశీస్సులతో అన్నింటా శుభం జరగాలి : మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు



**చిన్నకోడూర్:** పెద్దమ్మ ఆశీస్సులతో అన్నింటా శుభం జరగాలని మాజీమంత్రి ,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు . చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. పెద్దకోడూరులోని మెట్టు బండల వద్ద పెట్రోల్ పంపును ప్రారంభించారు. గోనేపల్లిలో పోలేరమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేటనియోజకవర్గంలో ముదిరాజ్‌లకు రూ. 5 కోట్లతో రాష్ట్రంలోనే ఆదర్శంగా ముదిరాజ్ భవనం నిర్మించామని చెప్పారు. ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో పెద్దమ్మ దేవాలయం నిర్మించామని, అన్ని దేవాలయాలకు తన సహకారం అందించానని గుర్తుచేశారు. పెద్దమ్మ ఆశీస్సులతో అన్నింటా శుభం జరగాలని మాజీమంత్రి ,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు . గత ప్రభుత్వం హయాంలో మత్స్య కారులకు ఆర్థికంగా భరోసానిచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ, మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కామిని శ్రీనివాస్, ఉమ్మడి మెదక్ జిల్లా గొర్ల పెంపకం దారుల మాజీ అధ్యక్షుడు శ్రీహరి యాదవ్, గంగాపూర్ సొసైటీ చైర్మన్ కనకరాజు, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేడికాయల వెంకటేశం, జంగిటి శ్రీనివాస్, ఇట్టబోయిన శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, బట్టు లింగం, ఎల్లా గౌడ్, కొండం రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ముదిరాజ్ సంఘం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కర్ణాటక సీఎంకు బాంబు బెదిరింపులు.. ఆత్మాహుతి దాడికి ప్లాన్



**కర్ణాటక :** దేశంలో బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. తాజాగా కర్ణాటక ముఖ్యమంత్రి నివాసానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. సీఎం కార్యాలయంతో పాటు బెంగళూరులోని కోరమంగళలో గల రీజనల్ పాస్‌పోర్ట్ కార్యాలయానికి కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. సీఎం నివాసం, పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకొని ఆత్మాహుతి బాంబర్లు దాడి చేస్తారని హెచ్చరించారు.శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో ఈమెయిల్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చాయి. మధ్యాహ్నం 3:15 గంటల ప్రాంతంలో దాడికి ప్రణాళిక వేసినట్లు అందులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. బెదిరింపు మెయిల్‌పై అప్రమత్తమైన పోలీసులు అలర్ట్ అయ్యారు. రెండు ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి చేపట్టారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 6 :** ఈ 2025-26 విద్యాసంవత్సరానికి గానూ గిరిజన విద్యార్థిని విద్యార్థులకు బెస్ట్ అవైలెబుల్ పాఠశాలల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మెదక్ జిల్లా గిరిజనాభివృద్ధి అధికారిణి నీలిమ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలెబుల్ పాఠశాలల్లో జిల్లాలో మొత్తం 49 సీట్లు ఖాళీలు ఉండగా.. అందులో 3వ తరగతిలో 25 సీట్లు, 5వ తరగతిలో 12 సీట్లు, 8వ తరగతిలో 12 సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు.మెదక్ జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీవిద్యార్థులు ఈ నెల 17వ తేదిలోగా దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంలో అందజేయాలని సూచించారు. బాలికలకు 33 శాతం సీట్లు రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయించబడుతుందని తెలిపారు. 20వ తేది ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో లాటరీ పద్దతిన విద్యార్థుల ఎంపిక నిర్వహించబడుతుందని అన్నారు. పూర్తి వివరాలకు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంలో సూచించారు.

# రెవెన్యు సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : తాసీల్దార్ జ్యోతి



**మోత్కూరు, జూన్ 06 :** గ్రామాల్లోని రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మోత్కూరు మండల తాసీల్దార్ పి జ్యోతి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. రైతులు తమ భూమి సమస్యలపై రెవెన్యూ సదస్సుల్లో ఇచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ ఎం.ఉపేందర్, జె.సుమన్, డి.శ్రీనివాస్, కృష్ణ, ఇంద్రకుమార్, ఖాజా ఫరుద్దీన్ పాల్గొన్నారు.

# చిన్నారిని ఎత్తుకెళ్లి రేప్ చేసిన నిందితుడు.. ఎన్‌కౌంటర్‌లో మృతి



**లక్నో:** పసి బాలికను ఒక వ్యక్తి కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 24 గంటల్లోనే నిందితుడు ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ సంఘటన జరిగింది. అలంబాగ్ ప్రాంతంలోని చందానగర్ మెట్రో స్టేషన్ సమీపంలో నివసించే కుటుంబానికి చెందిన రెండున్నర ఏళ్ల బాలిక గురువారం ఉదయం అదృశ్యమైంది. వెతికిన తల్లిదండ్రులు మెట్రో వంతెన కింద అపస్మారక స్థితిలో ఉన్న చిన్నారిని గమనించారు. ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా లైంగిక దాడి జరిగినట్లు నిర్ధారణ అయ్యింది.కాగా, బాలిక తల్లిదండ్రులు అలంబాగ్ పోలీస్ స్టేషన్‌లో పోలీసు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఆ ప్రాతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. నిందితుడిని దీపక్ వర్మగా పోలీసులు గుర్తించారు. అతడి స్కూటర్ నంబర్ ఆధారంగా వివరాలు తెలుసుకున్నారు. నిందితుడి అరెస్టు కోసం లక్ష రివార్డు కూడా ప్రకటించారు.మరోవైపు శుక్రవారం తెల్లవారుజామున కంటోన్మెంట్‌లోని దేవి ఖేడా ప్రాంతంలో నిందితుడు దీపక్ వర్మ ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో వారు అక్కడకు చేరుకున్నారు. లొంగిపోవాలని ఆదేశించగా అతడు కాల్పులు జరిపినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఎదురు కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన నిందితుడ్ని ఆసుపత్రికి తరలించగా అక్కడ చనిపోయినట్లు చెప్పారు. నేరాలకు పాల్పడే దీపక్ వర్మపై పలు పోలీస్ స్టేషన్లలో క్రిమినల్ కేసులు నమోదయ్యాయని వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి : లక్ష్మీసురేందర్

**పెద్దవూర, జూన్ 06 :** పెద్దవూర మండలంలోని వెల్మగూడెం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షుడు భాషిపాక లక్ష్మీసురేందర్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పెద్దవూర మండలంలోని వెల్మగూడెం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అనువర్తిత గణితంలో తిరుపతికి పీహెచ్ డీ



**పటాన్ చెరు :**హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి జి.తిరుపతి డాక్టరేట్ కు అర్హత సాధించారు. స్ట్రెచింగ్ షీట్ మీద న్యూటోనియన్ కాని ద్రవాలలో వేడి, ద్రవ్యరాశి బదిలీ యొక్క సరిహద్దు పొర ప్రవాహం యొక్క సంఖ్యా అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. గోవర్ధన్ శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ తిరుపతి చేసిన డాక్టోరల్ పరిశోధన ద్రవ డైనమిక్స్, గణిత నమూనా రంగంలో గణనీయమైన సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. ఇంజనీరింగ్, పారిశ్రామిక ప్రక్రియలలో సంభావ్య అనువర్తనాలతో, న్యూటోనియన్ కాని ద్రవాల సంక్లిష్ట ప్రవర్తనపై ఆయన పరిశోధన విలువైన అంతర్దృష్టులను అందిస్తోందన్నారు. ఈ పరిశోధనలో భాగంగా, డాక్టర్ తిరుపతి నాలుగు పరిశోధనా పత్రాలను స్కోపస్ ఇండెక్స్ జర్నల్ లో ప్రచురించినట్టు తెలియజేశారు. డాక్టర్ తిరుపతి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు పేర్కొన్నారు. డాక్టర్ తిరుపతి తన పరిశోధనలు, శాస్త్రీయ సమాజానికి భవిష్యత్తులో అందించే సహకారాలలో విజయం సాధించాలని వారు అభిలషించినట్టు తెలిపారు.ద

# దేవాలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక శోభ

**- ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకోవాలి**
**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్**
**- హుస్నాబాద్ నియోజకవర్గంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నీలం...**



**పటాన్ చెరు :**దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, ఆలయ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ... ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి ఆలయాన్ని నిర్మించుకోవడం సంతోషకరమన్నారు. ఆ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించానన్నారు. ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. దేవాలయాల నిర్మాణంతో భక్తిభావం అలవడడంతో పాటు మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జి.రాజయ్య, కుమార్, రవీందర్, రమేష్, సురేందర్, రాజయ్య, మల్లేష్, మహేష్, రంజిత్, మహేష్, శ్రీనివాస్, రవి, శేఖర్, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయశాంతికి హెూం శాఖ మంత్రి ఇవ్వాలి

**- హెూం శాఖకే వన్నెతేస్తది**
**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.రాంగోపాల్**



**పటాన్ చెరు :**కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకురాలు, ఎమ్మెల్సీ విజయశాంతికి హెూం శాఖ మంత్రిగా నియమించాలని పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.రాంగోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం పైన అన్ని విధాలుగా అవగాహన ఉన్న ఫైర్ బ్రాండ్ ఎమ్మెల్సీ విజయశాంతికి హెూంశాఖ మంత్రిగా కేటాయిస్తే ప్రజలకు ఎంతగానో సేవ చేస్తారని అన్నారు. హెూం శాఖను కేటాయిస్తే శాఖకే వన్నె తెస్తుందన్నారు. గతంలో మెదక్ ఎంపీగా పని చేసిన అనుభవం ఉంది కనుక, హెూం మంత్రిగా విజయశాంతి అన్ని విధాలుగా రానిస్తుందని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలనతో తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. అలాగే సీనియర్ మంత్రి దామోదర రాజనర్సింహ, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ లు కాంగ్రెస్ శ్రేణులకు అన్ని విధాలుగా అండదండలుగా ఉంటు, వారికి తోడ్పాటును అందిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆలోచన చేసి విజయశాంతికి హెూం శాఖ కేటాయించాలని రాంగోపాల్ విజ్ఞప్తి చేశారు.

# ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షలు విరాళం అందించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**రామచంద్రాపురం :**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అనునిత్యం తన దైవభక్తిని చాటుకుంటున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ నూతన దేవాలయం నిర్మాణం జరిగిన విరాళాలు అందిస్తూ ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. తాజాగా పటాన్ చెరు నియోజకవర్గం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయనగర్ కాలనీలో గల సీతారామ దాసంజేనేయ స్వామి దేవాలయంలో శ్రీ భవానీ కోటి పార్థవ పంచ ముఖ లింగేశ్వర స్వామి ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఆలయ అభివృద్ధికి ఐదు లక్షల రూపాయల విరాళం అందించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన తోగుట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారిని కలిసి ఆశీర్వాచనాలు తీసుకున్నారు. రాబోయే రోజుల్లోనూ ఆలయ అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, రాజు, రాజేష్, భక్తులు పాల్గొన్నారు.

# సురక్షిత, నాణ్యమైన ఆహారమే ఆరోగ్యానికి పునాది

**(07 జూన్ "ప్రపంచ సురక్షిత ఆహార దినోత్సవం" సందర్భంగా)**

సురక్షిత ఆహారానికి కేంద్ర బిందువు వైజ్ఞానికశాస్త్రమే. సైన్స్ ద్వారానే కలుషిత ఆహారాన్ని గుర్తించడంతో పాటు దానికి సంబంధించిన వ్యాధులను నివారించడం జరుగుతోంది. ప్రమాదకర బ్యాక్టీరియా, వైరస్, పరాన్నజీవులు, విష రసాయనాలతో కలుషితమైన లేదా అసురక్షితమైన ఆహారం తినడం వల్ల ప్రతి ఏట 600 మిలియన్ల ప్రజలు దాదాపు 200 రకాల రోగాల బారిన పడడం కొనసాగుతున్నది. సురక్షిత ఆహారం ప్రాణాలను కాపాడుతుంది, జబ్బులను నివారిస్తుంది. అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లో తీవ్ర ఆహార కొరత వేధిస్తున్న వేళ, కలుషిత ఆహారం ఆ పేదల పాలిట శాపంగా మారుతున్నది. సురక్షిత ఆహారం అందించడం వల్ల ప్రతి ఏట 4.2 లక్షల మందిని, అందులో 40 శాతం వరకు పిల్లల నిండు ప్రాణాలను కాపాడవచ్చుని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

**సురక్షిత ఆహారానికి వైజ్ఞానికశాస్త్రమే పునాది :**

సురక్షిత,కాలుష్య రహిత ఆహార పదార్థాల ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస – ప్రపంచ ఆరోగ్య సంస్థ – ఆహార వ్యవసాయ సంస్థలు సంయుక్తంగా ప్రతి ఏట 07 జూన్ రోజున "ప్రపంచ సురక్షిత ఆహార దినోత్సవం (వరల్డ్ ఫుడ్ సేఫ్టీ డే)" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ సురక్షిత ఆహార దినం ఇతివృత్తంగా "సురక్షిత ఆహారం – సైన్స్‌తోనే భద్రత (ఫుడ్ సేఫ్టీ – సైన్స్ ఇన్ ఆక్షన్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.కలుషిత ఆహార సమస్యల పట్ల ప్రజల్లో అవగాహన, అసురక్షిత ఆహారం ద్వారా అనారోగ్యాలు, ఆహార భద్రత పట్ల పలు సంస్థల ఏకీకరణ, కలుషిత ఆహార మూలాలను తెలుసుకొని నిరోధించడం,సురక్షిత ఆహారానికి మార్గాలను వివరించడం లాంటి కార్యక్రమాలను ఈ వేదికగా వివరించడం జరుగుతుంది. కలుషిత ఆహారాన్ని గుర్తించి నివారించడం, కలుషిత ఆహార కారణ రోగాలను నియంత్రించడంతో మానవ ఆరోగ్యం సంరక్షించబడుతుంది.ఆహార పదార్థాలు కలుషితం కావడానికి మూలాలుగా వ్యవసాయ క్షేత్రాలు, మార్కెటింగ్ మారాలు, పర్యాటకం, ఆహార రవాణా, నిల్వ చేయడం, పంపిణీ, వంట పద్దతులు,శుభ్రత పాటించకపోవడం,అపరిశుభ్ర నీటి వినియోగం, సరిగ్గా ఉడికించకపోవడం, తినే సమయాల్లో చేతులను శుభ్రంచేసుకోకపోవడం లాంటి ప్రధాన అంశాలు గుర్తించబడ్డాయి.

**కలుషితమైనది అసలు ఆహారమే కాదు :**

సురక్షిత ఆహారం కుటుంబ ఆరోగ్యానికి మూలం. అసురక్షితమైనది ఆహారమే కాదని, అది ఒక విషంతో సమానమని తెలుసుకోవాలి. అసురక్షిత ఆహారం రోగాలను, పేదరికాన్ని పెంచి పోషిస్తున్నది. ముఖ్యంగా యుద్ధాలు, సంక్షోభ ప్రదేశాల్లో అన్ని వయస్సుల అభాగ్యులు/వలసదారులు అసురక్షిత ఆహార విషవలయంలో చిక్కి విలవిల్లాడుతున్నారు.ఈ గంభీరమైన సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వాలు, ఆహారాన్ని పండించే రైతులు, వ్యాపారులు, విద్యావంతులు, విద్యాలయ యువత, వినియోగదారులు, పంపిణీదారులు ఏకమై పోషకాహార నాణ్యతను కాపాడడానికి తగు చర్యలు తీసుకోవాలి. సురక్షిత, పోషక, చవకైన, నమ్మకమైన ఆహారాన్ని పొందడం ప్రతి పౌరుని కనీస మానవ హక్కు అని గుర్తుంచుకోవాలి. సురక్షిత నాణ్యమైన పోషకాహారానికి మూల సూత్రాలుగా శుభ్రత, సరిగ్గా వండడం, సురక్షిత నీటి వినియోగం, ఆహార పదార్థాల శుద్ధి, సరైన ఉష్ణోగ్రతల్లో నిల్వ ఉంచడం లాంటివి పేర్కొనబడ్డాయి. వైజ్ఞానిక శాస్త్రంలోని మైక్రోబయాలజీ, ఫుడ్ టెక్నాలజీ, వాతావరణ వైజ్ఞానిక శాస్త్రం, సామాజిక వైజ్ఞానిక శాస్త్రం, సామాజిక శాస్త్రాల సమన్వయంతో ఆహార నాణ్యత,పోషక విలువలను కాపాడడానికి కృషి జరగాలి. ప్రతి ఒక్కరు తమ దినచర్యలో సురక్షిత ఆహారానికి తగు ప్రాధాన్యం ఇవ్వడం, చిన్న చిన్న చర్యలతో పెద్ద పెద్ద రోగాలకు అడ్డుకట్ట వేయడం జరగాలి. మన ఆరోగ్యం, మనం తీసుకునే ఆహార నాణ్యత పైననే ప్రధానంగా ఆధారపడి ఉంటుందని తెలుసుకోవాలి. మన ఆరోగ్యం, మన చేతుల్లోనే, చేతల్లోనే ఉంటుంది. ఎంత తింటున్నామన్నది ముఖ్యం కాదని, ఏం తింటున్నామన్నదే ప్రధానమని తెలుసుకుందాం. తినే రెండు ముద్దలు సుచిగా, రుచిగా, శుభ్రంగా, సురక్షితంగా ఉండే విధంగా జాగ్రత్త పడదాం. ఆహారాన్ని విషతుల్యం చేయకుండా వివిధ దశల్లో తగిన చర్యలు తీసుకుందాం. "మన సురక్షిత ఆహారమే మన సంపూర్ణ ఆరోగ్యం" అంటూ నినదిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# జర్నలిస్టుల పిల్లలకి ఫీజు మినహాయించాలి

**- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు**
**- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీరామ్ మొండయ్యకు వినతి**



**కరీంనగర్:**కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు మినహాయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీరామ్ మొండయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ... జర్నలిస్టులు సరైన వేతనాలు లేక కనీస ఉద్యోగ భద్రత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అనేక మంది జర్నలిస్టులు విద్యార్థుల ఫీజులు చెల్లించలేని పరిస్థితులలో ఉన్నారన్నారు. జిల్లాలో అనేకమంది విలేకరులు జర్నలిజంలో నిబద్ధతతో పని చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో గుర్తింపు పొందిన జర్నలిస్టు పిల్లలకు జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యా ఫీజు మినహాయింపు కల్పించాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించే విధంగా ఆదేశాలు జారీ చేసి జర్నలిస్టులకు అండగా నిలవాలని డిఈవో కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయం పై డిఈవో సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, కొమ్ము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శంకర్, జర్నలిస్ట్ నాయకులు గౌతమ్, జి నరేష్, సుదర్శన్ రెడ్డి, ఆర్ శంకర్ రెడ్డి, జి కిరణ్, దీక్షిత్, తిరుపతి, ఎం సతీష్, ఏ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# 11 ఏళ్ల మోదీ పాలనలో దేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు...

**వరల్డ్ నెంబర్ 1 లీడర్ ప్రధాని మోదీ....**
**వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా , చారిత్రక , సాహసోపేత నిర్ణయాలతో 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ పాలన....**
**11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం... సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలను విజయవంతం చేయాలి...**



**కరీంనగర్:**11 ఏళ్ల ప్రధాని మోడీ పాలనలో దేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, గ్లోబల్, వరల్డ్ మోస్ట్ పాపులర్ నంబర్ వన్ లీడర్ స్థానంలో ప్రధాని మోదీ ఉన్నారని, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా, చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో 2014 నుండి మోడీ ప్రభుత్వ పాలన విజయవంతంగా కొనసాగుతుందని బిజెపి నాయకులు, తిమ్మాపూర్ మండలం ఇన్చార్జి గుజ్జ శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆదేశానుసారం ,రాష్ట్ర పార్టీ సూచన మేరకు, 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం - సంకల్ప సాకారం పేరిట తిమ్మాపూర్ మండలంలో చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాల కోసం శుక్రవారం రోజున మహాత్మా నగర్ లోని శ్రీ తపాలా లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కళ్యాణ మండప ప్రాంగణంలో స్థానిక నాయకులు కార్యకర్తలతో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గుజ్జ సతీష్, అధ్యక్షత వహించిన బొంతల కళ్యాణ్ చంద్ర లు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన , నాయకత్వంలో భారతదేశ దిశా దశ మారిం దన్నారు. ఆత్మనిర్భార్ భారత్ , మేకిన్ ఇండియాతో దేశం తిరుగు లేని శక్తిగా అవతరించిందని పేర్కొన్నారు.మోడీ ప్రభుత్వం తీసు కున్న సంచలన, చారిత్రక నిర్ణయాలు దేశాన్ని ప్రగతి పతం లోకి తీసుకువెళ్లాయన్నారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిం దన్నారు. ఉగ్రవాదుల స్థావరాలను మట్టు పెట్టి ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు వెన్నులో వణుకు పుట్టించి దాయాది దేశంపై సాధించిన చారిత్రక విజయంతో దేశ కీర్తి , ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే 11 ఏళ్ల మోదీ విజయవంత పాలన ప్రస్థానంపై జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ... సంకల్ప సాకారం పేరిట పలు కార్యక్రమాలను , ప్రోగ్రాంలను చేపట్టాలని జాతీయ రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆ ప్రోగ్రాంలన్నీ బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ప్రధానంగా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 15 రోజులపాటు తమ తమ ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ముఖ్యంగా అమ్మ పేరిట ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు . అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను చేపట్టాలని , పార్టీ సూచన పత్రంలో అన్ని కార్యక్రమాలను విజయవంతం చేపట్టాలని సందర్భంగా పిలుపునిచ్చారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ , ప్రధాని మోదీకి అభినందనలు తెలియజేస్తూ , ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు, ప్రధాని మోదీ కి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించారు. సమావేశానంతరం అనంతరం శ్రీ తపాలా లక్ష్మి నరసింహస్వామి దేవాలయ కళ్యాణమండప ప్రాంగణం వద్ద బిజెపి శ్రేణులు పలు మొక్కలు నాటారు.

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు**
**- ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ**



**కరీంనగర్:**జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని,దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా..జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదన్నారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ... మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఒరిగిందేమి లేదన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కరీంనగర్, హుజురాబాద్ లో ఇచ్చిన ఇళ్ళ స్థలాల సమస్యలను పరిష్కరించి లబ్దిదారులకు అనుమతి పత్రాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, కొమ్ము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శంకర్, జర్నలిస్ట్ నాయకులు గౌతమ్, జి నరేష్, సుదర్శన్ రెడ్డి, ఆర్ శంకర్ రెడ్డి, జి కిరణ్, దీక్షిత్, తిరుపతి, ఎం సతీష్, ఏ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరు నియోజకవర్గ రైతులకు అందని రైతు భరోసా

**- గుమ్మడిదల మండలం మినహా మిగిలిన నాలుగు మండలాలకు మంజూరు కాని వైనం**
**- సమస్యను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల దృష్టికి...**
**- తీసుకెళ్లిన ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి**
**- త్వరలోనే నిధుల విడుదలకు హామీ ఇచ్చిన మంత్రి**
**- 22 వేల మంది అన్నదాతల ఖాతాల్లో జమ కానున్న రూ.15.11 కోట్లు**

**రామచంద్రాపురం :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మండలంలోని గ్రామాలకు మినహా మిగిలిన పటాన్ చెరు,రామచంద్రాపురం,అమీన్ పూర్, జిన్నారం మండలాల్లోని 48 గ్రామాలకు 2024-2025 సంవత్సరానికి సంబంధించిన రైతు భరోసా విడుదల కాలేదు. గుమ్మడిదల మండలంలోని 6,432 మంది అన్నదాతలకు యాసంగి సీజన్‌కు సంబంధించి ఎకరానికి ఆరు వేల చొప్పున రూ. 3.78 కోట్ల రైతు భరోసా మొత్తం వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయింది. మిగిలిన నాలుగు మండలాల్లోని 22,103 మంది రైతులకు రూ.15.11 కోట్ల మేర రైతు భరోసా నిధులు రావాల్సి ఉంది. యాసంగి సీజన్ ముగిసి, వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్నా ఆ రైతులకు ఇప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల కాలేదు. దాంతో రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి వినతిపత్రం అందజేశారు. దాంతో మంత్రి తుమ్మల స్పందిస్తూ.. రైతులకు రావాల్సిన రైతు భరోసా మొత్తాన్ని త్వరలోనే విడుదల చేసి, సంబంధిత రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఎమ్మెల్సీ అంజిరెడ్డికి హామీ ఇచ్చారు. నిధుల



విడుదలకు హామీ ఇచ్చిన మంత్రికి రైతుల తరపున ఎమ్మెల్సీ అంజిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# దేవాలయాల అభివృద్ధికి కృషి

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- పటేల్ గూడలో ఘనంగా వన మహోత్సవం**



**అమీన్ పూర్** :నూతన దేవాలయాల నిర్మాణాలకు, అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ గ్రామంలో మాజీ ఎంపీపీ దేవానంద్ సొంత నిధులతో నిర్మించిన శ్రీశ్రీశ్రీ దుర్గామాత దేవాలయం స్వాగత తోరణాన్ని శుక్రవారం ఆయన ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని అన్నారు.వనమోత్సవంలో ఎమ్మెల్యే జీఎంఆర్...భవిష్యత్తులో మానవ మనుగడ కొనసాగాలంటే ప్రకృతిని సంరక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే జీఎంఆర్ అన్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పటేల్ గూడ గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**సాకే రామాంజనేయులు**



**అనంతపురం ప్రతినిధి:06:** నార్పల మండలంలోని సిద్ధరాచర్ల గ్రామపంచాయతీ రైతు సేవ కేంద్రం నందు ప్రభుత్వం సబ్సిడీతో ఇచ్చే వేరుసెనగ విత్తన కాయలను సర్పంచ్ సాకే రామాంజనేయులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వము ఇచ్చే సబ్సిడీని విత్తన కాయలను రైతులు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడి సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ జయలక్ష్మి ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహేష్ నాయుడు వార్డు మెంబర్ ఉమాపతి రైతులు కృష్ణయ్య వెంకటేష్ శంకర లాలెప్ప దామోదర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అడ్డతీగల దుకాణాలు తొలగింపు ఆపాలని వినతి



**అడ్డతీగల ప్రతినిధి:07:**అడ్డతీగలలో రోడ్డు ఇరువైపులా ఉన్న దుకాణాలను తొలగించాలంటూ అధికారులు ఇటీవల నోటీసులు ఇచ్చారు. ఎమ్మెల్యే శిరీష దీవిని దుకాణదారులు నేడు కలిసి తొలగింపు ఆపాలని వినతి అందించారు. ఈ దుకాణాలతో జీవనం సాగిస్తున్నామని అధికారులు ఇటువంటి చర్యలు తీసుకుంటే రోడ్డున పడతామని వారు ఆవేదన చెందారు. న్యాయం చేస్తారని, ఆధర్య పడవద్దు అని ఎమ్మెల్యే దుకాణదారులందరికీ హామీ ఇచ్చారు

# పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన తాడపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి





**తాడిపత్రి ప్రతినిది :06:** తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి తాడి పత్రి మండలం ఓబులేసుకోన మరియు తాడిపత్రి పట్టణంలోని కళ్యాణ మండపం నందు వివాహాలకి హాజరై నవ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు తాడిపత్రి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నందు పాల్గొని కౌన్సిల్ సభ్యులతో కలిసి పలు తీర్మానాలని అమోదించారు తాడిపత్రి పట్టణంలోని పవర్ హౌస్ ఫిట్నెస్ స్టూడియో ని ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు

# సిపిఐ సీనియర్ నాయకులు జూటూరు బషీర్ ని పరామర్శించిన సిపిఐ నాయకులు



**తాడపత్రి ప్రతినిధి: 06** యాడి కి మండల పరిది,లోని కొట్టాలపల్లి గ్రామానికి చెందిన కార్తీక్ గురువారం జరిగిన రోడ్డు ప్రమా దంలో మృతి చెందాడు చెందాడు సిపిఐ నాయకులు కార్తీక్ మృతికి కి ప్రగాఢ సానుభూతి తెలిపారు రోడ్డు ప్రమాదంలో గాయపడిన సిపిఐ సీనియర్ నాయకులు జూటూరు బషీర్ టింబర్ డిపో యజమాని రమేష్ శుక్రవారం ఇంటికి వెళ్లి త్వరగా కోలుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామని తాడిపత్రి సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు ఓబిరెడ్డి రైటర్ జూటూరు అబ్దుల్ రజాక్ వ్యాపారవేత్త జానపద రాజు మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు నాయకులు పరామర్శించారు. ఆయన వెంట చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, యాడికి పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి, సిపిఐ నాయకులు నాగేంద్ర గరిడి శివన్న ఆదినారాయణ రెడ్డి, పోల రంగ. పాల్గొన్నారు

# ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**కర్నూలు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**
**యస్ఏపి క్యాంపు బైపాస్‌పై వాహనాల ప్రయాణం**

**కర్నూలు జిల్లా** నగర పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. బుధవారం ఆయన యస్ఏపి క్యాంపులో బైపాస్ రహదారి నిర్మాణం పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో అధికంగా ట్రాఫిక్ ఉండే బళ్ళారి చౌరస్తాలో వాహనాల రద్దీని నియంత్రించాలనే రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు, యస్ఏపి క్యాంపులో బైపాస్ రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. 130 మీటర్ల బైపాస్ రహదారి నిర్మాణం నిర్మించి, యస్ఏపి క్యాంపు అంతర్గత రహదారికి అనుసంధానంచేసి, హైదరాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలను ఇంటర్ నేషనల్ ఫంక్షన్ సమీపంలో నుండి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోకి చేరుకునేలా చర్యలు చేపట్టామన్నారు. తద్వారా బళ్ళారి చౌరస్తాలో ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. రూ.85 లక్షలతో పనులను చేపట్టామని,ఇప్పటికే డబ్ల్యూబియం రహదారి పూర్తి అయిందని, మధ్యనున్న గేటును సైతం తొలగించడం జరిగిం దన్నారు. బుధవారం నుండి వాహనాల ప్రయాణం మొదలైందని, త్వరలో బైపాస్ రహదారి పనులు పూర్తి చేస్తామన్నారు. అంతకు ముందు బుధవారపేట, సి.క్యాంపు రైతుబాజార్, అశోక్ నగర్ ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. 15వ వార్డు బుధవారపేట మైదానంలో రూ.40 లక్షలతో చేపట్టిన సుందరీకరణ పనులను పరిశీలించారు. మొక్కలు, నడకబాట, వ్యాయమ పరికరాల పనులు పూర్తి అయ్యాయని కమిషనర్ తెలిపారు. అలాగే మారెమ్మ గుడి దగ్గర ప్రధాన మురుగు కాలువ వద్ద ప్రజలు వ్యర్థాలు వేయకుండా రక్షణ వలయం ఏర్పాటు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. రైతు బజార్ నందు ర్యాంపు, రేకు షెడ్డు పనులను చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఆనంద్ థియేటర్ హంద్రీ నదిలో వ్యర్థాలు తొలగించాలని, ఒడ్డున పచ్చదనం పెంపొందించాలని కమిషనర్ ఆదేశించారు.కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్,ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈలు మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, బిల్డింగ్ ఇంస్పెక్టర్ అంజాద్ బాష, పారిశుద్ధ్య తనిఖీదారులు అనిల్, రమేష్, టిపిఈలు మహేష్, రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు



# శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ లో ఒకటైన పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను ప్రారంభించిన ఎన్ కళ్యాణ్ కార్తీక్



**అనంతపురం 06** ఉరవకొండ టౌన్ నందు అరో తేదీ ప్రారంబిస్తునందుకు మిక్కిలి సంతోషమును తెలియపరుస్తూన మన్నారు శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీ స్ గత 29 సంవత్సరాలుగ నాణ్యమైన సేంద్రియ జీవన ఎరువులు మరియు ఆగ్రో కెమికల్స్ లాంటి అద్భుతమైన ఉత్పత్తులను రైతులకు అందిస్తూ, రైతుల యొక్క పురోగతికి మరియు ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ రైతన్నల మన్నలను పొందుతున్న ఏకైక సంస్థ మా శివశక్తి గ్రూప్ ఉరవకొండ టౌన్ నందు పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను ప్రారంభించుటకు ముఖ్య ఉద్దేశం ఏమనగా ఈ ప్రాంత రైతులకు నూతన వ్యవసాయం పై ఎంతో శ్రద్ధ ఉందని కొత్త ప్రయోగాలకు ఇక్కడి రైతులు ముందు ఉంటారని ఈ ప్రాంత రైతులు చాల అభ్యుదయంగాను మరియు నూతన టెక్నాలజీ అవలంభించుటలో ముందు ఉంటారని ఈ పరిసరాల గ్రామాలలో హార్టికల్చర్ మరియు అగ్రికల్చర్ బాగా అభివృద్ధి ఉందని మా సంస్థ కూడా నూతన టెక్నాలజీ నాణ్యమైన నూతన వ్యవసాయం ఉత్పత్తులను రైతులకు అందిస్తానమని శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ జాయింట్ డైరెక్టర్ ఎన్ కళ్యాణ్ కార్తీక్ తెలియచేసారు పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ నందు నాణ్యమైన ఉత్పత్తుల తో పాటు రైతులకు కావలసిన ఆగ్రో కెమికల్స్, సేంద్రియ జీవన ఎరువులు అందించటమే కాకుండా రైతులకు కావలసిన పంటల విషయాలను పంటలను ఆశించే చీడ పీడలను అరికటుటకకు కావలసిన విషయాలను తెలుపుటకు మా అవుట్ లెట్ నందు ఆఫీసర్స్ ను మరియు రైతుల పంటలను క్షేత్ర స్థాయిలలో పరిశీలించి తగు నివారణ చర్యలను తెలుపుటకు గాను ఫీల్డ్ ఆఫీసుర్లను రైతులకు అందుబాటులో ఉంచుతామని పుష్కల్ అగ్రిటెక్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ జె ఎల్ శర్మ తెలిపారు అలాగే మా శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో నూతనంగా మా పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను కళ్యాణ దుర్గంలో ఏర్పాటు చేయుట ఎంత సంతోషముగా ఉందని అలాగే మా పుస్కల్ అగ్రిటెక్ సిబ్బంది రైతులు అందుబాటులో ఉంది రైతులు పంటలపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తారని స్టోర్ మేనేజర్ రవీంద్ర శెట్టి శంకర్ నాయక్ తెలిపారు ఈ పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ప్రారంభోత్సవ కార్యక్రమములో కంపెనీ సిబంది మరియు రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని వియజయవంతం చేశారు

# సిపిఐ ఆధ్వర్యంలో రేషన్ బియ్యంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలి సీపీఐ చిరంజీవి యాదవ్

**తాడపత్రి :06:**తాడపత్రి పట్టణం సిపిఐ సమితి ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ తాసిల్దారుకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది.తాడిపత్రి పట్టణ సిపిఐ కార్యదర్శి చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారు చెప్పినది ఒకటే వారు చేస్తున్నది మరొకటి ఉన్నట్లు ఉన్నది. మేము అధికారంలోకి వస్తే ఎక్కడ అవినీతికి తావు లేకుండా పరిపాలన కొనసాగిస్తామని చెప్పిన బాబు స్టోర్ బియ్యం విషయంలో పేదవారి కడుపులో కొట్టే విధంగా కుంభకోణం జరుగుతున్నది ఐదు కేజీల బియ్యం ఇచ్చేవారికి ఒక కేజీ తగ్గించి నాలుగు కేజీలు మాత్రమే ఇస్తు న్నారు. అలాగే 10 కేజీల బియ్యం వచ్చేవారికి రెండు కేజీల బియ్యం తగ్గించి ఎనిమిది కేజీలు ఇస్తున్నారు అలాగే 20 కేజీలు బియ్యం వచ్చే వారికి మూడు కేజీలు తగ్గించే 17 కేజీలు మాత్రమే ఇస్తున్నారు. అలాగే 35 కేజీలు వచ్చే వారికి నాలుగు కేజీలు తగ్గించి 31 కేజీ బియ్యం ఇస్తున్నారు. ఇలా పేదవారి కడుపు కొట్టడం ఎంతవరకు కరెక్ట్, ఇదేనా అవినీతి పరిపాలన లేకుండా చేయడం అంటే కావున ప్రజల తరఫున ఈ సమస్య మీ దృష్టికి తీసుకొస్తున్నాం. వెంటనే పేదవారికి బియ్యాన్ని సక్రమం గా అందించే విధంగా చర్యలు చేపట్టాలి.
లేదంటే భారత కమ్యూ నిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో స్టోర్ బియ్యం సమస్యపై పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ కార్యమంలో సహాయ కార్యదర్శి, రామాంజి నాగేంద్ర రమణ రత్నమయ్య అబ్రహం నాగార్జున తదితరులు.





# పది పరీక్షల నిర్వహణలో కూటమి ప్రభుత్వం విఫలం

**- పేద విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ, గురుకులాల్లో తీరని నష్టం**
**- ఏలాంటి ఫీజు లేకుండా రీవాల్యుయేషన్ చేయాలి**
**- వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం నేతలు డిమాండ్**



**తిరుపతి:**పదవ తరగతి పరీక్షల నిర్వహణలో కూడా కూటమి ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని వైఎస్ఆర్‌సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంకు చేరుకున్న ఆయన ఓ వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల తీరని నష్టం జరిగిందన్నారు. పరీక్షలు నిర్వహించడం చేతకాకుండా పిల్లల జీవితాలతో ఆడుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ లో ఇటు పాలకులు,అటు విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. రాష్ట్రంలో 6.14లక్షల మంది విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు రాస్తే,జవాబు పత్రాలను సరిగ్గా దిద్ది, పారదర్శకంగా ఫలితాలు వెల్లడించలేక పోవడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం చేసిన తప్పిదాలకు విద్యార్థులు,తల్లిదండ్రులకు మానసిక క్షోభ తప్పలేదన్నారు. ప్రభుత్వ తప్పిదంతో ప్రతి విద్యార్థి తన మార్కుల జాబితాపై అనుమానం వ్యక్తం చేసే పరిస్థితి వచ్చిందన్నారు. ట్రిపుల్ ఐటీ, గురుకుల జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లు పొందలేక విద్యార్థులు నష్టపోయారన్నారు.ప్రభుత్వం తన తప్పిదాన్ని అంగీకరించి ఎలాంటి ఫీజు లేకుండా రీవాల్యుయేషన్ చేయించాలని, తుది ఫలితాలు వచ్చేంత వరకు పదవ తగరతి మార్కుల ప్రాతిపదికగా చేస్తున్న అడ్మిషన్లను నిలుపుదల చేయాలన్నారు. జవాబు పత్రాలు దిద్దడంలో చోటు చేసుకున్న తప్పులకు బాధ్యులైన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నుంచి విద్యా శాఖ ఉన్నత స్థాయి అధికారుల వరకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ వినతిపత్రం ఇచ్చిన వారిలో వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, వైవీపాళెం పార్టీ అధ్యక్షులు నాగార్జునరెడ్డి, చంద్రగిరి నియోజక వర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్‌రెడ్డి, కుప్పం నియోజ కవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు సురేష్, విద్యార్థి విభాగం నుంచి వచ్చిన వివిధ మండలాల అధ్యక్షులు హరి, వినోద్, యశ్వంత్, రఫీ, ఓంప్రకాష్‌రెడ్డి, రాజారెడ్డి, చరణ్‌రెడ్డి, జగన్ రెడ్డిలు వున్నారు.

# 11 ఏళ్లలో భారతదేశ దిశ దశ మార్చిన మోడీ సర్కార్..

**ఎన్నో చారిత్రక విజయాలతో మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది..**
**11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం... సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలి..**
**బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...**





2014,2019, 2024లో వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం భారత దేశ దిశా దశ మార్చిందని , గత 11 ఏళ్లలో దేశం కోసం ఎన్నో అద్భుతాలు చేపట్టి చారిత్రక విజయాలతో ముందు కొనసాగుతుందని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు.. బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో మండల (వర్క్ షాప్) కార్యశాలలో ముఖ్యఅతిథిగా హాజరైన బోయిన్పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆదేశాల మేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం - సంకల్పంతో సాకారం పేరిట చేపట్టే వివిధ కార్యక్రమాల కోసం శుక్రవారం రోజున చొప్పదండి బిజెపి శ్రేణులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన , నిర్ణయాత్మక నాయకత్వంలో , వికసిత్ భారత్ లక్ష్య సహకారం దిశగా ఆత్మవిశ్వాసం తో, ఎన్నో చారిత్రక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు విజయవంత పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో ఉన్నామని తెలిపారు.మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, అదేవిధంగా ఆపరేషన్ సింధు లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుంద న్నారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం... సంకల్పంతో సాకారం పేరిట చేపట్టాల్సిన ప్రోగ్రాంలను బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ముఖ్యంగాజూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 15 వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని,తల్లి పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను ఉన్నాయని, పార్టీ సూచన పత్రంలో ఉన్న అన్ని కార్యక్రమాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,ప్రధాని మోదీకి అభినందనలు తెలియజేస్తూ , ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు, ప్రధాని మోదీ కి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ఎంపిటిసిల మండల అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తోట కోటేష్ సర్పంచ్ గుంట రవి బిజెపి సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి విలాసాగరం అంజయ్య బద్దనపెల్లి రాజేందర్ ఎడ్ల సురేష్ ముద్దం చందు దయ్యాల శేఖర్ దామెర మధుసూదన్ రెడ్డి జక్కుల అంజయ్య మడ్డి పరశు రాములు తాటికొండ కుమార్ దూస చిరంజీవి గసికంటి రవి మండల సతీష్ ఏం ముని అయిదా మారుతి తిరుపతి కుక్కల అంజయ్య తమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు

# నా కుటుంబంలో లిక్కర్ వల్ల ఇద్దరిని కోల్పోయా.. ఆ బాధ నాకు తెలుసు..!

**అందుకే లిక్కర్ అన్నా.. ఆ వ్యాపారమన్నా.. నాకు అసహ్యం..**
**అలాంటిది నన్ను లిక్కర్ స్కాంలో ఇరికించాలని చూడటం అనైతికం**
**నాతో సన్నిహితంగా వుండే వెంకటేష్ కుటుంబాన్ని తీసుకు వెళ్లారు**
**రెండు రోజులుగా ఆ కుటుంబాన్ని హింసించడం అన్యాయం**
**ఎవ్వరి కళ్లలో ఆనందం చూడటానికి ఇదంతా చేస్తున్నారు..?**
**ఏఎస్పీ కొల్లు శ్రీనివాస్ తీరు 'సిట్' సిబ్బందికే నచ్చడం లేదు**
**మీడియా సమావేశంలో చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే**
**చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి**



**( తిరుపతి రూరల్):**'నా కుటుంబంలో లిక్కర్ వల్ల ఇద్దరిని కోల్పోయాను.. ఆ బాధ నాకు తెలుసు.. అందుకే లిక్కర్ అన్నా.. లిక్కర్ బిజినెస్ అన్నా నాకు నచ్చదు.. లిక్కర్ వ్యాపారంలో కోట్లు సంపాదన చేయవచ్చునని చెప్పినా నాకు అవసరం లేదని చెబుతా..అలాంటిది నన్ను లిక్కర్ స్కాంలో ఇరికించాలని కుట్రలు చేస్తున్నారు.. ఇది దుర్మార్గం. నా చిన్నప్పటి నుంచి సన్నిహితంగా వుండే హైదరాబాద్‌లో కాపురం వున్న వెంకటేష్ కుటుంబాన్ని రెండు రోజులుగా సిట్ అధికారులు తీసుకువెళ్లి హింసించడం అన్యాయం, నాపై తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వాలని ఒత్తిడి తేవడం అనైతికం.. నాకే లిక్కర్‌తో సంబంధం లేనపుడు నాతో తిరిగే వాళ్లను ఎందుకు హింస అంతలా పెడుతున్నారో అర్థం కావడం లేదు.. మీ టార్గెట్ నేనే అయితే వచ్చి అరెస్టు చేసుకోండి.. అంతేగానీ దయచేసి నాతో పాటు వున్న వాళ్లను ఇబ్బంది పెట్టకండి' అంటూ చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వెల్లడించారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట లోని ఆయన నివాసం వద్ద శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. హైదరాబాదులో నివాసముంటున్న తన ఆత్మీయుడు వెంకటేష్, అతని భార్య, ఏడాది వయస్సు వున్న కుమారుడుని సిట్ అధికారులు తమ కార్యాలయంలో బంధించి భయపెడుతున్నారు. నైతిక విలువలున్న ఆ వ్యక్తి పట్ల ఏఎస్పీ శ్రీనివాస్ విచక్షణ కోల్పోయి అనరాని మాటలతో మానసికంగా బాధపెట్టడం, తప్పుడు స్టేట్ మెంట్‌లో సంతకం పెట్టకుంటే ఈ కేసులో కాకున్నా, తన వద్ద ఇన్వెస్టిగేషన్ జరుగుతున్న కేసులు చాలానే వున్నాయని, అందులో నిన్ను ఇరికించి శాశ్వతంగా జైలు జీవతం గడిపేలా చేస్తానని బెదిరించడం వంటి పనులు చేస్తున్నారని ఆరోపించారు. అప్పటికీ అతను అంగీకరించక పోవడంతో ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నీకు ఎంత డబ్బులు కావాలన్నా తీసిస్తా, వర్కులు ఇప్పిస్తా, మంచి సంబంధాలు ఏర్పాటు చేయిస్తా ఒక్క సంతకం పెడితే చాలు అని ప్రలోభాలు కూడా పెడుతున్నట్టుగా తనకు తెలిసిందని వివరించారు. అయినా సరే చెవిరెడ్డికి ఏ సంబంధం లేని దాంట్లో సంతకం పెట్టి సంబంధం వున్నట్టు చెబితే అంతకన్నా పాపం మరొకటి వుండదని, ఆ పాపాలు నాకు వద్దు ఈ తప్పుడు పత్రాలపై సంతకం పెట్టను అని వెంకటేష్ అన్న మాటకు ఏఎస్పీ శ్రీనివాస్ సిట్ కార్యాలయంలోని బల్లలను గుద్దుతూ ఆ రూము అంతా ప్రతిధ్వనించేలా అరుస్తూ ఒక భయానక వాతా వరణం సృష్టించినట్లు ఆ కార్యాలయ సిబ్బందే చెబుతున్నారని చెవిరెడ్డి స్పష్టం చేశారు. ఇలా అమాయకులను వేధిస్తూ ఎవ్వరి కళ్లలో ఆనందం చూడటా నికి కొల్లు శ్రీనివాస్ ఇదంతా చేస్తున్నారో తెలియడం లేదన్నారు. చెవిరెడ్డిని అరెస్టు చేయాలన్న తపన, తాపత్రయం, చేస్తున్న అరాచకం చూసిన సిట్ కార్యాలయ సిబ్బంది అసహ్యించుకుంటు వున్నారన్న విషయం ఆయన గమనించాలన్నారు. కొల్లు శ్రీనివాస్ తప్పుడు పత్రాలపై సంతకం పెట్టించుకునేందుకు అమాయకులను పెడుతున్న టార్చర్ బాధితులకు కష్టమనిపించినా ప్రకృతి వారిని విడిచిపెట్టదన్న విషయం ఆయన గుర్తుంచుకోవాలన్నారు. వెంకటేష్ కుటుంబ సభ్యులనే కాదు ఆయన వద్ద పనిచేసే చిన్న, చిన్న ఉద్యోగులను కూడా తీసుకువెళ్లి ఇబ్బంది పెట్టడం,ఆ కుటుంబానికి నరకం చూపించడాన్ని సమాజం అంగీకరించదన్నారు.ఎంత మంది అమాయకులను బెదిరించి,కొట్టి సంతకా లు తీసుకున్నా, వీడియోలు రికార్డింగ్ చేయించినా వారు అక్కడ నుంచి బయటకు వచ్చాక నేరుగా న్యాయస్థానంలో జడ్జిగారికి వివరిస్తారన్న విషయం సిట్ అధికారులు గమనించా లన్నారు. చివరగా ఒక్కమాట చెబుతున్నా..లిక్కర్ స్కాంలో నాకే సంబంధం లేనపుడు నాతోపాటు తిరిగే ఏ ఒక్కరికైనా ఎలా సంబంధం ఉంటుందో ఆలోచించాలన్నారు. అయినా సరే చెవిరెడ్డిని ఈ స్కాంలో ఇరికించాలని, ఎవ్వరినో మెప్పించడానికి అలా చేస్తుంటే మీరు కొట్టాలన్నా,ఇబ్బంది పెట్టాలన్నా, తిట్టాలన్నా కేసులు పెట్టి జైలు పాలు చేయాలన్నా తాను సిద్ధంగానే వున్నానన్నారు. అంతేగానీ చిన్నచిన్న ఉద్యోగుల జీవితాలను నాశనం చేయవద్దని మానసికంగా,శారీరకంగా చంపేయకండని చెవిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# జగనన్న పథకాలకు చంద్రగ్రహణం

**కూటమి ప్రభుత్వంలో యువతకు ఉపాధి కరువు**
**కూటమి ప్రభుత్వంలో యువత ఉద్యోగాలు...పోయే..!.**
**వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిది**
**. శిబ్యాల విజయభాస్కర్**



**రాయచోటి జూన్ 6** ఏడాది పాలనలో మేము ఇది చేసాము అని చెప్పుకునే పరిస్థితిలో కూడా లేరు ఈ కుటమి నేతలు.. వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి నాగరాజ యాదవ్. సుగవాసి శ్యాం కుమార్. తో కలిసి. వైఎస్ఆర్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి శిభ్యాల విజయభాస్కర్ వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ దోపిడి మాత్రం బాగా చేస్తున్నారు ప్రభుత్వా రావాల్సిన రాబడి నాయకుల జోబుల్లోకి పోతుంది.. ఇసుక మట్టి ఆదాయం ప్రభుత్వం నుంచి రాజకీయ నాయకులకు జెబులోకి పాయె..మద్యం ఆదాయం ప్రభుత్వం నుంచి రాజకీయ నాయకుల జెబులోకి పాయె..2.5 లక్షల యాభై వేలమంది వాలంటీర్కు ఉపాధి పాయె..25 వేల మంది మద్యం షాపుల సిబ్బంది కి ఉపాధి పాయె..16000 ప్రభుత్వ రెగ్యులర్ షాపుల్లో ఉద్యోగాలు పోయే..15000 విలేజ్ క్లినికల్లో పనిచేసే ఉద్యోగాలు పోయే...15 వేల మంది రేషన్ డోర్ డెలివరి సిబ్బంది కి ఉపాధి పాయె..5 వేల మంది ఫైబర్ నెట్ సిబ్బందికి ఉపాధి పాయె...5 వేల మంది చెత్త సేకరణ బండ్ల సిబ్బంది కి ఉపాధి పాయె..20 వేల ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగాలు పోయే.. కూటమి ప్రభుత్వం వచ్చినాల నుండి దగ్గర దగ్గర నాలుగు లక్షల ఉద్యోగాలు తీసేసి రాష్ట్రంలో నిరుద్యోగత మరింత పెంచారు యువతకు కడుపు కోత మిగిలించారు ఇది చంద్రబాబు నాయుడు గారు ఏడాదికాలంగా చేస్తున్న పరిపాలన. మీరు ఇచ్చేది కేవలం డీఎస్సీ నోటిఫికేషన్ మాత్రమే.. ఏడాది కాలం అవుతున్న కేవలం 16 వేల డీఎస్సీ మాత్రమే వదిలారు దానికి కూడా మెగా డిఎస్సీ అని పేరు పెట్టారు. మరి ఒక్క ఏడాది కాలంలో ఒకేసారి రెండున్నర లక్ష ఉద్యోగాలు ఇచ్చి దేశ చరిత్రలోనే ఒక చరిత్ర సృష్టించారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు కరోనా వంటి కష్టకాలంలో కూడా పేదల సంక్షేమం ఆగలేదు 20 లక్షల మందికి ప్రభుత్వం మరియు ప్రైవేటు ఉద్యోగ అవకాశాలు కల్పించారు జగన్మోహన్ రెడ్డి గారు మరి కూటమి ప్రభుత్వ వచ్చినాలమంటే స్కూల్ నిర్మాణాలు ఆగిపాయె....ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణాలు ఆగిపాయె నిర్మాణమైన కొన్ని మెడికల్ కాలేజీలను పర్వేటికరణను చేశారు చంద్రబాబు గారు.. పోర్ట్ నిర్మాణాలు ఆగిపాయె..సచివాలయ నిర్మాణాలు ఆగిపాయె రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు ఆగిపాయె అమ్మ ఓడి ఆపేస్తిరి..వసతి దీవెన ఆపేస్తిరి. ఫీజు రియుమెంట్ ఆపేస్త్రి చేయూత ఆపేస్తిరికాపు నేస్తం ఆపేస్తిరి..చేనేత హస్తం ఆపేస్తిరి..మత్స్యకార భరోసా ఆపేస్త్రిరి...రజక చేయూత ఆపేస్తేరి...డ్రైవర్ భరోసా ఆపేస్తేరి...గృహ నిర్మాణాలు ఆపేస్తిరి..అప్పులు తేవడం ఆపడం లేదు...ఏడాది కాలంలో లక్షల కోట్ల అప్పులు తెచ్చి నిర్మాణాల పేరుతో తమవారికి దోచిపెట్టడానికి సిద్ధమైతిరి...రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచితిరి..ఇంటి పన్ను, ఆస్థి పన్నులు పెంచితిరి..విద్యుత్ ఛార్జిలు పెంచితిరి..రేషన్ డోర్ డెలివరీ ఆపేస్తిరి...వాలంటీర్ సేవలు ఆపేస్తిరి...చెత్త సేకరణ ఆపేస్తిరి..ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీలేదు ప్రజల సొమ్మును లూటీ చేయడం తప్ప అని వైఎస్ఆర్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ కూటమి ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలి

**- యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి**
**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- రామేశ్వరంబండ వీకర్ సెక్షన్ కాలనీలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ**





**పటాన్ చెరు :**రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కంకణబద్దులు కావాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం రామేశ్వరంబండ గ్రామ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో గ్రామ మాజీ సర్పంచ్ అంతిరెడ్డిగారి అంతిరెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే జీఎంఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి గొప్ప నాయకుడు డాక్టర్ అంబేద్కర్ అని తెలిపారు. కార్మికులకు కనీస వేతనాలు, సమాన హక్కులు, పరిపాలన వికేంద్రీకరణ, చిన్న రాష్ట్రాలు, పరిపాలనలో మహిళలకు 50% రిజర్వేషన్లు, తదితర మహోన్నత నిర్ణయాలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానే తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆయన స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలన్న లక్ష్యంతో, నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి, సీనియర్ నాయకులు బండి శంకర్, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, నగేష్, శంకర్, సురేష్, ఇబ్రహీం, అర్జున్, కిరణ్, రమేష్, దానయ్య, నవీన్, సర్దార్, సాయిలు, రాములు, లోకేష్, దశరథ్, యాదమ్మ, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెంతి ఆకులతో ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా.. తెలిస్తే వెంటనే తినడం మొదలు పెడతారు..!



మెంతులను మనం వంట ఇంటి పోపు దినుసులుగా ఉపయోగిస్తున్నాం.మెంతుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఆయుర్వేద ప్రకారం మెంతులకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారు. మెంతులు కేవలం రుచి కోసమే కాక ఔషధంగా కూడా పనిచేస్తాయి. మెంతులను నీటిలో నానబెట్టి తినవచ్చు. లేదా మెంతులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. అలాగే మెంతి గింజల పేస్ట్‌ను తలకు లేదా ముఖానికి ఉపయోగిస్తారు. ఇక కేవలం మెంతులు మాత్రమే కాదు, మెంతి ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇవి కూడా అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. మెంతి ఆకులను కొందరు కూరల్లో వేస్తుంటారు. దీంతో కూరలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే మెంతి ఆకులను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. ఈ ఆకులతో కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి.. మెంతి ఆకుల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేందుకు దోహదం చేస్తుంది. తీవ్రమైన మలబద్దకం ఉన్నా సరే రోజూ మెంతి ఆకులను ఉడక బెట్టి తింటుంటే తగ్గిపోతుంది. మెంతి ఆకులను తింటే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. మెంతి ఆకుల్లో ఉండే ఫైబర్ మన జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే కడుపు ఉబ్బరం, అజీర్తి, ఇరిటబుల్ బౌల్ సింద్రోమ్ వంటి సమస్యలను మెంతి ఆకులు తగ్గిస్తాయి. ఈ ఆకులను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. మెంతి ఆకుల జ్యూస్‌ను ఉదయం తాగుతుంటే కొవ్వును కరిగించుకోవచ్చు. దీంతో బరువు కూడా తగ్గుతారు.షుగర్ వ్యాధికి..మెంతులను తినడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుందన్న సంగతి తెలిసిందే. అయితే మెంతులు చాలా చేదుగా ఉంటాయి. కనుక వీటిని అందరూ తినలేరు. అలాంటి వారు మెంతి ఆకులను తినవచ్చు.ఇవి కూడా చేదుగానే ఉంటాయి. కానీ మెంతులతో పోలిస్తే వాటి ఆకులు కాస్త తక్కువ చేదుగా ఉంటాయి. అందువల్ల ఈ ఆకులను తినవచ్చు. వీటిని రసం తీసి తాగవచ్చు. లేదా కూరగా అయినా వండుకుని తరచూ తినవచ్చు.దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి.డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి మెంతి ఆకులు ఎంతో మేలు చేస్తాయి.ఈ ఆకులను తినడం వల్ల ఇన్సులిన్‌ను శరీరం సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది.దీంతో షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయి.మెంతి ఆకులు శరీరంలో చెడు కొలెస్ట్రాల‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.గుండె ఆరోగ్యానికి..మెంతి ఆకుల్లో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు తరచూ మెంతి ఆకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ వల్ల జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. మెంతి ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని సైతం మెరుగు పరుస్తాయి. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, జ్వరం నుంచి బయట పడవచ్చు. ఇలా మెంతి ఆకులను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. వీటిని రోజూ ఒక కప్పు మోతాదులో రోజూ ఉడకబెట్టి తినాలి. లేదా రసం అయినా తాగవచ్చు. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

# 5 వర్ధంతి సందర్భంగా అగాపే ఆశ్రమంలో అన్నదానం



**యాడికి జూన్ 6 :**యాడికి మండలం, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో కీ"శే"కాల్వ వెంకట్రామయ్య భార్య కీ"శే" లక్ష్మీదేవి 5వ వర్ధంతి సందర్భం గా కుమారుడు కాల్వ శ్రీనివాసులు, కోడలు శ్రీలక్ష్మి, మనవళ్లు లవ కిషోర్, పునీత్ కుమార్ ,మరియు కాల్వ జనార్ధన ,బాలకృష్ణ ,కుండ లక్ష్మీనారాయణ వీరి కుటుంబము అగాపే ఆశ్రమాన్ని ప్రేమించి భోజనాలు సిద్ధపరిచి ఆశ్రమంలో నిరాశ్రయులకు కుటుంబముతో కలిసి అన్నదానం చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

# అడ్డతీగల: '44 గ్రామాల్లో దోమల నివారణ చర్య



**అడ్డతీగల ప్రతినిధి: 07**:అడ్డతీగల మండలంలో మలేరియా ప్రభావం ఉన్న 44. గ్రామాల్లో దోమల నివారణ చర్య చేపట్టమని మలేరియా సబ్ యూనిట్ అధికారి అశోక్ కుమార్ శుక్రవారం తెలిపారు ఎల్లవరం పిహెచ్సి పరిధిలో 18. దుప్పులపాలెం పిహెచ్సి పరిధిలో 26. గ్రామాల్లో మొదటి విడత దోమల నివారణ మందు పిచికారి పూర్తి అయింది తెలిపారు 15. ఆశ్రమ పాఠశాల.వసతి గృహాల్లో కూడా మందు స్ప్రే చేస్తున్నామని వెల్లడించారు

# పుదీనా మజాకా..! అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



వంటల్లో పుదీనా వేస్తే రుచి మారిపోతుంది. ఎందుకంటే దీని ఫ్లేవర్ అలా ఉంటుంది. పుదీనా ఆకుల్లోని విటమిన్ సి, రోగనిరోధక శక్తిని పెంచే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. పుదీనాలో ఐరన్, మాంగనీస్, ఫోలేట్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి జీవక్రియ విధులు, కణాల పెరుగుదలకు తోడ్పడతాయి.పుదీనా ఆకులు తినడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. కడుపు ఉబ్బరం, అజీర్తి వంటి సమస్యలు తగ్గుతాయి. పుదీనాలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి కాపాడుతాయి. పుదీనాలో విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దాంతో ఇమ్యూనిటీ పెరుగుతుంది. ముఖ్యంగా నాన్ వెజ్ వంటకాలు బిర్యానీ, మటన్ ,చికెన్ వండేటప్పుడు పుదీనా ఆకులు వేస్తే అద్భుతమైన రుచి కలిగి ఉంటాయి.వర్షకాలం వచ్చిందంటే చాలు జలుబు, ముక్కుదిబ్బడ వంటి సమస్య ఎదురవుతుంటాయి.. ఈ క్రమంలో పుదీనా ఆకుల వాసన పీల్చితే ఉపశమనం లభిస్తుంది. ఇందులో విటమిన్ ఎ పుష్కలంగా ఉండటం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. కంటి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఉండే కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్లు జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. పేలు , చుండ్రు సమస్యలను తొలగిస్తాయి. వంటల్లో పుదీనా వేస్తే రుచి మారిపోతుంది. ఎందుకంటే దీని ఫ్లేవర్ అలా ఉంటుంది. పుదీనా ఆకుల్లోని విటమిన్ సి, రోగనిరోధక శక్తిని పెంచే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. పుదీనాలో ఐరన్, మాంగనీస్, ఫోలేట్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి జీవక్రియ విధులు, కణాల పెరుగుదలకు తోడ్పడతాయి.ప్రతి రోజూ ఉదయం పుదీనా ఆకులు, పుదీనా టీ తాగితే కడుపు ఉబ్బరం, గ్యాస్, వికారం సమస్యలు దూరం అవుతాయి. పుదీనా కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలకు తక్షణ ఉపశమనం ఇస్తుంది. పుదీనా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు చర్మాన్ని సంరక్షిస్తాయి. పుదీనాలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ గుణాలు ఫ్రీరాడికల్స్ నుంచి చర్మ కణాలను రక్షిస్తాయి. పుదీనా చర్మానికి తాజాదనం అందిస్తాయి, రియాక్టివేట్ చేస్తాయి.

# రాత్రిపూట మెంతులను నీటిలో నానబెట్టి ఉదయాన్నే తాగితే ఎన్ని లాభాలో తెలిస్తే..



మెంతుల వల్ల చాలా రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దీనిని అనేక రకాల ఆహార పదార్థాలు, పచ్చళ్లలోనే కాకుండా కేశాల అభివృద్ధికి, సౌందర్యలేపనంగా కూడా దీనిని ఉపయోగిస్తుంటారు. చుండ్రు, జుట్టు రాలడం లాంటి సమస్యలను మెంతులు నివారిస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో రాత్రంతా నీటిలో నానబెట్టిన మెంతి గింజలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దీనివలన కలిగే ప్రయోజనాలు ఏమిటంటే...మెంతి గింజల నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి మలబద్ధకం తగ్గుతుంది. మెంతి గింజల నీరు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో బాగా పనిచేస్తుంది. మెంతి గింజల నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ప్రాణాంతక గుండె సంబంధిత వ్యాధుల నుండి రక్షిస్తుంది.మధుమేహ వ్యాధిగ్రస్తులు మెంతి గింజల నీటిని తీసుకోవడం ద్వారా వారి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు. విటమిన్లు, ఖని, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే నానబెట్టిన మెంతులు తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మెంతి నీటిని తీసుకోవడం వల్ల బొడ్డు కొవ్వు తగ్గుతుంది. బరువును సులభంగా నియంత్రించడంలో సహాయపడుతుంది.చర్మం, జుట్టు ఆరోగ్యానికి నానబెట్టిన మెంతులను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. మెంతి నీరు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించడం వల్ల హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది. మెంతి నీళ్లు తాగడం వల్ల జీర్ణ సమస్యలు తొలగిపోతాయి. అలాగే, ఇది అజీర్ణం, ఉబ్బరం సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.మెంతి నీరు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్‌ను నెమ్మదిగా విడుదల చేస్తుంది. దీని కారణంగా చక్కెర స్థాయి అకస్మాత్తుగా పెరగకుండా. అందువల్ల, మెంతి నీరు మధుమేహాన్ని నియంత్రించడంలో, నివారించడంలో కూడా సహాయపడుతుంది.మెంతి నీరు ఋతుస్రావం సమయంలో వచ్చే నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. క్రమరహిత ఋతుస్రావ సమస్యను తొలగిస్తుంది. అలాగే, మెంతి నీరు ఋతుస్రావం సమయంలో ఉబ్బరాన్ని తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. జుట్టు రాలడం, పొడి చర్మానికి సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరిస్తుంది.

## : తొక్కిసలాట ఘటనలో నలుగురి అరెస్టు బెంగుళూరు

# కొత్త కమిషనర్‌గా సీమంత్ కుమార్ సింగ్



**బెంగుళూరు :** బెంగుళూరు సిటీ పోలీసు కొత్త కమీషనర్‌గా ఐపీఎస్ ఆఫీసర్ సీమంత్ కుమార్ సింగ్ ఇవాళ బాధ్యతలు స్వీకరించారు. టీవీ రిపోర్టర్లతో మాట్లాడుతూ పూర్వ కమీషనర్ల తరహాలో తాను పనిచేయనున్నట్లు చెప్పారు. ఐపీఎల్ విజేత ఆర్సీబీ విజయోత్సవ ర్యాలీలో విషాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించగా, 60 మంది వరకు గాయపడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో పోలీసు కమీషనర్ బీ దయానందను సస్పెండ్ చేశారు. ఆయన స్థానంలో సీమంత్ కుమార్ పేరును ప్రభుత్వం ప్రకటించింది. దయానంద్‌తో పాటు అదనపు కమీషనర్ వికాశ్ కుమార్ వికాశ్, డిప్యూటీ కమీషనర్ శేఖర్ హెచ్‌టీ, అసిస్టెండ్ కమీషనర్ బాలకృష్ణ, కబ్బాన్ పార్క్ ఇన్‌స్పెక్టర్ గిరీశ్ ఏకే కూడా సస్పెండ్ అయ్యారు. తొక్కిసలాగ ఘటనలో ఆర్సీబీ, కర్నాకట క్రికెట్ సంఘం, ఈవెంట్ మేనేజర్లపై కేసు నమోదు చేశారు. అయితే కెంపగౌడ విమానాశ్రయం వద్ద ఇవాళ ఆర్సీబీతో లింకున్న నలుగుర్ని అరెస్టు చేశారు. ఆర్సీబీ మార్కెటింగ్ అధికారి నిఖిల్ సోసేల్‌ను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ముంబైకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న అతన్ని ఉదయం 6.40 గంటలకు విమానాశ్రయం వద్ద అదపులోకి తీసుకున్నారు. ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ డీఎన్‌ఏకు చెందిన సునిల్ మాథ్యూ, కిరణ్, సుమంత్‌ను కూడా అరెస్టు చేశారు. ఐపీఎల్ ఈవెంట్లను సునిల్ మాథ్యూ ఆర్గనైజ్ చేస్తుంటాడు. అతను డీఎన్‌ఏ వైస్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నాడు

# తొక్కిసలాట ఘటన.. హైకోర్టును ఆశ్రయించిన కర్ణాటక క్రికెట్ సంఘం

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద బుధవారం జరిగిన తొక్కిసలాటలో ) 11 మంది మృతిచెందడం యావత్ జాతిని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ దుర్ఘటనపై నెటిజన్లు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ ఘటనపై ఆర్‌సీబీ, కర్ణాకట క్రికెట్ అసోసియేషన్‌ఈవెంట్ మేనేజర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తమపై దాఖలైన కేసును సవాల్ చేస్తూ కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ హైకోర్టును ఆశ్రయించింది కేఎస్‌సీఏ అధ్యక్షుడు రఘురామ్ భట్, కార్యదర్శి ఎ. శంకర్, కోశాధికారి ఈఎస్ జయరాం సంయుక్తంగా కర్ణాటక హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. తమపై నమోదైన కేసును కొట్టేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై అత్యవసర విచారణ జరపాలని న్యాయస్థానాన్ని



అభ్యర్థించారు. వీరి పిటిషన్‌పై ఇవాళ మధ్యాహ్నంవిచారణ జరగనున్నట్లు తెలుస్తోంది.

# బుమ్రాను భర్తీ చేయడం కష్టం

### మనకు నాణ్యమైన బౌలింగ్ ఉంది ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌పై గంభీర్




**ముంబై:** టీమ్‌ఇండియా స్పీడ్‌స్టర్ జస్‌ప్రీత్ బుమ్రా స్థానాన్ని భర్తీ చేయడం కష్టమని చీఫ్ కోచ్ గౌతం గంభీర్ పేర్కొన్నాడు. ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం బయల్దేరి వెళ్లనున్న నేపథ్యంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొత్త కెప్టెన్ శుభమన్ గిల్‌తో కలిసి గంభీర్ మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌తో పాటు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విక్టరీ పరేడ్‌లో తొక్కిసలాటపై గంభీర్ తనదైన శైలిలో స్పందించాడు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటున్న బుమ్రా ఐదు మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడా లేదా అన్నదానిపై గంభీర్ స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశాడు. ఈనెల 20 నుంచి లీడ్స్ వేదికగా భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య తొలి టెస్టు పోరు జరుగనుంది. ఈ నేపథ్యంలో గంభీర్ మాట్లాడుతూ ' టెస్టు సిరీస్‌లో బుమ్రా అన్ని మ్యాచ్‌లు ఆడేదానిపై ఒకింత అస్పష్టత నెలకొన్నది. ఐదు మ్యాచ్‌ల్లో ఏ మూడు మ్యాచ్‌లు ఆడుతాడనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది. బుమ్రా లాంటి కీలక బౌలర్‌ను భర్తీ చేయడం చాలా కష్టం. కానీ మన పేస్ దళం బలంగా ఉంది. చాంపియన్స్ ట్రోఫీకి ముందు కూడా ఇదే విషయాన్ని నేను స్పష్టం చేశాను. ఎవరైనా గాయపడి జట్టుకు దూరమైతే వారి స్థానాలను భర్తీ చేసేందుకు యువ క్రికెటర్లకు మంచి అవకాశం. ఇంగ్లండ్‌తో సిరీస్‌కు మనకు మెరుగైన పేస్ దళం ఉంది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా మ్యాచ్‌లు గెలిపించే సత్తా మన బౌలర్లకు ఉంది. సిరీస్‌లో ప్రాతినిధ్యంపై మేము బుమ్రాతో మాట్లాడాల్సి ఉంది. అతనుంటే సిరీస్ గెలుపు, ఓటములపై కచ్చితంగా ప్రభావం కనిపిస్తుంది' అని అన్నాడుర్యాలీల కంటే ప్రాణాలు ముఖ్యం: గంభీర్

ఆర్‌సీబీ విజయోత్సవ ర్యాలీ విషాదంపై గంభీర్ స్పందిస్తూ 'విజయోత్సవ ర్యాలీలపై నాకు అంతగా నమ్మకం లేదు. 2007 టీ20 ప్రపంచకప్ తర్వాత నేను ఇదే స్టేట్‌మెంట్ ఇచ్చాను. ర్యాలీల కంటే ప్రజల ప్రాణాలు ముఖ్యం. స్టేడియం లేదా ఒక నిర్దేశిత ప్రదేశంలో నిర్వహిస్తే బాగుంటుంది' అని గంభీర్ పేర్కొన్నాడు.

# బెంగళూరు తొక్కిసలాట ఘటన.. కోహ్లీని అరెస్ట్ చేయాలంటూ హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద బుధవారం జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతిచెందడం యావత్ జాతిని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ దుర్ఘటనపై నెటిజన్లు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఈ తొక్కిసలాట ఘటన ఆర్‌సీబీ మెడకు చుట్టుకుంటోంది. ఇప్పటికే ఈ ఘటనపై ఆర్‌సీబీ, కర్ణాకట క్రికెట్ సంఘం, ఈవెంట్ మేనేజర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన నేపథ్యంలో ఆర్‌సీబీ జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తొక్కిసలాటకు బాధ్యుడిగా కోహ్లీని అరెస్ట్ చేయాలని సోషల్ మీడియాలో నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు నెటిజన్లు విపరీతంగా ట్రెండ్ చేస్తున్నారు. పుష్ప-2 స్క్రీనింగ్ సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. థియేటర్‌కు టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ రావడంతోనే తొక్కిసలాట జరిగిందని, పోలీసులు వద్దని వారించినా ఆయన కారులో పరేడ్ నిర్వహించారని ఆరోపిస్తూ ఆ హీరోను అరెస్ట్ చేశారు. ఇప్పుడు కోహ్లీని చూడటానికే లక్షలాది మంది చిన్నస్వామి స్టేడియానికి వచ్చారని, ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగి 11 మంది మృతి చెందారని అల్లు అర్జున్ అభిమానులు అంటున్నారు. మరి, తమ హీరోను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేసినట్టే, ఇప్పుడు కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కోహ్లీని కూడా అరెస్ట్ చేస్తుందా..? అని కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. ఈ క్రమంలో %అ% ట్రెండింగ్‌లో కొనసాగుతోంది.




# ఇక నుంచి టెండూల్కర్-అండర్సన్ ట్రోఫీ

భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగబోయే టెస్టు సిరీస్‌లలో విజేతకు ఇచ్చే ట్రోఫీ పేరు ఇక నుంచి టెండూల్కర్-అండర్సన్ ట్రోఫీగా మారనుంది. గతంలో దీనిని పటౌడీ ట్రోఫీగా పిలిచేవారు. భారత్, ఇంగ్లండ్ జట్ల తరఫున ఆడిన దివంగత మన్సూర్ అలీఖాన్ పటౌడీ గౌరవార్థం విజేతలకు ట్రోఫీని బహుకరించే వారు. కానీ ఇటీవలే ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) ఆ పేరును తొలిగించింది. ఇక నుంచి దానిని టెండూల్కర్-అండర్సన్ ట్రోఫీగా పిలువనున్నారు. ప్రపంచ టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా సచిన్ రికార్డులకెక్కగా ఇంగ్లండ్ తరఫున ఏకంగా 188 టెస్టులాడి పేసర్లలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ (704)గా అండర్సన్‌కు పేరుంది.



# ఫైనల్‌కు సబలెంక సెమీస్‌లో స్వియాటెక్ జోరుకు బ్రేక్

### తొలిసారి ఫైనల్‌కు అర్హత



**పారిస్:** ఆధునిక టెన్నిస్‌లో మహిళల సింగిల్స్ మహారాణులుగా వెలుగొందుతున్న టాప్ సీడ్స్ అరీనా సబలెంక, ఇగా స్వియాటెక్ (పోలండ్) మధ్య సమరంలో బెలారస్ భామదే పైచేయి అయింది. ఫ్రెంచ్ ఓపెన్‌లో స్వియాటెక్ వరుస విజయాల జోరుకు బ్రేకులేస్తూ సబలెంక ఈ టోర్నీలో తొలిసారి ఫైనల్ చేరింది. మహిళల సింగిల్స్ సెమీస్‌లో ఒకటో సీడ్ సబలెంక.. 7-6 (7/1), 4-6, 6-0తో ఐదో సీడ్ స్వియాటెక్‌పై విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఫిలిప్పీ చార్టర్ వేదికగా సుమారు రెండు గంటల 20 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన పోరులో సబలెంక జోరు ముందు స్వియాటెక్ తేలిపోయింది. ఆరంభ సెట్‌లో 4-1తో వెనుకబడ్డ స్వియాటెక్ ఆ తర్వాత పుంజుకుని 6-7 స్కోరు చేయడంతో టైబ్రేక్ అవసరమైంది. టైబ్రేక్‌లో స్వియాటెక్ పాచిక పారలేదు. కానీ రెండో సెట్‌లో పోలండ్ అమ్మాయి 6-4తో దూకుడు పెంచడంతో మ్యాచ్ మూడో సెట్‌కు దారితీసింది. నిర్ణయాత్మక మూడో సెట్‌లో సబలెంక.. ప్రత్యర్థికి ఒక్క పాయింట్ కూడా దక్కకుండా మ్యాచ్‌ను ముగించడం విశేషం. ఈ ఓటమితో ఫ్రెంచ్ ఓపెన్‌లో 26 విజయాల స్వియాటెక్ విజయాల పరంపరకు బ్రేక్ పడగా వరుసగా నాలుగో టైటిల్ గెలవాలన్న ఆమె ఆశలపైనా నీళ్లు చల్లినట్టైంది. కాగా గ్రాండ్‌స్లామ్ ఈవెంట్స్‌లో స్వియాటెక్‌పై సబలెంకకు ఇదే తొలి గెలుపు కావడం గమనార్హం. పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో ఆరో సీడ్ నొవాక్ జొకోవిచ్ 4-6, 6-3, 6-2, 6-4తో అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ)ని ఓడించి సెమీస్ చేరాడు. సెమీస్‌లో అతడు ఇటలీ స్టార్ యానిక్ సిన్నర్‌తో తలపడనున్నాడు.

# ట్రంప్‌తో విభేదాలు.. 14 శాతం పతనమైన టెస్లా షేర్లు.. మస్క్‌కు రూ.13 లక్షల కోట్ల నష్టం




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (%ణశీఅఖ్రీస ుతీబఎజూ%), ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్) మధ్య స్నేహబంధం చెడింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు సొంత డబ్బును నీళ్లలా ఖర్చు చేసిన మస్క్ ఇప్పుడు అదే ట్రంప్ వైఖరిని తప్పుబడుతున్నారు. ఇటీవల డోజ్ శాఖ నుంచి వైదొలిగిన మస్క్.. బహిరంగంగానే ట్రంప్‌పై సంచలన ఆరోపణలు చేస్తున్నారు. అదేసమయంలో మస్క్‌కు ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్ కూడా ఇస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో మస్క్‌కు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆయన సంస్థ టెస్లా షేర్లు భారీగా పతనమయ్యాయి . గురువారం నాటి ట్రేడింగ్‌లో టెసా షేర్లు ఏకంగా 14శాతం పతనమయ్యాయి. దాదాపు 152 బిలియన్ డాలర్ల సంపద ఆవిరైంది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 13 లక్షల కోట్లన్నమాట. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 1 ట్రిలియన్ మార్క్‌ను కోల్పోయి 916 బిలియన్ డాలర్లకు పడిపోయింది. టెస్లా సంపద ఒక్క రోజులోనే ఈ స్థాయిలో తరిగిపోవడం సంస్థ చరిత్రలోనే ఇదే తొలిసారి కావడం గమనార్హం. అమెరికన్లకు పన్ను తగ్గించేందుకు బిగ్ ట్యాక్స్ బ్రేక్ బిల్లును ట్రంప్ యంత్రాంగం తీసుకొచ్చింది. ట్రంప్-మస్క్ మధ్య దూరానికి ఈ బిల్లే ప్రధాన కారణమని చెప్తున్నారు. ఈ బిల్లుతో ధనికులకు 4.5 లక్షల కోట్ల డాలర్ల మేర లబ్ధి చేకూరి, పేదలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాలు మరుగున పడుతాయని మస్క్ తప్పుబడుతున్నారు. ఇదో అసహ్యకరమైన బిల్లుగా ఆయన అభివర్ణించారు. రుణ పరిమితిని పెంచి అమెరికాగురువారం నాటి ట్రేడింగ్‌లో టెసా షేర్లు ఏకంగా 14శాతం పతనమయ్యాయి. దాదాపు 152 బిలియన్ డాలర్ల సంపద ఆవిరైంది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 13 లక్షల కోట్లన్నమాట. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 1 ట్రిలియన్ మార్క్‌ను కోల్పోయి 916 బిలియన్ డాలర్లకు పడిపోయింది. టెస్లా సంపద ఒక్క రోజులోనే ఈ స్థాయిలో తరిగిపోవడం సంస్థ చరిత్రలోనే ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఆర్థికాన్ని దివాలా తీయించేలా ఉన్న ఇలాంటి బిల్లుకు మద్దతిచ్చిన వారికి సిగ్గు ఉండాలని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'కిల్ ది బిల్' అంటూ ట్వీట్ చేశారు. అయితే, ఎలక్ట్రిక్ కార్లకు రాయితీ తగ్గింపు అంశం బిల్లులో ఉండటం వల్లే మస్క్ దీన్ని వ్యతిరేకిస్తున్నారని ట్రంప్ వర్గం ఎదురుదాడికి దిగుతున్నది.

# రెపో రేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఆర్బీఐ

**ముంబై:** గృహ, వాహన రుణాలు తీసుకున్నవారికి భారీ ఊరట కల్పించింది ఆర్బీఐ(. వరుసగా రెండోసారి రెపో రేటును రిజర్వ్ బ్యాంకు తగ్గించింది. 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ఇవాళ ఆర్బీఐ ప్రకటన చేసింది. ద్రవ్య పరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇవాళ మీడియాతో వెల్లడించారు. కీలక వడ్డీ రేట్లను తగ్గినట్లు చెప్పారు. రెపో రేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించి 5.50 శాతానికి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఆరుగురు సభ్యులున్న ఎంపీసీ మీటింగ్ మూడు రోజుల పాటు సాగింది. రెపో రేటను తగ్గించే అంశంపై ఎంపీసీ ఏకపక్ష నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఏప్రిల్‌లో జరిగిన మానిటరీ పాలసీ




కమిటీ మీటింగ్‌లో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. గతంలో 6.25 శాతంగా ఉన్న రేటును 6 శాతానికి తీసుకువచ్చారు.

# ఫ్లిప్‌కార్ట్.. ఎన్‌బీఎఫ్‌సీ సేవలు

**న్యూఢిల్లీ,** ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్.. తాజాగా నాన్-బ్యాంకింగ్ సేవలు అందించడానికి సిద్ధమైంది. ఇందుకు సంబంధించి రిజర్వ్‌బ్యాంక్ లైసెన్స్‌ను మంజూరు చేసింది. దీంతో ఎన్‌బీఎఫ్‌సీ సేవలకు లైన్ క్లియర్ అయినట్టు అయింది. దీనిపై ఫ్లిప్‌కార్ట్ ప్రతిని స్పందించడానికి నిరాకరించారు. కస్టమర్‌కు నేరుగా రుణాలు అందించడానికి వీలు పడనున్నదని, అలాగే కస్టమర్ ఈఎంఐ లేదా ఇన్‌స్టాల్‌మెంట్ మోడ్‌లో చెల్లించుకోవచ్చును. ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్. .తాజాగా నాన్-బ్యాంకింగ్ సేవలు అందించడానికి సిద్ధమైంది. ఇందుకు సంబంధి ంచి రిజర్వ్‌బ్యాంక్ లైసెన్స్‌ను మంజూరు చేసింది. దీంతో ఎన్‌బీఎఫ్‌సీ సేవలకు లైన్ క్లియర్ అయినట్టు అయింది.



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తొలి రోజే నెగెటివ్ టాక్.. థగ్ లైఫ్ ఫస్ట్ డే కలెక్షన్స్ ఎంత ?




భారీ అంచనాల నడుమ విడుదలైన చిత్రం థగ్ లైఫ్. కమల్ హాసన్, మణిరత్నం కాంబోలో రూపొందిన ఈ చిత్రం మంచి విజయం సాధిస్తుందని అందరు అనుకున్నారు. చాలాయేళ్ల తర్వాత కమల్ హాసన్ విక్రమ్ తో విజయం అందుకున్నాడు. ఆ ఊపులో థగ్ లైఫ్ చిత్రం వచ్చింది కాబట్టి ఈ మూవీ కూడా కొత్త రికార్డ్స్ క్రియేట్ చేస్తుందీ అనుకున్నారు. కానీ ఆ క్రేజ్ మొత్తం తుస్సుమంది. థగ్ లైఫ్ బాక్సాఫీస్ ను కొల్లగొట్టడం కాదు కదా.. కనీసం కలెక్షన్స్ కూడా సాధించే పరిస్థితి లేదు. థగ్ లైఫ్ లో అంత స్టార్ కాస్ట్ ఉన్నా..తొలి రోజు కేవలం 18 కోట్లు మాత్రమే వసూలు చేసింది. అంటే మౌత్ టాక్, రివ్యూస్ ఇంపాక్ట్ సినిమాలపై ఏ రేంజ్ లో ఉంటుందో ఈ మూవీ మరోసారి నిరూపించింది. శంకర్ దర్శకత్వంలో వచ్చిన %-%భారతీయుడు 2%-% ఫస్ట్ డే రూ. 25కోట్లు వసూలు చేయగా, %-%థగ్ లైఫ్%-% రూ. 18కోట్లకే పరిమితమయ్యింది. అయితే ఈ మూవీ ఆడితే శని, ఆదివారం వరకే, ఆ తర్వాత నిలబడటం కష్టమనే చెప్పాలి. మిశ్రమ స్పందన అందుకున్న %-%థగ్ లైఫ్%-% చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఫస్ట్ డే రూ. 18 కోట్లు వసూలు చేయగా, ఇందులో రూ. 15.4 కోట్లు తమిళనాడులో, రూ. 1.5కోట్లు తెలుగులో, నార్త్ లో పది లక్షల వరకు మాత్రమే రాబట్టింది. మలయాళంలోనూ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. ఇక ఓవర్సీస్‌లో కోటికిపైగా వచ్చినట్టు తెలుస్తుంది. కర్ణాటకలో అయితే సినిమా విడుదలే కాలేదు. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా రాజ్‌కమల్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జెయింట్ బ్యానర్లు ఈ మూవీని సంయుక్తంగా నిర్మించాయి. కమల్ హాసన్, ఆర్ మహేంద్రన్, మణిరత్నం, శివ అనంత్ నిర్మించారు. చిత్రంలో భారీ తారాగణం ప్రత్యేకమైన లోకేషన్లలో షూటింగ్, యాక్షన్ సీన్లు, ప్రమోషన్ల కారణంగా భారీగానే ఖర్చు చేశారు. సినిమా థియేటర్స్‌లోకి వచ్చే సరికి దాదాపు రూ. 220 కోట్లు ఖర్చు అయ్యిందని విశ్లేషకులు అంటున్నారు. సినిమా చాలా స్లోగా ఉండటం, రెహ్మాన్ సంగీతం ఏమాత్రం ఆకట్టుకునేలా లేకపోవడం , శింబుని సరిగ్గా వాడుకోకపోవడం, త్రిష పాత్ర కూడా పెద్ద ఎఫెక్టివ్‌గా లేకపోవడం మూవీకి మైనస్ అయింది. సినిమాకి అంతో ఇంతో ఇంటర్వెల్ ట్విస్ట్, క్లైమాక్స్ మాత్రమే బలంగా నిలిచాయి.

# మైత్రీ మూవీ మేకర్స్ '8 వసంతాలు' నుంచి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్




టాలీవుడ్ యువ దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం '8 వసంతాలు'( దాదాపు 7 సంవత్సరాల తర్వాత మెగాఫోన్ పట్టిన ఈ దర్శకుడు ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. '8 వసంతాలు'(8 సినిమాను టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మిస్తుండగా.. ఈ సినిమాలో మ్యాడ్ చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న అనంతిక సనిల్ కుమార్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా నుంచి 2వ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. జూన్ 7న మధ్యాహ్నం 3:33 గంటలకు ఈ మూవీ నుంచి రెండవ టీజర్‌ను పంచుకోబోతున్నట్లు మైత్రీ ప్రకటించింది. ఇక ఈ సినిమాను జూన్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రంలో అనంతిక సనీల్ కుమార్ శుద్ధి అయోధ్య అనే మార్షల్ ఆర్ట్స్ యోధురాలిగా కనిపించబోతుంది. ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 365 రోజులని అంకెలతో కొలిస్తే ఒక సంవత్సరం%ా% అదే అనుభవాలతో కొలిస్తే ఒక వసంతం. 8 వసంతాలు అంటే '8 స్ప్రింగ్స్' ఇది 8 సంవత్సరాల కాలంలో కాలక్రమానుసారంగా సాగే కథనం, ఒక అందమైన యువతి జీవితంలోని ఒడిదుడుకులు, ఆసక్తికరమైన ప్రయాణాన్ని ఎక్స్ ప్లోర్ చేయనుంది.

# ప్రియదర్శి, నిహారిక కాంబోలో కొత్త మూవీ.. 'మిత్ర మండలి' ఫస్ట్ లుక్ రిలీజ్



టాలీవుడ్ నటుడు ప్రియదర్శి మరో కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. గీతా ఆర్ట్స్ 2 బాధ్యతల నుంచి విరామం తీసుకున్న నిర్మాత బన్నీ వాస్, తన సొంత బ్యానర్ బన్నీ వాస్ వర్క్స్‌ని ప్రారంభించి, దానిలో మొదటి సినిమాగా ఒక కొత్త ఎంటర్‌టైనర్‌ను నిర్మించబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. మిత్రమండలి అంటూ ఈ సినిమాను తెరకెక్కించబో తుండగా.. బన్నీ వాసు ఈ సినిమాను సమర్పిస్తున్నారు. సప్త అశ్వ మీడియా వర్క్స్ మరియు వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ప్రియదర్శి కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో సోషల్ మీడియా నిహారిక కథానా యికగా నటించబోతుంది. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాతో ఎస్ విజయేంద్ర దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఆర్‌ఆర్ ధృవన్ సంగీతం అందించబోతున్నాడు. ఈ సినిమా బ్యాండ్ ట్రూప్ నేపథ్యంలో రాబోతున్నట్లు తెలుస్తుంది.

# కన్నప్ప బడ్జెట్ ఎంతో చెబితే ఐటీ వాళ్లు మా ఇంటి ముందు క్యూ కడతారు: మంచు విష్ణు




మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఈ సినిమాకి సంబంధించి అనేక విషయాలు షేర్ చేస్తూ మూవీపై అంచనాలు పెంచేశారు. చిత్రంలో ప్రభాస్.. రుద్రగా కీలకపాత్రలో కనిపిస్తుండగా.. ఇటీవల ఆయన పాత్రకి సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఇక ప్రభాస్‌తో పాటు ఈ చిత్రంలో భారీ క్యాస్టింగ్ ఉంది. అక్షయ్ కుమార్, మోహన్ బాబు, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్ వంటి వారు నటించడంతో ఈ సినిమాపై ఫోకస్ చాలా ఉంది. చూస్తుంటే 'కన్నప్ప' సినిమాతో మంచు విష్ణు హిట్ కొట్టి గట్టెక్కేట్టుగానే కనిపిస్తున్నాడు. ఈ సినిమాలో ప్రభాస్.. కీలకపాత్రలో కనిపిస్తుండటంతో పాజిటివ్ బజ్ ఏర్పడింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో 'కన్నప్ప' సినిమా గురించి మాట్లాడిన మంచు విష్ణు.. 'కన్నప్ప సినిమా తరువాత నన్ను కన్నప్పగానే గుర్తిస్తారు. ఇది నా అరంగేట్రం అని అనుకోవచ్చు. ఇప్పటి వరకూ చేసిన సినిమాలన్నీ ఓ లెక్క.. కన్నప్ప మరోలెక్క. ఆ శివుడి అనుగ్రహంతో ఈ సినిమా మీ ముందుకు వస్తుంది. ఖచ్చితంగా అందరికీ నచ్చుతుంది అని అన్నాడు. లార్డ్ శివగా.. అక్షయ్ కుమార్ పర్ఫెక్ట్‌గా సూట్ అవుతారని అనుకున్నా. ఆయన పాత్ర హైలైట్ అవుతుంది. ప్రభాస్ గురించి ఒక్కమాటలో చెప్పాలంటే.. ఆయనో అద్భుతం. ఆయనకి ఉన్న స్వాగ్.. వెరీ వెరీ కూల్ స్వాగ్. ప్రభాస్ కన్నప్ప చేయడానికి మెయిన్ రీజ నాన్నగారు. ఆయనపై ఉన్న ప్రేమ, గౌరవంతోనే ఈ సినిమా చేశారు. ఈ పాత్రకి ఎందుకు ఒప్పుకున్నారో చెప్పాల్సిన టైంలో చెప్తాను అని విష్ణు అన్నారు. ఇక ఈ సినిమా బడ్జెట్ ఎంత అయి ఉంటుంది అనే దానిపై అందరిలో అనేక అనుమానాలు ఉన్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మంచు విష్ణు మాట్లాడుతూ.. కన్నప్ప బడ్జెట్ ట్రిపుల్ ఫిగర్స్ లో ఉంది. నేను కన్నప్ప బడ్జెట్ చెప్తే రేపు పొద్దున్నకి వాళ్ళు మా ఇంటి ముందు క్యూ కడతారు. రాజాసాబ్, ఓజీ సినిమాల కంటే మా కన్నప్ప బడ్జెట్ చాలా ఎక్కువ అని మంచు విష్ణు సంచలన కామెంట్స్ చేశారు. విష్ణు చెప్పిన దానిని బట్టి చూస్తే ఈ మూవీ కోసం భారీగానే ఖర్చు పెట్టినట్టు అర్థమవుతుంది.

# వెట్రిమారన్ 'వాడివాసల్' నుంచి తప్పుకున్న సూర్య..?




రెట్రో సినిమాతో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చాడు నటుడు సూర్య. భారీ బడ్జెట్‌తో వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందనలకు అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు సూర్య. ఆయన నటిస్తున్న చిత్రాలలో ఆర్జే బాలాజీ (%=జీ దీుశ్రీఖుం%) చిత్రంతో పాటు వెట్రిమారన్ వాడివాసల్, వెంకీ అట్లూరి చిత్రాలు ఉన్నాయి. సూర్య కెరీర్‌లో 45 సినిమాగా వస్తున్న ఆర్జే బాలాజీ చిత్రం అటు మైథాలాజీతో పాటు యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తుంది. ఇదే కాకుండా వెంకీ అట్లూరితో తన 46వ సినిమా చేస్తున్నాడు సూర్య. ఇదిలావుంటే వెట్రిమారన్ దర్శకత్వంలో వాడివాసల్ అనే సినిమా కూడా సైన్ చేశాడు సూర్య. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి సూర్య తప్పుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజా వార్తల ప్రకారం వెట్రిమారాన్ తన తర్వాతి ప్రాజెక్ట్ శింబుతో చేయబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఇది వాడివాసల్ సినిమానా లేదా కొత్త ప్రాజెక్టా అనేది తెలియాల్సి ఉంది. అయితే, శింబు కూడా ప్రస్తుతం చాలా బిజీగా ఉన్నారు. ఇప్పటికే కమల్ హాసన్ థగ్‌లైఫ్‌లో నటించిన శింబు ప్రస్తుతం మూడు ప్రాజెక్ట్‌లను ఒకే చేశాడు. ఇందులో డ్రాగన్ దర్శకుడు అశ్వత్ మారిముత్తుతో ఒక సినిమా కాగా.. దేశింగు పెరియసామి, రామ్‌కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వంలో సినిమాలు చేయనున్నాడు. మరోవైపు వాడివాసల్ ఆగిపోయిందా.. లేదా వాయిదా పడిందా అనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది. 'వాడివాసల్' ప్రాజెక్ట్ చాలా కాలంగా ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న విషయం తెలిసిందే. జల్లికట్టు నేపథ్యంతో తెరకెక్కనున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొనగా.. దీనికోసం సూర్య జల్లికట్టు శిక్షణ కూడా తీసుకున్నాడు. ఈ సినిమాను వీ క్రియేషన్స్ పతాకంపై కలైపులి ఎస్ థాను నిర్మించనున్నారు.

# 'హరి హర వీర మల్లు' విడుదల వాయిదా.. ప్రకటించిన నిర్మాత



పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రం 'హరి హర వీర మల్లు' విడుదల తేదీ మళ్లీ వాయిదా పడింది. ఈ మేరకు చిత్ర నిర్మాతలు అధికారిక ప్రకటన విడుదల చేశారు. ముందుగా ప్రకటించిన డేట్ ప్రకారం జూన్ 12న ఈ సినిమా విడుదల కావట్లేదని ప్రకటిస్తామని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఇమేజ్‌ని దృష్టిలో ఉంచుకుని ఈ సినిమాను అత్యుత్తమ చిత్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతోనే సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్లు చిత్రబృందం తెలిపింది. అలాగే సోషల్ రూమర్స్‌తో పాటు గాసిప్ వార్తలను నమ్మకండంటూ చిత్రబృందం తెలిపింది. కేవలం చిత్రయూనిట్‌కి చెందిన అధికారిక హ్యాండిల్స్ ద్వారా వచ్చే అప్‌డేట్‌లను మాత్రమే నమ్మాలని అభిమానులను కోరింది. ఈ సినిమా విడుదల తేదీతో పాటు ట్రైలర్‌ను త్వరలోనే విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఎ.ఎమ్. జ్యోతికృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఎ.ఎమ్. రత్నం సమర్పణలో, మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఎ. దయాకర్ రావు ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# బిగ్ బాస్ సీజన్ 9 ప్రారంభం అయ్యేది ఎప్పుడు.. హోస్ట్ ఎవరు?





బుల్లితెర ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తున్న బిగ్ రియాలిటీ షో బిగ్ బాస్. ఈ కార్యక్రమం తెలుగులో సక్సెస్‌ఫుల్‌గా ఎనిమిది సీజన్స్ పూర్తి చేసుకుంది. ఇప్పుడు తొమ్మిదో సీజన్ జరుపుకునేందుకు రెడీ అయింది. బిగ్ బాస్ షోలో వివాదాలు, కాంట్రావర్సీలు, రిస్క్ గేమ్స్, ఆటలు, పాటలతో ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. అందుకే ఈ షోని చిన్న పిల్లాడి నుండి పండు ముసలి వాళ్లు కూడా ఫాలో అవుతుంటారు. తెలుగు టీవీలో అత్యంత ప్రజాదరణ పొందిన షోలలో ఒకటైన ఈ బిగ్ బాస్ షో 2017లో ప్రారంభం కాగా, ప్రతి ఏడాది కూడా డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వచ్చి ప్రేక్షకులకి వినోదం పంచుతూనే ఉంది బిగ్ బాస్ సీజన్ 9కి సంబంధించిన ఏర్పాట్లు షురూ అయినట్టు తెలుస్తుంది. ప్రస్తుతం అన్నపూర్ణ స్టుడియోలో బిగ్ బాస్ సీజన్ 9కి సంబంధించి సెట్ వర్క్ స్టార్ట్ కాగా, ఇదంతా కూడా సెప్టెంబర్ వరకు పూర్తి కానుందట. ఈ క్రమంలో సెప్టెంబర్ మొదటి వారం అంటే 2025, సెప్టెంబర్ 07 ఆదివారం నుంచి బిగ్ బాస్ సీజన్ 9 ప్రారంభం అయ్యే అవకాశం కనిపిస్తోంది కొన్ని రోజులుగా సీజన్ 9 గురించి రోజుకో న్యూస్ ఫిల్మ్ వర్గాలలో చక్కర్లు కొడుతుంది. అయితే బిగ్ బాస్ తెలుగు సీజన్స్ లో మొదటి సీజన్ బ్లాక్ బస్టర్ హిట్ కాగా, ఆతరువాత సెకండ్ సీజన్, 6,7 సీజన్లు పెద్దగా అలరించలేకపోయాయి. దాంతో సీజన్ 8 ని కొంత డిఫరెంట్‌గా ప్లాన్ చేసి పర్వాలేదనిపించారు. మొత్తానికి ఎనిమిదో సీజన్ బాగుందనే కామెంట్స్ అయితే వినిపించాయి. మరి ఇప్పుడు సీజన్ 9ని మరింత ఇంట్రెస్టింగ్‌గా ప్లాన్ చేయాలని అనుకుంటున్నారు. ఈ క్రమంలో హోస్ట్‌ని మారిస్తే బాగుంటుందా, లేకుండే నాగార్జునతోనే కొనసాగిస్తే బెటరా అనే చర్చ నడుస్తుంది. మూడో సీజన్ నుంచి 8వ సీజన్ వరకూ విజయవంతంగా బిగ్ బాస్ ను నడిపిస్తున్నారు కింగ్ నాగార్జున. అయితే ఒకటీ రెండు సీజన్లు నాగార్జున కాస్త తడబడ్డా పర్వాలేదనిపించాడు. అయితే ఈ సీజన్ కోసం విజయ్ దేవరకొండ, బాలకృష్ణ పేర్లు వినిపించాయి. నాగార్జుననే ఫైనల్ అంటున్నారు. ఇక ఈ సీజన్‌లో కుమారి ఆంటీ, ఉదయభాను, బమ్ చిక్ బబ్లూ, అలేఖ్య పికిల్స్ రమ్య మోక్షతో పాటు పలువురు యూట్యూబర్ల పేర్లు కూడా కంటెస్టెంట్స్‌గా పాల్గొననున్నారని అంటున్నారు.

# అఖిల్ కన్నా జైనబ్ తొమ్మిది సంవత్సరాలు పెద్దనా?



అక్కినేని అఖిల్ తన బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్ బై చెప్పి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టాడు. ఈ రోజు తెల్లవారుజామున ప్రియురాలు జైనాబ్ రవ్జీతో ఏడడుగులు వేశాడు అఖిల్. గురువారం రాత్రి నుంచే పెళ్లి సంబురాలు మొదలు కాగా, ఈ కార్యక్రమంలో చిరంజీవి, రామ్ చరణ్ ఫ్యామిలీస్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు కూడా పాల్గొన్నారు. ఇప్పుడిప్పుడే పెళ్లికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు బయటకు వస్తున్నాయి. అయితే జైనబ్‌ని అఖిల్ పెళ్లి చేసుకున్న తర్వాత నుండి ఆమె గురించి తెగ ఆరాలు తీస్తున్నారు నెటిజన్స్. ఈ క్రమంలో అఖిల్ కన్నా జైనబ్ తొమ్మిదేళ్లు పెద్దదని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. అక్కినేని అఖిల్, జైనాబ్‌ల మధ్య వయస్సు తేడా 9 సంవత్సరాలు అని, అఖిల్ వయస్సు ప్రస్తుతం 30 బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్ బై చెప్పి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టాడు. ఈ రోజు తెల్లవారుజామున ప్రియురాలు జైనాబ్ రవ్జీతో ఏడడుగులు వేశాడు అఖిల్. గురువారం రాత్రి నుంచే పెళ్లి సంబురాలు మొదలు కాగా, ఈ కార్యక్రమంలో చిరంజీవి, రామ్ చరణ్ ఫ్యామిలీస్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు కూడా పాల్గొన్నారు. జైనాబ్ వయస్సు 39 సంవత్సరాలు అని అంటున్నారు. ఇప్పుడు వారి వయస్సు విషయంలో జోరుగా చర్చ నడుస్తుంది. అఖిల్ తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో కామెంట్ సెక్షన్‌ను డిసేబుల్ చేయడం ద్వారా ప్రముఖ పారిశ్రామికవేత్త జుల్ఫీ రావడ్జీ కుమార్తెగా, కళాకారిణిగా, బ్లాగర్‌గా, బేస్పోక్ పర్ఫ్యూమర్‌గా కూడా గుర్తింపు పొందారు . ముంబైలోనే సెటిల్ అయ్యారని తెలుస్తోంది. ముంబైలోనే రవ్డ్జీ ఫ్యామిలీ ఉంటోందని టాక్. జైనాబ్ తండ్రికి దుబాయ్, అరబ్ కంట్రీస్‌లో వ్యాపారాలున్నాయని అంటున్నారు. వైఎస్ జగన్‌కి కూడా జైనబ్ తండ్రి జుల్ఫీ అత్యంత సన్నిహితులు అని తెగ ప్రచారాలు నడిచాయి. ఇక వైసీపీ ప్రభుత్వంలో ఆయన కీలక బాధ్యతల్ని నిర్వర్తించారని కూడా చెప్పుకొచ్చారు. ఇక జైనబ్ ఇప్పుడు సొంతంగా ఆర్ట్ గ్యాలరీని నిర్వహిస్తున్నారని, ఆమె చాలా ఫేమస్ ఆర్టిస్ట్ అని నేషనల్ మీడియా రాసుకొచ్చిన సంగతి తెలిసిందే. గత ఏడాది నవంబర్‌లో అఖిల్, జైనబ్‌లకి ఎంగేజ్మెంట్ జరగగా, వారి ఎంగేజ్‌మెంట్‌కి సంబంధించిన పిక్స్‌ని నాగార్జున ఎక్స్‌లో షేర్ చేశాడు. ఇక వీరి రిసెప్షన్ జూన్ 8న గ్రాండ్‌గా జరగనుంది

# సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసిన శ్రీవిష్ణు 'సింగిల్'.. స్ట్రీమింగ్ ఎక్కడంటే.!



టాలీవుడ్ యువ కథానాయకుడు శ్రీవిష్ణు హీరోగా నటించిన కామెడీ ఎంటర్‌టైనర్ సింగిల్() చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ స్ట్రీమింగ్ అవుతుంది. శ్రీవిష్ణు, కేతిక శర్మ, ఇవానా ప్రధాన పాత్రల్లో ఈ గీతా ప్రతాప్, రియాజ్ చౌదరి నిర్మాతలుగా ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. మే 09న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. విజయ్(శ్రీవిష్ణు) ఓ బ్యాంక్‌లో ఉద్యోగి. తోటివారంతా లవర్స్‌తో సెటిలైపోతుంటే.. తానుమాత్రం ఇంకా భరించలేకపోతుంటాడు. అలాంటి సందర్భంలో ప్రేమలోనే తను ప్రేమలో పడిపోతాడు. ఆమెను చేస్తుంటాడు. ఇదిలావుంటే.. హరిణి(ఇవానా) అనే డాన్స్ టీచర్ విజయ్‌ని ప్రేమిస్తూ వుంటుంది. విజయ్‌ని ఎలాగైనా ప్రేమలో పడేసేందుకు తను ప్రయత్నిస్తుంటుంది. మరి పూర్వని విజయ్ ప్రేమలో పడేశాడా? హరిణి ప్రయత్నం సఫలం అయ్యిందా? హరిణి, విజయ్ ఇద్దరిలో ఎవరి ప్రేమ గెలిచింది? ప్రేమ అంటూ గెలిస్తే.. మరి ఈ సినిమాకు 'సింగిల్' అనే టైటిల్ ఎందుకు పెట్టారు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861